శ్రీ

మహానంద.

పండిత సీతారామ [illegible]

[illegible]

నవకవితా [illegible]

ఏల [illegible]

మదటి [illegible]

శ్రీ రంగనాథ ముద్రాక్షరశాలయందు ముద్రింపబడెను.

ఏలూరు.

సోలు యేజంటు:— పెరుమాళ్ల మార్కండేయులు,

ఏలూరు.

1924.

 వెల 1—0—0.

[illegible]

ఈ నాటకమునందు వచ్చు పాత్రలు.

పురుషులు.

ప్రభాకరుడు.	బ్రాహ్మణుడు; మహానందపై మోహముగొని సుబోధ నందినవాడు.
మహేంద్రుడు.	అమరలోక నాథుడు
పుష్పదంతుడు.	మహేంద్రుని స్నేహితుడు
నారదుడు.	ముని
మన్మథుడు.	కామదేవుడు
వసంతుడు.	మన్మథుని చెలికాడు
మనుకరుడు.	మహానంద కగ్రజుడు
పరమేశ్వరుడు.	కైలాసనాథుడు

స్త్రీలు.

మహానంద.	వేశ్య
సదానంద.	మహానంద చెల్లెలు
వసంతసేన.	మహానంద తల్లి
సుమతి.	తుంబురుడు స్త్రీవేషమున మహానందయొద్ద జేరినప్పటి పేరు
పార్వతి. గంగ.	పరమేశ్వరుని భార్యలు

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
72	15	మ॥ సొన్నాపు చేలంబులా.	చొక్కంపు పూదోటలా.
74	4	చం॥ నెచ్చటేన్.	సేవలంబునన్.
102	16	శ్లో॥ కుకుటుంబినీ.	కుటుంబినీ.
	17	సకలామ్నాయాంతంచారిణీ.	సకలామ్నాయాంతసంచారిణీ

ఇంకను తప్పులు పొడగట్టిన చదువరులు దిద్దుకొందురుగాక.

B

1

శ్రీ

మహానంద.

మ. తనకై ఘోరతపంబొనర్చిన మహా ♦ ధన్యాత్మ; త్రైలోక్యపా
వని యాచించుచుఁ ధర్మభోగము కీ ♦ ర్త్యంగా మహానందచి
త్తను భూమీధరరాజపుత్రికను మో ♦ దంబారఁ జేపట్టి మిం
చిన విశ్వేశుఁడు సత్కృపామతిఁ బి ♦ రక్షించున్ సభాస్థాయకులన్.


(నాంద్యంతమున)

సూత్రధారుఁడు-(ప్రవేశించి సభ్యులపైఁ బుష్పాంజలిఁ జల్లి) పూజ్యులగు నో సభ్యులారా! శ్రీమత్కవీంద్ర ఘటాపంచానన, విద్వత్కవి, బాలకళానిధి, బాలసరస్వతి, శతావధానేత్యాది బిరుదావళీ విరాజమాన శ్రీతిరుపతి వేంకటేశ్వర కవీంద్రకృపా సమార్జిత దివ్యకవితా మహావధానధనుండును, ననేక ప్రభుమణిగణసమర్పిత బహువిధసత్కార విలసితుండును, ద్రోణంరాజ వంశార్ణవచంద్రుండును, నగు సీతారామరాయనిచే రచియింపఁబడి:—శ్రీచాగంటి వంశక్షీర పాథోరాశి పూర్ణ క్షపాకరుండును, అఖండ భూమండలాధీశ్వరుండును ననవరతపార్వతీ మనోహర చరణారవింద నిష్యందితామంద మకరంద రసాస్వాదనామోద సమున్మత్తచిత్త మధుపరాజుండును, నాశ్రిత విద్వదుద్యోగికవిశేఖర ప్రముఖ నిఖిలజనసముదయత్రాణపరాయణుండును, దానరాధేయుండును, సింతగ విద్వద్గోష్ఠీతత్పరుండును, ననేకకవిగాయకగణసమర్పిత హృద్యానవద్య పద్యపారిజాత దామకవిరాజితుండును, శరణాగతరక్షణ దీక్షా నిర్లక్షితశ్రీవత్సుండును నగు, కైలాసరాయామాత్యబి

హోజునకుఁ గృతిసమర్పింపఁబడిన మహానందనాటకమిప్పుడు మీ సన్నిధిని బ్రదర్శింపబడును.

సీ. అలమహానందకు ♦ నామెతెల్లిపచించు
దుర్బోధలనునెల్లఁ ♦ ద్రోసివుచ్చి
వారకామిని గోరి ♦ వచ్చినయాపత్రిభా
కరునివైరాగ్య మా ♦ ర్గంబుగాంచి
శైలజావిభుపాద ♦ జలజాతములఁగొల్చు
పణ్యాంగనాఘున ♦ భక్తిమెచ్చి
కలహాప్రియుఁడోచుఁ ♦ గ్రాలెడునారదు
చిత్రచర్యలకు నా ♦ చ్చెరువుఁబొంది
యమ్మహానందయే ♦ యని సదానంద నిం
దుసకుఁజూపు మధుక ♦ రునిహసించి
సాధ్వియంచెంచక ♦ చనుదెంచియిందుప్రడు
వనితచేఁగన్న శా ♦ పంబుగాంచి
సత్యపరీక్షను ♦ సలుపంగనేతెంచి
కామినింగొన్న శ్రీకంఠుఁజూచి
తనసోదరినిఁగూడి ♦ యనలమందుఁబడిన
సాధ్వీమణినిగాంచి ♦ చాలవగచి
తే. గీ. తుదకుసమ్మహానంద త ♦ త్సోదరియును
బార్వతీగఁగల్గె లోక ♦ వంద్యుఁడైన
శివుని పజ్జను కైలాస ♦ శిఖరిపైన
నలరుటనుగాంచి యానంద ♦ మందఁగలరు.

[నిష్క్రమించును.]



గంధం రాజగోపాలం వారి

మహానంద.

ప్రథమాంకము.

రంగము;—[మహానంద గృహముముందు-ప్రభాకరుఁడు-ప్రవేశించుచున్నాఁడు]

ప్రభా—(తనలో) ఆకుందరదను దిలకించిన నాటనుండియు, నా హృదయము పరిపరి విధములఁ బరుగులిడుచున్నది. ఒక్క నిమిషమేని గృహంబునఁ గూర్చుండమన్న చిత్తమునిల్వదయ్యె. యోచించి చూడ దీనికి గారణమా కాంతామణి నిస్తులసౌందర్యమే! వారకులంబున-వారకులంబునందే కాదు. ఉత్తమ స్త్రీమండలమందు, ఉత్తమ స్త్రీమండలమందే కాదు చతుర్దశభువనములయందెక్కడనైన-నట్టి తరలాక్షి యుండునని తలంచను.

సీ. చైతన్యమందిన ♦ చక్కని చిత్రంబు
చిఱునవ్వుగాంచిన ♦ చిగురుబొమ్మ
నడుపాడఁగా నేర్చు ♦ నలలితనువల్లి
మురిపెంబుదాల్చిన ♦ విరులబంతి

వక్రతఁ బాపంగ ♦ వచ్చిన క్రొన్నెల
పలుకాడఁగ వచ్చిన ♦ పసిఁడి ప్రతిమ
నిలుకడ కలిగిన ♦ తొలుకారు మెఱుఁగు ధ
రకుడిగ్గి వచ్చి ద ♦ ర్పకుని యలుఁగు

తే. గీ. ననఁగఁ జెలువొందు నా యెల ♦ నాగమహిత
మంజులాకారమిపుడు నా ♦ మానసఫల
కమునఁ జిత్రింపఁబడియుండె ♦ గాని యెట్టు
లతివఁ గూడి కృతార్థుఁడ ♦ నగుదునొక్కొ.

ఆ తలోదరి వేశ్యయైనను సాధ్వీగుణంబులుగలిగి రాణిలుచున్నదఁట. కులటావృత్తిం బ్రవేశింపుమని తల్లియెంత బోధించుచున్నను వినకయున్నదఁట. భళా! ఇది యెంతయు వింత-ఇది సత్యంబని విశ్వసింపవచ్చునే! (ఆలోచించి)

తే గీ. పసపుఁ జనమేల నూకించుఁ ♦ బంకమునుండి
పరమసాధ్వీగ భువినిఁ గ ♦ న్పట్టుచుండి
ధనికులను నెమ్మదిగఁ జేర్చి ♦ ధనములాగ
వనితయీ కీర్తిఁ దారినిఁ బన్నె నేమొ.

ఆ మహానందతో మైత్రి ధనముతో సంబంధించినదే యైన నేనంత ప్రయాసమంద నవసరమే లేదు. మహానంద కగ్రజుఁడగు మధుకరుని వశముఁ జేసికొంటినేని కార్యము చక్కఁబడును.

మ. తరుణీరత్నముఁ గూడినన్ విబుధబృ ♦ దంబెల్ల దూషించినన్
సరిబంధుల్ విని నవ్వినన్ హితులు ♦ హాస్యంబాడఁగాఁ జూచినన్
జిరకాలార్జిత భూరివైభవధన ♦ శ్రీపోయినన్; వారసుం
దరనీలోత్పలనేత్రఁగూడ కిక నేఁ ♦ దాళంగలేనింతయున్.

(ఇంచుకయూరకుండి) ఓహో! సకలవిద్యాసంపన్నుఁడనై, నేటివఱకు సద్గుణమూర్తియని పేరుగాంచిన నేనిప్పుడు వేశ్యాంగనావ్యామోహమునఁ బడితినే! ఇట్టి యకార్యము నేననుష్ఠింతునేని లోకులు నన్ను

గేలిసేయరా! నాజన్మఘోరనరకకూపమునఁ బడకుండునా? (ఆలో-
చించి) నేను చదివిన గ్రంథములలో నొకశ్లోకము నాకు జ్ఞప్తికి వచ్చు-
చున్నది.

శ్లో. "మత్తేభకుంభ పరిణాహిని కుంకుమార్ద్రే
కాంతాపయోధరయుగే రతిఖేదఖిన్నః
వక్షోనిధాయ భుజపంజర మధ్యవర్తీ
ధన్యః క్షపాంక్షపయతి క్షణలబ్ధనిద్రః."

పుణ్యమో-పాపమో-యనవాదరపి పాటిఁజేయుము. ఎట్లయినను నాయింద్ర నీలశిలావినీలచికురకై తపించెదఁగాక. ఏ స్త్రీకినిలేని మాటలాడుటకన్న మహానంద చెల్లెలగు వసంతసేనతోడనే ముచ్చటించి భావింపవలయును. దేవదాసీయుల బజారి యని గ్రహింపవలయునుకదా. వారివసతిగృహములందు మ [illegible] దించినఁగాని కార్యము చక్కఁబడదు.

తే. గీ. రాజు మహారాజగును, భటు ♦ రాజినపుడు
పండ్లచెట్టుల చుట్టును ♦ ముగ్గకంచె
లగతి ధనవతులగ్రహంబు ♦ లరసి వరుసు
వెలయుచుందురు ముదసలి ♦ వేశ్యలహహా.

నేనింకఁ దత్ప్రయత్నమున నుండెదఁగాక.

(నిష్క్రమించును)

[మహానంద మందిరము:—ప్రవేశము:—వసంతసేన]

వసం—(తనలో) భువనమోహిని యనఁదగు మహానందయు, [illegible]రతియగు సదానందయు నాకుఁ దనూజలగుటఁజేసి, కృతార్థురాల నయితిననియు, వేశ్యలందు వాసికెక్కి ధనధాన్య భాగ్యమును హసింపఁజాలు భాగ్యముతోఁదులదూగుచుననియు

దలంచితినిగాని యిట్లగునని యెన్నఁడును తలంపనైతిని. వెల
వెలంది కులమున జన్మించిన యీమహానందకీ నిష్ఠయేమి?
ఈపరమేశ్వరారాధనమేమి! ధనార్జనమునుగూర్చి, నేనెంత
చెప్పినను నాపలుకులు చెవిఁబెట్టదయ్యెను. దీనింబోలు సౌందర్య
వతి మాపణ్యకులమున లేదని నేనందుచున్న గర్వమునకు
భంగముకలుగుచున్నది. నాసంతోషమునంతరింపనున్నది. అక్కటా!
నేనేమిచేయుదును. మంచిచెడ్డలెఱుంగిన చంచలాక్షి,
విద్యావతి, యుక్తవయస్కురాలు. కొట్టనా! తిట్టనా! దీని
గుణమే సదానందకుఁగూడ పట్టుబడునేమోయని భయముగ
నున్నది. ఎట్లయినను సామముమీదనే దానిచిత్తమును ద్రిప్ప
వలయును.

(తెరలో)

పెద్దమ్మా! పరిభాకరుఁడుగారు నీతో మాటలాడుటకు వచ్చినారు.

వసం—(విని) మహానుభావులు-ఎన్నఁడును మనయింటికి దయచేసిన వారు కారు. (నిష్క్రమించి వెంటనే పరిభాకరునితోఁబ్రవేశించి) పరిభాకరమహాశయా! ఈయాసనంబధిష్ఠింపుఁడు.

పరిభా—(తనలో)

చ. ఇదవఱకెప్డు వారజల ♦ జేక్షణలన్ గనఁ దద్గృహంబులన్
బదమిడియేనెఱుంగ; నరి ♦ వారలు చూచినలోహసింతు రం
చెని భయమింతలేక యిపు ♦ డీగతిఁదభ్యుఁ బసిండిబొమ్మకై
పదయని మన్మథుండు బల ♦ వంతముసేయఁగఁ వచ్చితిన్ గదా.

కోటఁ దలదూర్చి రోకటిపోటునకు వెఱవనేల! ఎట్లయినను మహానందీను చెట్టఁబట్టి ధన్యుఁడనగుదునుగాక!

వసం—ఆర్యా! మీరాగు విచ్చేయుటంజేసి మాగృహము పావనమైనది. మేము ధన్యులమైతిమి. సుగుణశోభితులును, విద్యావిశా

రదులును, భూదేవమణులును నగు మీరాక మాగృహంబునకు చౌటినేలపయి భాగీరథి ప్రవహించిన వడువుకాదె! మీపాద సేవకురాలి కేమి యాజ్ఞ నిచ్చెదరు ?

పరిభా—[తనలో] ఇప్పుడు నేనేమి చెప్పుదును! నీతనూజను జూడ వచ్చితినని చెప్పినచో శుద్ధవైదికముగ నుండును. నాహృదయమును తొందరగా వెల్లడింపరాదు. [ప్రకాశముగా] వసంతసేనా!

తే. గీ. గానవిద్యాప్రవీణ, సు ♦ జ్ఞానభరిత
సాధుసేవారత,యపర ♦ శారద, జిత
రతి, మహానంద నీపుత్రి ♦ రమ్యగాత్రి
జన్మమున ధన్యతవహింపఁ ♦ జాలినావు.

వసం—మహాశయా! ఇదియంతయుఁ బెద్దలయాశీర్వచనఫలమే.

పరిభా—

తే. గీ. విద్యకలిగిన జ్ఞానంబు ♦ వెలయదద్ది
యున్న మోహనాకారంబు ♦ సున్నయగును
నట్లుగాక ముద్దగఁజేసి ♦ యజుఁడునిలిపె
నన్నియును నీదుసుతయందు ♦ ననుచుఁదలఁతు.

మహానంద సామాన్యముగా గణికాకులంబున జన్మింపవలసినది కాదు.

వసం—[తనలో] ఈతఁడు నాకుమారిని శ్లాఘింపఁబ్రారంభించినాడు. ఇందులకుఁ గారణమేదోయుండవలయును. [ఆలోచించి] కారణమేమి! దానిసౌందర్యపాశమున కీతఁడు గుఱియైయుండును.

తే. గీ. పరమనైష్ఠికుఁడైనను ♦ భావమందు
దలఁపుగల్గినచో వార ♦ తరుణులందు
వాడకేతెంచి; గృహమునఁ ♦ బాదమిడక
మరలిపోకుండుగునె మ ♦ న్మథునిగెల్చి.

కానిమ్ము. ఈతనిరాక నాకు శుభప్రదమగుంగాక. ఈతండు విశేష ధనవంతుండు. విద్యావంతుండు. నెమ్మదిగ నీతనికి నాకుమారిని వశ్యు రాలిగఁ జేసితినేని, నేను మేరలేని భాగ్యముతోఁ దులదూగఁగలను. (ఇంచుకయూరకుండి) మహానంద చిత్తము నెట్లు త్రిప్పఁగలుగుదును! కానిమ్ము. ఆవిషయము తరువాత విచారింపవచ్చును. పిలగువంటెనజకు నీతనియొద్ద ద్రవ్యము గైకొనుచుందును. (ప్రకాశముగా) దేవా! మేము మీదయకుఁ బాత్రులముగాని వినుతికిఁ గాము. [ప్రక్కంజూచి] అమ్మాయీ! మహానందా! ప్రభాకర మహాశయులు నేఁడు మన యింటికి గరుణవహించి యరుదేర, నాహ్వానించి కృతార్థురాలవు గావేమి? ఇటురమ్ము [ప్రక్కనుండి - మెల్లనే మహానందతోఁ బ్రవేశించి రహస్యముగా] అమ్మాయీ! నాగౌరవము నిలబెట్టుము రాజాధిరాజుల వంటివారు నీసౌందర్య పాశమునఁ గట్టుపడి వచ్చుచున్నారు. నీవిఁకను వారిని గౌరవింపక, మనసిచ్చి మాటలాడక, యున్నచో మనపని కాకులకును గ్రద్దలకును గాకుండనగును. ఈసంగతులన్నియుఁ దనువారి జెప్పితిని. తనంతటతాని ప్రభాకరుఁ డీయ్యెడకు వచ్చినాఁడు. ఒక్క సారి నీవు క్రీగంట వీక్షించితివేని, యితనియనుగ్రహము పిసుపదు. [ప్రకాశముగా] మహానందా! సిగ్గుపడకుము ఈమహానుభావుని నీవు మున్నెన్నఁడును వినియుండుటయేకాని జూడక పోవుటచే సమీపించుటకు వెనుదీయుచుంటివి. వీరు సరసులు. మహాపండితులు. సమీపించి నమస్కరింపుము. [చేయిబట్టుకొనుచున్నది.]

మహా—[తనలో] ఇట్టికార్యము వలదని నేనెంత బ్రతిమాలినను నాతల్లివినకయున్నది. కానిమ్ము. ప్రస్తుత మొకవిధముగ దప్పించుకొని యనంతరం విధానము యోచించెద గాక! [ప్రకాశముగా, ప్రభాకరునిఁజూచి] "బ్రాహ్మణోమమదైవతః." అని పెద్దలవాక్యము. మహాశయా! నీకు నమస్కరించుచున్నాను.

ప్రభా—[తనలో] ఆహా! ఈ తలోదరి వినయము నెంతయు వినుతిం

పవచ్చును. [ప్రకాశముగా] మహానందా! నిన్నేమని యాశీర్వదించవలయునో తోచకున్నది.

మహా—పండితోత్తము లన్నిటికిని సమర్థులుకదా.

ప్రభా—నీమేని జవ్వన మచంచలమై యుండుంగాక!

వసం—పరాశర మునీంద్రుండు మత్స్యగంధికిట్టి మహదాశీర్వచనమే యిచ్చినాడు.

మహా—[తనలో] నెమ్మదిగా నీతని చిత్తవృత్తి నరసెదంగాక. [ప్రకాశముగా] ఆర్యా!

తే. గీ. బహుళ విటజనాకీర్ణమై ♦ పాపభరిత
మై; యన్యాయములకు నిలయ ♦ మైనిరతము
బరగు ,ముండు వాల వెలం ది ♦ వాడనిట్టు
జొత్తురే తమవంటి వి ♦ శుద్ధమతులు.

మ॥ పరనారీ విముఖాంత రంగమున కా ♦ ప్రస్తోమండేయంచు, వే
దరహస్యార్థ సమస్తశాస్త్రపరి శో ♦ ధానక్త కౌతూహల
స్ఫురమేధానిధి కాబ్రహస్పతియె యం ♦ చుం, జెప్పంగా వింద భూ
సురవంశాగ్రణివైన నిన్ను జనముల్ ♦ సుజ్ఞాన చూడామణి.

అట్టియెడల మీరు వారనారీ గృహంబున కరుదెంచుట కడువింతగ నున్నది.

వసం—(తనలో) అక్కటా! ఎవ్వరైన వచ్చిన నిది యీరీతి మాటలాడుచుండును. దీనివాక్యములను నేను సమర్థించవలయును. (ప్రకాశముగా) అమ్మాయీ నీపాండిత్యమంతయు వీరియొద్దనా ప్రకటించుట. నీపలుకులకుం దగిన ప్రత్యుత్తరము వీరు చెప్పలేరనుకొంటివా? (ప్రభాకరునిం జూచి) ఆర్యా! పరిహాసమునకుం బలుకుచున్న దీనిపలుకుల కాగ్రహింపవలదు.

ప్రభా—(తనలో) ఈమహానంద నన్నిట్లు ప్రశ్నించనేమి! ఒకవేళ నాచిత్తము బరీక్షించుటకేమో! (ప్రకాశముగా) మహానందా!

సుధ(ం)లును నీపలుకులకెంతయు సంతసించితిని. ఏమంటివి ! వారనారీ గృహంబునకు మావంటివారరుదెంచుట వింతయు నియా ! నన్ను నీవే రావించితివి? ఇందులకుఁ గార ణము నీవే

వసం—మంచిమాటలఁ జెప్పితిరి.

మహా:—నేనెట్లు ?

ప్రభా—శరదాత్రికాసుధాంశువదనగ, ప్రఫుల్లాంభోజలోచనగ, నృత్తా దిశిలాలకగ, మదకీరవాణిగ, జక్రివాకస్తనిగ; బసిపక్వబింబాధ రోష్ఠిగ, హీరశకలమనోహరరదనాళిగ, సింహమధ్యగ, విరించి నిన్ను నిర్మించి, యుండుటచేతనే నావంటివారు నీకడకువచ్చుట సంభవించుచున్నది.

మహా—పండితులగుమీకుఁ బ్రత్యుత్తరముఁ జెప్పదగినదానను కాను. (విమ్రుక్తిమించును.)

ప్రభా—(తనలో) ఆహా ! నాపలుకులకీ యరవిందగంధి సిగ్గుపడి యరి గినది.

వసం—(ఎదుటఁజూచుచు మహానంద నుద్దేశించి) అమ్మాయీ నీకొ అకు మహనీయులరుదెంచియుండగా, నీరీతి నరుగుట గార వమా ! (ప్రభాకరునిఁ జూచి) అయ్యా! దానికి మంచిచెడ్డలు తెలియవు. విద్యావతియే కాని సామాన్యముగ మా వేశ్య జాతియందుండు గరితలకుండు లక్షణములు దీనికలవడలేదు. అట్టిలక్షణములే దీనియందున్నచో నేనుగూడ, సుశ్యామ, చంద్రరేఖ మొదలగు గణికలవలె సౌధంబులఁ గట్టించి, లక్ష్మిని బంగరు తూగుటుయ్యాలపైని నిద్రబుచ్చుచునే యుం దును. అయినను నేను భాగ్యవంతురాలను గాకపోయితినను విచారములేదు; కాని యిట్టిసౌందర్యవతియు, శీలవతియు నగు తనూజాత యున్నందుకు మాత్రము గర్వించుచున్నాను. ఎప్పుడు

చూచినను బరమేశ్వర చరణ కమలధ్యానమే-అనవరతము సద్గ్రంథకాలక్షేపమే. (ఇంచుక యూరకుండి) దేవా! చెప్ప రాదుకాని మీరుమాకాప్తులని భావించి పలుకుచుంటిని.

సీ. మాకున్న యాస్తికి ♦ మగువకిచ్చెద నగ
పాలటంచును వార్త ♦ బంపెనొకఁడు
మానినీమణి నాయ ♦ ధీనమందున్నచో
నాస్తియంతయు నిత్తు ♦ ననియెనొకఁడు
జలజాక్షి యొకనారి ♦ సంప్రీతిఁ జూచిన
బాల మొసంగెదనంచు ♦ బలికె నొకఁడు
వెలఁది కౌఁగిట నన్ను ♦ విలసిల్లఁ జేసిన
గలిమిఁ గూర్చెదనంచు ♦ దెలిపె నొకఁడు
తే॥ గీ॥ యిట్లె యనుదినంబును నెంద ♦ ఱెందఱో, మ
దీయ గృహమున కేతెంచి ♦ తెలుపుచుండ్రి
గాని యొకదానికైన మా ♦ కమలనయన
సమ్మతింపక యున్నది ♦ సచ్చరిత్రి.

అది యేమిచిత్రమో ప్రతివారును మహానందను గూర్చియే వార్తఁ బంపుదురు. సదానంద సౌందర్యవతి కాదని వారి యభిప్రాయము కాఁబోలు.

ప్రభా—(తనలో) మహానంద యిట్టి స్థితియందుండ, నన్నుమాత్రము విలోకించునా? నిశ్చయముగా నయ్యది నాకనుకూలయయ్యె నేని నాధనసర్వస్వము దానియాధీనము జేసితీరెదను. [ప్రకాశముగా] నీకుమారియొక్క చిత్తవృత్తికి నేను సంతోషించితిని. కాని, యేమహాభాగునినైనఁ దనచిత్తమున నిలిపియున్నదేమో!

వసం—దాని హృదయ మింతవఱకు వెల్లడించి యుండలేదు. కాని, విద్యారూపములు గలవాడు, శీలవంతుడు, నగు వానికొక్క

సికే తన తనువర్పణము జేయునని తలంచెదను. గణిక యయ్యు
ను, సతీత్వము నెఱపి యశమంద వలయునని యుద్దేశమున్న
దని మాత్రము నేనునొక్క వక్కాణింపగలను. నాయుద్దేశము
గూడ నట్లేయున్నది.

ప్రభా—[తనలో] ఈ కాంతామణి కృపకుఁ బాత్రుఁడై మనసా
సామ్రాజ్య వైభవమునందు భాగ్యశాలి యెవ్వఁడో కదా!

తే. గీ. చెలఁగి జగమెల్ల మోహింప ♦ జేయఁ జాలు
నవవిలాసాప్తి నొప్పు నా ♦ నాతితోడ
సంతతమును గూడి యుండెడు ♦ సరసుఁ డరయ
ధన్యుఁ డంచును నెంతుఁ జి ♦ త్తంబు నందు.

ఈ యన్నులమిన్నతోఁ గలిసి యుండు భాగ్యము నాకు లభించునా! [ఇంచుక యూరకుండి] నెమ్మదిగా నాహృదయ మీవసంతసేనకుఁ బ్రకటించెదఁగాక. ఇందు తప్పేమి యున్నది. [ప్రకాశముగా] వసంతసేనా? చల్లకువచ్చి ముంతఁ జంకను బెట్టుకొన్నందువలనఁ బ్రయోజనము లేదు. నేనెట్టి వాఁడనైనదియు నీవు వినియుందువనియే తలంచెదను.

వసం—బాబూ! ఎఱుంగకేమి! విద్యావంతులు-పరమనైష్ఠికులు-వారాంగనా విముఖులు.

ప్రభా—అట్టివాఁడనై యుండియు, భవదీయ సుకుమారీ సౌందర్యవార్ధిని మున్గితిని. నేనిట్లగుదునని యెన్నఁడును దలంపలేదు. ఈమహాసాగరమునఁ బడి యెంతవఱకు గొట్టుకొని పోవుదునో నే నెఱుంగ. (ఇంచుక యూరకుండి) నాచిత్తము నీకిప్పుడు తెలసినదా!

వసం—ఆర్యా! తెలియకేమి, కాని యొక్క విషయము మాత్రము మీతో మనవిఁ జేసికొనుచున్నాను. అపరాధమున్న మన్నింపుఁడు. దిక్కుమాలిన యీవేశ్యకులమున జన్మించుటచేత,

మేము గూడ నలుగురితోఁ బాటు దూషణపాత్రికుల మగుచున్నాము. అదిపూర్వపురాకృతపాపఫలముగాని వేఱొకటికాదు. ఈ వేశ్యకులమేమి పాపము చేసినదో కాని ప్రతివారును దూషించువారే. న్యాయాన్యాయవిచక్షణముతోఁ బలుకువారు లేరు. ఈశ్వరుఁడు మాకు గల్పించి పిలిచి స్పృశించినాఁడు. సూనాసూనవంతులఁ గాంచి మాగృహంబులఁ జేర ధనంబొసఁగి మాతో సౌఖ్యములంది తుదకు మమ్ము దూషించుచుందురు. ఇది యేమిధర్మము! మేమెన్నఁడైన విటుల గృహంబులకరిగి మాగృహములకు రావలసినదనియు, ధనంబొసంగవలసినదనియు, మావారెప్పుడును గోరరు. అట్లు చేయకపోయినను నిందమాత్రము మాకు దప్పుటలేదు. ఇట్టినిందల మోయవలసి వచ్చునని యే మా యమ్మాయి భగవద్ధ్యానమునఁ గాలము గడుపుచు నెట్టివారు వార్తలఁ బంపుచున్నను దృణప్రాయముగ భావించి నిరాకరించుచున్నది.

ప్రభా—వసంతసేనా! మీరు సామాన్యవేశ్యలవలెగాక, శీలము గలిగినవారుగ నెఱుంగుదును. మహానందచిత్తునై నేఁగూడ వినియుంటిని. ఈ కారణముచేతనే నాచిత్తము లాగినది. కాదుగాని, నవవరతాచారసంపన్నుఁడనగు నేను, పరనారీసోదరుఁడనగు నేను; సమృద్ధికైశ్వర్యసంపన్నుఁడనగు నేను; సిరంజీవప... శ్వరచరణారవిందసేవాసక్తుఁడనగు నేను; ఎన్నఁడైన వారకామినీగృహంబున కేఁగు జెట్టివని నేను వినియుంటివా! కనియుంటివా!

చ. మనమున నెన్నఁడైనఁ బర ♦ మానినులన్ గనఁబోనేను నీ
తనయమనోహరాకృతికిఁ ♦ దద్దయుఁ జిక్కి మదంబుతోడ; స
జ్జనములు నిందసేతురని ♦ స్వాంతమునందభయమందకుండ, మి
మ్మును గననేగుదెంచుటది ♦ భూరివిచిత్రముగాదె మానినీ.

వసం—దేవా! ఇక మీరు చెప్పనవసరము లేదు. మీహృదయము నాకు సంపూర్తిగ గోచరమైనది. సరసత, పాండిత్యము, యైశ్వర్యము, గల మీరు మా మహానందను గ్రహింపఁదలంచుట మాపూర్వపుణ్య విశేషమే. కాని, యిట్టి వృత్తిలోఁ బ్రవేశింపనని దీక్ష వహించియున్న నాతనూజాత చిత్తము నెట్లయినఁ ద్రిప్పి మీయందు జిక్కునట్లు చేయవలయును. మీపాదసేవఁ జేసికొనుచు వారాంగనయయ్యు సతీత్వము నెఱపుకొనుటకన్న నాకుఁ గావలసిన భాగ్యమేమున్నది:-నేనీవిషయమున బ్రయత్నించెదను.

ఉ. కోరిమిమీఱ మావికచ ♦ కోమలపద్మదళాక్షి మిమ్మనుం
జేరఁగనోచినన్ వినుఁడు ♦ చెప్పెద నాపదియాఱువన్నె బం
గారముతోడ దివ్యతర ♦ కాంతివిరాజితరత్నరాజమున్
గూరిచినట్లసుండు, బుధ ♦ కుంజరపల్కులు వేయునేటికిఁ.

ప్రభా—నీవు తలంచినచోఁ జేయలేనిపని లేదు. నేనీవిషయమున మనోరథసిద్ధుఁడనైతినేని నా ధనసర్వస్వము మహానందదే యని భావింపుము. నాయధీనమున మహానంద యుండునేని, మీరు వసించుటకీ గృహమా! ఇదీ! లోకులు నగరా! ధనరూపవిద్యావయోవిలాసుఁడగు ప్రభాకరునిఁ జెట్టబట్టిన మహానంద, మహారాజుల భార్యలచేగూడ నూడిగము జేయించుకొనునని నమ్ముము.

వసం—దేవా! మీరు చెప్పనవసరము లేదు.


ప్రభా—నేను పోయివచ్చెదను. (నిష్క్రమించును)

వసం—[తనలో] ఈతని హృదయము సంపూర్తిగ మహానందయందు జిక్కియున్నది. అందుకనే మూడునాలుగుసారులు కాలుగాలిన పిల్లివలె యీవాడలో దిరిగి తుదకు నేడు మాగృహంబును బ్రవేశించి తన చిత్తమును బ్రకటించినాడు. ఎట్లయిన మహా

నందచిత్తమును ద్రిప్పి యీతనివశము జేసితినా ! భాగ్యమున కేమియుఁ గొఱఁతయుండదు. ఇట్టివానికి వారనారిపై వాంఛ జనించెనేని, దానికిఁ సమస్తము దోచిపెట్టి తుదకు సన్న్యాసి యగును. నా జీవితములో నిట్టివారి నెంతమందిని జూచియుంటిని. కానిమ్ము. చూచెదను.

[నిష్క్రమించును.]

ఇది ప్రథమాంకము.





మహానంద.

ద్వితీయాంకము.

రంగము:—[చీకటికొట్టునందు బంధింపఁబడిన మహానంద—ప్రవేశము]

మహా—(తనలో) అక్కటా! మాతల్లి క్రూరబుద్ధికి నేనేమని చింతింతును! వ్యభిచారవృత్తి నాకు వలదని యెంత చెప్పినను వినక, నన్ను బలవంతపెట్టుచు నుండుటయేగాక, నిద్రాసమయమున నన్ను బంధింపఁజేసి యుంచుంచినది. ఈమె యవివేకమునకు నేనేమని వగతును? (పరమేశ్వరు నుద్దేశించి) హా! పరమేశ్వరా! నీచరణారవిందసేవచేఁ గృతార్థురాలనుగాఁ దలంచిన నాయుద్యమమునకు మాతల్లి యంగీకరించునట్లేల జేయవు? వేశ్యలకీ వ్యభిచారవృత్తినేల గల్పించితివి? తండ్రీ! నాచిత్తమిట్టి దురుద్యోగమునఁ బ్రవేశింపకుండఁ జేయుము. నిరంతరము నీపాదారవిందభజన తప్ప, నితరచింత నాకేమియు వలదు. [చేతులు జోడించి]

సీ. సనకాదిమౌనీంద్ర ♦ సంఘమానసపద్మ

భృంగమైయెవ్వాఁడు ♦ వినుతిఁగాంచు
సురులభీతినిమాన్ప ♦ గరళంబుముద్దగాఁ
జేసియెవ్వాఁడు భ ♦ క్షించిమించె
పరమపావనమైన ♦ భాగీరథీదేవి
యెవ్వాని జడయందు ♦ నింపుఁగూర్చు
కాంతిని స్తందుృఁడౌ ♦ కంజాత వైరియె
వ్వానినశాళినిఁగడుఁ ♦ బరఁధవిల్లు

తే. గీ. నట్టి కైలాస వాసు దే ♦ వాదిదేవు
భక్తరక్షణోల్లాసుఁ గృ ♦ పావిలాసు.
నిన్ను నిరతంబు భజియింతు ♦ నన్నుఁబ్రోవు
మా! సకలపాపనాశ! యు ♦ మానిజేశ.

వసంతసేన-(ప్రవేశించి మహానందను జూచి) ఇంకను నీచిత్తము త్రిప్ప గలేదుకదా! ఓహూ! నీభక్తికి జింతకాయలు రాలుచున్నవి. ఈభక్తియేమి! ఈనిష్ఠయేమి! నీమూలమున నాకుఁ దలవాపులు వచ్చుచున్నవి.

మహా—అమ్మా! నేను చేసిన మహాపరాధమేమియున్నది?

వసం—ఇంతకంటె నపరాధమేమికావలయును! మనవేశ్యలయందెల్ల నీవద్వితీయ సౌందర్యవతివని మెంచి, కామించి, యెందఱెందరో మహాధనవంతులు మన యింటిచుట్టును దిరిగి పోవుచుండుటయేగాక, ముందుగనే ధనరాసులు గ్రుమ్మరించుచున్నారు. నీవు వారిని నొక్కింతయైనను వీక్షింపకయుంటివి. మహానందను సమ్మతిపరచెదనని నేను వారికి వాగ్దానముఁజేసియుంటిని. ఇదియట్లుండ, నీమీద మనసు నిలిపి తన ధనసర్వస్వము నీకు ధారవోయుటకు సిద్ధముగానుండి, యనుదినంబును ప్రభాకరుడు నోట వేలుబెట్టుకొని తిరిగిపోవుచున్నాడు. నీవు తప్పక యాతని యభీష్టము దీర్తువని ముందుగనే వలసిన ధనముఁదెచ్చియిచ్చు

చున్నావు. సహజసౌందర్యవతివగు నీవు నాకుఁ దనూజవైనం దుకు సంతసించుటకు బదులుగాఁ జింతింపవలసి వచ్చినది. సలుగురు వేశ్యలతోఁ బాటు నీవుగూడ నున్నచో నాకపచారముండునా? కోడివారిఁ జూచియైన నేర్చుకొనవలదా! అందఱును మనవలెనే యుండిరా?

సీ. నిన్న మొన్ననెకదా ♦ కన్నెతనమునకై
సౌధంబు నార్జించెఁ ♦ జంద్రవదన
మాయవలపుఁ జూపి ♦ మాధవుచే భూమి
వ్రాయించి గైకొనె ♦ వారిజాక్షి
మృదువాక్యముల చేత ♦ మెప్పించి వైశ్యుని
గాసులరాసులఁ ♦ గాంచెఁ జంద్ర
పెంపుడుకుక్కగా ♦ విటునిగావించి స
ర్వంబు దోచుచునుండె ♦ రాజ్యలక్ష్మి
తే. గీ. వీరు నీకంటె నెక్కువ ♦ వారె! యంద
చందములయందుఁ జెప్పుమా ♦ కుందరదన
తెలివియుండఁగావలెఁగాక ♦ జన్మకైన
వినకయుంటివి నానుడుల్ ♦ బేలవగుచు.

నీవంటి సౌందర్యవతినిఁ గూతునుగా గాంచినందుకు నేనెట్లుండవలెను? తల్లి! నా మాటవినుము. నీవు కష్టపడవలదు. నన్ను గష్టపెట్టవలదు. "కులవృత్తికి సాటి లేదు" ను పెద్దలవాక్యము పాటింపుము. నీ వెంత విద్యావిశారదవైనను, నేను నీకంటె పెద్దదానను.

మహా—తల్లీ ఎన్ని మహాపాపములు జేసి యుండుటచేత మనకీ వేశ్యజన్మ వచ్చినది. ఇందుకై విచారించుచు, మనమొనర్చిన పాపములు పాయుటకై సర్వేశ్వరునిఁ బ్రార్థింపక, నన్నుఁ గూడ నిట్టి దుర్వృత్తి నవలంబింపుమని బలవంతపెట్టెదవేల? నీవుకూడఁ జదువుకొన్నదానవుగాని యవివేకురాలవుగావు. నేను నీకుఁ జెప్పవలయునా?

మ. జననీ ! పల్లియుగాలమున్ బఱపి మ ♦ త్స్యంబులన్ దగంబట్టు చా
ద్భుతబల్ తూష్ణలఁ బోలుచూపులను స ♦ మ్మోహాబ్ధిలో ముంచి స
జ్జనులన్ జెప్పి విటాళిఁజేసి సుహృదై ♦ శ్వర్యంబునార్జింపు మం
చును బోధించుని సేల ? ధర్మము జన ♦ స్తోమంబు నిందింపదే.

ఇదియట్లుండుము. ఇట్టివృత్తియందు నీవార్జించిన ధనము పోయినను పోనిఁగ, నిప్పుడున్నది మనజీవయాత్ర వెడలదీయుటకుఁ జాలును. పొట్టకూటికేకదా ఇట్టివృత్తిమనకుఁ గావలయునని చెప్పితివి. అమ్మా ! ఈజన్మవము పుట్టకతోడ రాదు. చచ్చువఱకును నుండదు. మధ్యవచ్చి మధ్యపోవునదే. ఇఁక భాగ్యముంటివా ? మనము జన్మించునప్పుడు తీసికొనిరాలేదు. పోవునప్పుడు వెంటరాదు. ఈ నాలుగునాళ్ళ నాటక ప్రదర్శనమున కింత కావలయునా ?

వస— నీమిట్టవేదాంతమిఁకఁ జాలింపుము. నేనుగూడ నీవలెనే నీవయస్సునసిట్లేయుండినయెడల మనమీపాటికి "అన్న మోరామచంద్రా" యని ఇంటింట బిక్షమెత్తుకొనవలసి వచ్చియే యుండును. నీవు మనవృత్తిని దూషించుచుంటివిగాని, యిందు దోషమూవంతయు లేదు. ఈవృత్తి నీనుదుటనే వ్రాసియుండ లేదు. ఎందుకునన్నేడిపించెదవు ? నాకు గోపమువచ్చుటచేత నే కదా ప్రాణమువిసిగి నిన్నింతని బాధించితిని.

మహా— అమ్మా ! నీవునన్ను బంధింతువిగాని నాచిత్తమును బంధింపఁ జాలవు. నాతో ననవసరముగ నేల యీవిషయమై పట్టుబట్టెదవు. నీతనూజనగు నేను నిరంతర పార్వతీ మనోహర చరణ సరోరుహధ్యానంబునఁ గాలముగడుపుచు యశమందుట నీకిష్టము లేదా ?

వసం— అమ్మాయీ ! నీ వెంతచెప్పినను నా మనస్సునకు సంతోషము కలుగదు.

సీ. వరభూషణంబుల ♦ ధరియించి మేలైన
పట్టుదుకూలంబుఁ ♦ గట్టినందె

వేశ వాకిటనిల్చి ♦ వేడ్కమైతాంబూల
సేవఁజేయుచు దారిఁ ♦ బోవువిటుల
యుల్లంబులొకసారి ♦ యూగులాడఁగ
నోర, చూపులఁ బఱపుచు ♦ నోపుకొలఁది
గనుసన్నలనుజేసి ♦ కానిపించనికేతి
నుండి, ముందుకుబోక ♦ యుండ వారి
తే. గీ. దనగృహంబునుజేర్చి, మో ♦ దంబుమీఱ
మాయవలపును జూపించి ♦ మనులగొల్చి
ధనము లాగువారవనిత ♦ వనితగాని
నీవువనితవా ! నిజముగా ♦ నీరజాక్షి.

ఇట్లుచేయుటయే వేశ్యకుధర్మము. (ఇంచుక యూరకుండి) తల్లీ! ఎందుకీ యవస్థబొందెదవు? ఈవలకువచ్చి నేను చెప్పినట్లుచేయుము [తలుపుదీయును]

మహా—[ఈవలకువచ్చి] అమ్మా ! నీవ్వుధనమార్జించుట కిట్టివృత్తి మంచిదని పలుకుచుంటివిగాని, మనవేశ్యలను లోకులెట్లునిందించుచుండిరో యెఱుఁగ కుంటివి.

సీ. కారుణ్యమా!సున్న ♦ కడు ప్రేమయానాస్తి
నిక్కమా మోహమా ♦ చిక్కకెదుకు
సత్యమా !దూరంబు ♦ సదయాంతరంగమా !
యాకాశపుష్పంబు ♦ నమలవర్త
నంబ ! మొదలెలేదు ♦ నవ్యానురాగమా !
పూజ్యంబు, భక్తియే ♦ మూలసైనఁ
గంచుకాగడఁ బెట్టి ♦ గాలించిచూచినఁ
గానబడదు వేశ్య ♦ కామినులక
టంచు సజ్జనుల్ మనల నిం ♦ దించుచుంట
వినవె ! వినియును నీభంగి ♦ వెఱ్ఱివగుచు

నట్టివృత్తిని నన్బ్రాను ♦ వానుచుఁ దెలుప
ధర్మమేనీకు నియ్యది ♦ తల్లి వినుము.

తల్లీ! నన్నెందుకు బలవంతపెట్టెదవు? ఇట్టివృత్తికి నాచిత్తము సమ్మతింపదు. దిక్కుమాలిన ధనమునకై జననింద్యమగు దుష్కార్యమొనర్చి, నఱక కూపంబునఁ బడఁజాలను.

వసం—పిచ్చిదానా! ఇట్టికార్యము చేయుచున్న మనలను జనులు నిందించుచుండి రనియా నీవు భయమందుచుంటివి. లోకులకు మనము భీతిల్లినచో, నేపనియును చేయఁజాలము. నాటకరంగస్థలమునఁ బ్రవేశించిన వేషధారి తన్నుగాంచి సభ్యులు నవ్వుదురేమో యను భయముబూనినచోఁ దనపాత్ర నభినయించనే లేడు. అట్లే వారకులమున జన్మించిన మనకీవృత్తి తప్పుగాదు. ఇంతయేల? రాజాధిరాజులు, మునీంద్రులు, మొదలగు మహనీయులు జపతపోయోగాశ్వమేధ మహావ్రత దానంబులు సేయుట యెందుకని తలంచితివి? అయ్యది రంభాసంభోగమునకై యని తెలియుము. అట్టి రంభకులముననే మనము జన్మించితిమి.

మహా—తల్లీ! నీ వెన్ని చెప్పినను బ్రయోజనము లేదు.

సీ. మోహంపువలఁబన్ని ♦ భూరిగుణుల నందు
బంధించి పిటులగా ♦ భావమందు
ప్రేమయున్నట్లుగ ♦ స్నేహఁగాఁ జేయుచు
మానంబు దెగనమ్మ ♦ మహితభాగ్య
మార్జించి; తుదిరిక్త ♦ హస్తులుగనొనర్చి
నత్తిప్పె శతగోప ♦ మెత్తి; యిల్లు
వెడలంగఁగావించి ♦ పుడమినైనిలత ♦
రింప మదిని సమ్మ ♦ తింపనమ్మ

తే. గీ. వేయునేటికి నామాట ♦ వినగదమ్మ
వివిధవిద్యాసనాథు శ్రీ ♦ విశ్వనాథు
సంతతముభజియించి శా ♦ శ్వతియశంబు
గాంచి, మోక్షసామ్రాజ్యంబుఁ ♦ గాంతుగాక.

సీ. ఏవగింపక పేటుం ♦ జెట్టివాడైనను
ధనమునకైవానిఁ ♦ దగులవలెనె
వలపుఁగల్గింప, మా ♦ యలు తంత్రములువాని
పైనఁబ్రయోగించి ♦ పఱగవలెనె
గాఢానురాగంబు ♦ గలిగింప నాపాలి
భాగ్యదేవతవంచుఁ ♦ బలుకవలెనె
కడకు సన్యాసిగా ♦ గావించిచేతికి
నక్షయపాత్రితో ♦ నంపవలెనె

తే. గీ. యకట యిట్టికార్యములు సే ♦ యంగవలెనె
ఛీ ! యిదేమి రోత్రబతుకు ♦ సేయఁజాల
నిట్టికుకృత్యముల ; గిరి ♦ జేశునమ్మి
వెళ్లబుచ్చెదఁగాలంబు ♦ బృథ్వియందు.

మనమిట్టివృత్తిఁ బూనుటవలన నెన్నికొంపలు నట్టేటఁగలియుచున్నవో చూచితివా ? ఎంతమంది సాధ్వీశిరోమణుల నేత్రములనుండి నీరు గారుచున్నదో వీక్షించితివా ? ఆమహాపతివ్రతల శాపవాక్యాగ్ని జ్వాలలు మనల దహింపక విడుచునా ? కావున నామాట వినుము. ఇట్టి పాపకార్యములలో నా బుద్ధినిఁ బ్రవేశపెట్టవలదు. నాచిత్తము భగవదాధీనమై యున్నది. ఇతర కోర్కెలకు నాచిత్తమాసింపదు. జగమంతయు నాకు శివమయముగ గనిపించుచున్నది. పార్వతీమనోహర దివ్యమంగళస్వరూపము నాహృదయమునఁ జిత్రింపఁ బడినది. నేనా మహనీయుని నామస్మరణము హృదయమున గట్టిగా బాదు కొల్పితిని. అదియే సకలసౌఖ్యములకును మూలమనియు,సంపదలకుఁ

గారణమగుటయు, మోక్షసామ్రాజ్యపురమునకు బోవుటకు మార్గమనియు నేను బాగుగ నెఱింగితిని.

వస — (కోపముతో) నీవు జన్మించకపోయినచో నాకీచింత గల్గకుండునుగదా! నాసంతోషమంతయు నంతరింపఁ జేయుచుంటివి, నాకోరికలెల్ల నశింపఁ జేయుచుంటివి. ఇంక నలువురిలోఁ దలనెత్తి తిరుగుట యెట్లోకదా! స్వాతివానకు ముత్యపుచిప్పల విధంబున నీదయకుఁగోరి యనేకులు భాగ్యవంతులు ముందుగనే నాకు నమూల్య రత్నాభరణములను, లెక్కింపరాని ద్రవ్యమును గూడ నిచ్చినారు. వారికి నేనేమని ప్రత్యుత్తర మీయఁగలను. వారిమాట యటుంచుము. ప్రభాకరుఁడు నీమీఁద భ్రాంతిఁగొని, యనుదినంబును మన గృహమునకు వచ్చుచుఁ బోవుచు, మనసంసారమునకుఁ గావలసిన ధనమంతయు వెచ్చించుచున్నాఁడు. ప్రభాకరునినైన నీవు వశ్యునిఁ జేసికొంటివేని వేశ్యకాంతలలో నగ్రగణ్యవై భాసిల్లఁగలవు. నీసౌందర్యపాశమునఁ జిక్కియున్న యీతని మనము జేర్చుకొంటిమేని యపారమగు భాగ్యమును మనము గాంచుట సంభవించును. ఇంక నీవు నామాటలకుఁ బ్రత్యుత్తరమీయవలదు. నేఁడాతనిని నీకడకంపెదను. నీవేమి యాతనికిఁ జెప్పిసమర్థింతువో

(నిష్క్రమించును.)

మహా — (తనలో) అక్కటా! ఈమె బలవంతమునకు నేనేమి చేయుదును. (పరమేశ్వరు నుద్దేశించి) పరమేశ్వరా! మాతల్లి బుద్ధినిఁ ద్రిప్పలేవుకదా. (యించుక యూరకుండి) కానిమ్ము. నేఁడు నాకడకుఁ బ్రభాకరుఁడు వచ్చినప్పు డాతని చిత్తమున భక్తి బీజముల నాటి భగవంతునిగూర్చి నేను చేయఁదలంచిన కార్యమునందు సఫలీకృత మనోరథ సిద్ధినందెదఁగాక.

(నిష్క్రమించును.)

రంగము:—[మహానంద మందిరము:-శివునిపటమును బూజించుచుండును]

మహా—పరమేశ్వరా! నీచర్య లనంతములు. ఒకరిని నవ్వింతువు. మఱియొకరి నేడిపింతువు. నాతల్లికి వ్యభిచారవృత్తిపై మనసు నిల్వఁజేసితివి. నన్నుదానికిఁ బరాఙ్ముఖగాఁజేసి భవదీయచరణసేవపై నాచిత్తము బాదుకొల్పఁ జేసితివి. నీవిలాసము-నీ ప్రభావము-వర్ణింప బ్రహ్మాదులకైనను దరముకాదు. అట్టిచో మానవజన్మమెత్తిన నేను; అందులోఁ నీచకులసంభూతను-వేశ్యనునగు నాకు వర్ణింపఁ దరమా! నీపైనిల్పిన యీ చిత్తము మరల నింకొక దుష్పథంబున వర్తింపకుండఁ జేసి, నన్ను గృతార్థురాలిగఁ జేయుము.

(చేతులుజోడించి)

సీ. గజరాజచర్మమే ♦ కమనీయమౌ మేని
పైదాల్చునట్టి యం ♦ బరముగాగ
గరళంబు ముద్దయే ♦ కడుపారభుజియించు
సరసరసాన్న భో ♦ జనముగాగ
బల్ త్రాచుపాములే ♦ వక్షస్థలిని దాల్చు
రమణీయ రత్న హా ♦ రములుగాగ
బ్రహ్మ శిరంబే క ♦ రంబందు ధరియించు
ప్రవిమల మాణిక్య ♦ పాత్రిగాగ

తే. గీ. జెలగుచు రజితగిరిపైన ♦ నిలచి జగము
లేలు పరమేశ, హైమవ ♦ తీశ, నిన్ను
సంతతముభక్తి భజియింతు ♦ స్వాంతమందు
నమలకరుణా స్వభావ, దే ♦ వాదిదేవ.

(తెరలో)

అమ్మాయీ! ప్రభాకరులవారువచ్చినారు.

మహా—(ఈవలకువచ్చి-తనలో) మాయమ్మ చెప్పినప్రకారము చేయుచున్నది. నాపయిమోహముం గొని, నాతో సంభాషించుటకునాజననిచే ప్రేరేపింపబడి వచ్చిన యీ ప్రభాకరునితో నే విధమున మాటలాడుదును? ఏమయినను నాశీలమునకు భంగముగాకుండ మాటలాడి తప్పించుకొనవలయును. ఈతఁడు ధనికుఁడు. ఈతని సహాయమున నేఁదలంచిన దేవాలయ నిర్మాణ కార్యమునకుఁ గడంగవలయును. (ప్రకాశముగా) ఇదిగో! వచ్చుచున్నాను-(ఇంచుక నడచును)

(ప్రభాకరుఁడు-ప్రవేశించుచున్నాఁడు)

ప్రభా—(మహానందనుజూచి తనలో) వారణాసి గయా ప్రయాగములు, కేదారము, బదరికాశ్రమము, నైమిశారణ్యము, అరుణాచలము, వేంకటాచలము, కురుక్షేత్రము, అవంతిక, కాంచి ద్వారవతి -కాళహస్తి-మధుర-శ్రీకూర్మము- అహోబలము- మాయ-అయోధ్య మొదలగు పుణ్యక్షేత్రముల దర్శించుట వలన ఫలమేమికలుగునో తెలియదుకాని, యిట్టి కురంగలోచన కటాక్షమునకుఁ బాత్రుఁడైనవాడు తప్పక మోక్ష సామ్రాజ్య లక్ష్మి నందునని చెప్పఁగలను. ఆహా!

మ తళుకుంబంగరు బొమ్మచందమున మో ♦ దంబారఁ గన్పట్టు నీ
యలివేణీ జనరత్నముం గలిసి భా ♦ గ్యశ్రీవిరాజిల్లఁ గా
నలరుంగైదువజోడు గర్వమును నా ♦ ఘో! నాపు పుణ్యంబు నా
కిల నేనాఁడొనగూడు నే, కి సెడఁ గా ♦ నీ! ప్రాప్తియెట్లున్నదో!

మహా—(తనలో) సమయానుకూలముగ నీతనితో మాటలాడెదను గాక! (ప్రకాశముగా) మహాశయా! ఇటు దయసేయుఁడు. నిలుచుంటి రేమి? (పీఠము జూపును)

ప్రభా—మహానందా! అద్వితీయమైన నీసౌందర్య విద్యుచ్ఛటకే నన్నాకర్షించి వేయుటచే నిశ్చేష్టుఁడనై నిలచినాను.

మహా—(తనలో) సమస్తకార్యములను మఱపించి, మానవులను బాపకూపమున గూల్చునది యీమోహామేకదా ! ఇట్టి మోహామును జయించినవారే పురుషులైననేమి స్త్రీలయిననేమి ధన్యులని పెద్దలుచెప్పిరి. విద్యావంతుఁడును ధనవంతుఁడును నగు నీతఁడు నాపొందుగోరి తన ధనసర్వస్వము నాకర్పింప దలంచినాడు-కానిమ్ము. ఎట్లయినను నీతనిచిత్తమును సన్మార్గమున బెట్టబ్రయత్నించెదగాక. పరమేశ్వరుఁ డీకార్యమున నాకు దోడ్పడగలఁడు.

ప్రభా—కుసుమగాత్రి ! ఆలోచించుచుంటివేమి ?

మహా—మీరన్న వాక్యమున కచ్చెరువుదోచినది.

ప్రభా—అందబద్ధమేమియు లేదు. మహామగాలు లే కమలనయన మహాలింగనసౌఖ్యాబ్ధినోలాడ నశ్వమేధాది యాగంబుల సేయుదురో యట్టి రంభయే నీరూపమున భూమినవతరించిన దని తలంచుచున్నాను.

మహా—(తనలో) మోహాము అంధకారము వంటిది. (పరమేశ్వరు నుద్దేశించి) భగవంతా ! నన్ను సౌందర్యవతిగా నేల చేసితివి. ఇట్టిది లేకున్న నన్నెవ్వరును నాశింపరుకదా! (ప్రకాశముగా) ఆర్యా ! మీకనులకు నేనంత సౌందర్యవతిగాఁ దోచుచుంటిని కాబోలు!మీకు నాయందున్న యభిమానమును బ్రకటించుట కట్లు పలికెదరుగాని నిజముగా నేనంత సౌందర్యవతినిగాను.

ప్రభా—పద్మాక్షీ ! పీతాంబరము ధరించితివేల ?

మహా—దేవా ! ఇప్పుడే పరమేశ్వరారాధనమైనది. తన్నిమిత్త మిట్టి వస్త్రము ధరించితిని.

ప్రభా—

తే. గీ. మేల్మిబంగారుమించు నీ ♦ మేనికాంతి
కిప్పుడీదుకూలము మఱి ♦ యింతవన్నె

దెచ్చి చిత్తవిభ్రమమును ♦ దెచ్చిపెట్టె
గల్లకాదు సుమీయిది ♦ కమలనయన.

మహా—పురుషులు ధీరస్వాంతులు కదా!

ప్రభా—నారీమణులయెదుట నా ధైర్యము నీరయిపోవును. అందులో
నీవు సామాన్య నారీమణివి కావు.

చ. తొలకరి క్రొమ్మెఱుంగు గతి ♦ దోపఁ దళుక్కని నీవుముంగలన్
నిలిచిన గుండె ఝల్లుమని ♦ నీరయిపోవదె? ఘోరకాననం
బులఁ దపమాచరించు ముని ♦ పుంగవ సంతతికైన నట్టిచో
జలజదళాక్షి! నేనిఁకను ♦ శక్తుఁడ నా! మదిధైర్యమూనఁగన్.

ఓ పరిపూర్ణ పూర్ణిమా చంద్రవదనా! ఇకనీయొద్ద దాపనేల?

తే. గీ. వినుము రుచిరాంగి పల్కులు ♦ వేయునేల
విలసితంబగు నీరూప ♦ విభ్రమంబు
జూచినప్పటి నుండియు ♦ సూనశరుఁడు
నిల్వగా నీయకుండెను ♦ నిజము నిజము.

ఉ. ఓ చిగురాకుఁ బోఁడివిను ♦ మొక్కటి చెప్పెద నాలకింపుమా
నీచెలువంబె సారెకు గ ♦ ణింపుచు నుందును స్వాంతమందు, సం
కోచమిదేల బొందెదవు ♦ కోర్కెమెయిన్ నను నీదు కౌఁగిటన్
నీచతురత్వ సంపదయు ♦ నేర్పును జూపుచుఁ జేర్చుకొమ్మిఁక ఓ

చంచరీక రుచిరాలక జాలకా! ఎన్ని దినములనుండియో యువ్విళ్లూరు
చున్న నాయందు నీకు నేటికి దయవచ్చినది. ఇఁక నీ చిత్తము. నాభాగ్యము.

మహా—[తనలో] ఇఁక నానిశ్చల చిత్తము నీతనికి వెల్లడించి
యీతని బుద్ధిని మరల్పఁ బ్రయత్నించెద. [ప్రకాశముగా]

ఉ. నీవు మహానుభావుఁడవు ♦ నిర్మల ధర్మవివేకశీల స
ద్భావము నీదు సొమ్మగుచు ♦ భాసిలుచుండెను నట్టిచో, బుధుల్
నీవిపరీత చర్య కవ ♦ నీసుర! నవ్వెద రంచునైన నీ
భావమునం దలంప కిటు ♦ వారసతీమణి పొందుగోరుదే.

మహాశయా! నాపలుకులకు మన్నింపుఁడు. మీవంటివారిట్టి యకార్య మొనరుఁ గడంగెదరా?

ప్రభా—[తనలో] ఇక్కాంత యిట్లువచించు చున్నదేమి? ఒకవేళ నాచిత్తవృత్తి నరయుటకేమో [ప్రకాశముగా] అలివేణీమణీ! నీవుసామాన్య వేశ్యవుకావు గనుకనే నాచిత్తమిట్లీడ్చినది.

మహా—దేవా! అది మీచిత్తమునందున్న దుర్బలత్వము. సమస్త శాస్త్రీగులు నభ్యసించిన యుపరసరస్వతులుగానమీయెదుటఁ బలుక సాహసింపఁ జాలనుగాని, యందులకు సమయమగుటచేఁ బలుకవలసి వచ్చినది. నేను పురాకృత పాపమువలన వేశ్యనై జన్మించినను దద్వృత్తియందు పరాఙ్ముఖత్వము వహించి పరమేశ్వరారాధనమునఁ గాలముబుచ్చఁ దలంచితిని. అట్టినామో మీరు నాయందు మోహముఁగొని యనవసరముగ గొంతిధనము వెచ్చించిరి. ఇదియంతయు విచారకరము. నావర్తనము మీరెఱింగియు నిట్లు భ్రాంతిఁగొనుట ధర్మముకాదు. కావున నాయందుఁ గరుణించి యట్టి యాసను విడుపుడు.

ప్రభా—హా!

సీ. తన్వి! నీ యధరామృ ♦ తమ్ముగ్రోలఁగ నెంచి
వివిధభక్ష్యాపేక్ష ♦ వీడినాడ
భామ! నీకుచదుర్గ ♦ సీమనుండఁగఁగోరి
మందిరాపేక్షను ♦ మానినాడ
సుదతి! నీతోఁగడు ♦ సుఖమందవాంఛించి
భవ్య భోగంబుల ♦ వదలినాడ
చెలి! నీకృపారసా ♦ జ్వలవృష్టిమునుగంగ
స్నానసంధ్యాదులు ♦ మానినాడ
తే. గీ. వేయుపలుకంగ నేటికి ♦ విద్రుమోష్ఠి
సర్వమును నీకునర్పింప ♦ స్వాంతమందుఁ

దలఁచియుండిన నాకిట్లు ♦ బలుకఁదగునె
లలితసత్కృపఁ జూపింప ♦ వలయుఁగాక.

మహా—ఆర్యా ! ఇదియంతయు మీచిత్తములోనే యున్నది. ఇట్టి వ్యామోహమున గూలి యెందఱో యూరుపేరు లేకుండఁ బోయిరి. మానవతత్త్వమును మీరు సంపూర్తిగ విచారించినచో నిట్టికోరికను విడుతురు.

సీ. మాయదేహంబిది ♦ మట్టిబొమ్మయొకదా
కన్నుల వీక్షించి ♦ కలువలనుచు
దుర్గంధ కలితమై ♦ తోచుశరీరంబు
మేల్మిబంగరువన్నె ♦ మించుననుచు
నిబ్బరంబైనట్టి ♦ గబ్బిగుబ్బలజూచి
మత్తమాతంగ కుం ♦ భములటంచు
మూత్రంపుతిత్తియై ♦ పుడుపులుండు బిలంబు
వగకుసుమాస్త్రుమం ♦ దిరమటంచు
తే. గీ. దలఁచి కామాంధులైజనం ♦ బులు హసింప
జగమునెల్ల మఱచి యదే ♦ సౌఖ్యమనుచుఁ
నమ్మి చివఱకు నఱకకూ ♦ పమ్మునందు
మునిఁగి తపియించుచుందురు ♦ మూఢులకట.

ఆర్యా ! మోహమును జయించినవాడే కృతార్థుఁడు. మోహమును గెల్చినచో జ్ఞానమలవడును. జ్ఞానమలవడెనేని బరమేశ్వరానుగ్రహము బడయవచ్చును. ఈశరీరమొక రథము. బుద్ధియే సారథి. ఇంద్రియ గణమే హయములు బుద్ధియనుసారథి శరీరరథమును నింద్రియహయములను బిగఁబట్టి సరియైన మార్గమున జాగరూకతతో నడిపింప వలయును. సారథి యేమాత్రమజాగ్రత్తగ నున్నను, తత్త్వమత్తెఱఁగు దెలిసికొని యింద్రియ హయంబులు, రథంబును బడఁగొట్టి జీవుఁడను రథికుని ఘోరవిషయ శత్రుమధ్యమునఁ గూల్చివేయును.

ప్రభా——(ఆశ్చర్యముతోఁ జూచుచు) ఆహా! అమృతోపమానము లగు నీమె మృదువాక్యములు నాకు వింతకలిగించుచున్నవి. (పరికించి) ఈమె నిశ్చయముగ మహానందయేనా? కాదు- కాదు- అదిగో! ఆమెమొగంబున నదియొక విధమైన తేజము విరాజిల్లుచున్నది. భక్తిరసాధిదేవత మూర్తిభవించినది. [ఆలోచించుచున్నాఁడు]

మహా——దేవా! వింటిరా! అట్టి ఘోరవిపత్తు శత్రుమధ్యమునఁ జిక్కిక మానవుఁడు తనబుద్ధిని సన్మార్గమునఁబెట్టి మహానుభావుని, వేదాంతవేద్యుని, నిర్గుణుని, నిర్మలుని, సర్వవ్యాపిని, సృష్టిస్థితిలయకారణహేతుభూతుని, యోగిహృద్ధ్యానగమ్యుని, నీశ్వరు, పార్వతీశ్వరు సేవించి కృతార్థుఁడు కావలెను,

ప్రభా——మహానందా! మహానందా! నేనపరాధిని. అజ్ఞానముచే మోహసాగరమునబడి, యకృత్యముసేయ సాహసించిన దురాత్ముఁడ. నీపావనవాక్యములు నాహృదయమును ద్రిప్పివేసినవి. నారీమణీ! నీవు వేశ్యవుకావు. దేవతాకాంతవు. ఏ కారణముచేతనో నిట్లుజన్మించితివి. పాపకూపమునఁ బడకుండ నన్నుద్ధరించితివి. ఇకఁ బెక్కుమాటలు వచింపను. నీదివ్యవాక్యములనా హృదయఫలకమున లిఖించుకొందును. నీవునాకు మాతృదేవతవు. అపరాధశాంతికై నాకేమి శిక్షవిధించెదవో యానతిమ్ము.

మహా——దేవా! నన్ను మీరంతగా వినుతింపవలదు. పరమేశ్వరుఁడు మీకు సద్బుద్ధిఁ బ్రసాదించినందుల కవహానన్దమున నమస్కరింతుఁడు. (ఇంచుక యూరకుండి) మహారాజా! శివాలయము నొక్కటి నిర్మింప సంకల్పించి యుంటిని. ఇవ్విషయమున భగవత్ప్రీతికై తమ సహాయమపేక్షించుచున్నాను.

ప్రభా—ఓ నిష్కళంకహృదయా! దేవాలయ నిర్మాణమునకువలయు ధనమంతయు నేనొసంగెద. ఇంతకన్న కావలసిన పుణ్యమేమున్నది?

తే. గీ. పోలతి! యజ్ఞానివయ్యు నీ ♦ బోధవలన
జ్ఞానినైతి; నింకమహేశు ♦ చరణయుగళి
భక్తిఁగొల్చుచు ధన్యత ♦ వడసి, మోక్ష
కామినీదివ్యభోగంబు ♦ గాంచువాఁడ.

ఇంక నేను పోయివచ్చెదను.

మహా—పోయిరండు. శుభమగుగాక!

ప్రభా—(నిష్క్రమించును.)

మహా—(తనలో) పరమేశ్వరుఁడీతనికి మంచిబుద్ధి యొసఁగినాఁడు. శివాలయ నిర్మాణమునకుఁ గావలసిన ద్రవ్యమంతయు నితఁడొసంగెదననియె. ఆహా! నేను కృతార్థురాలను.

(నిష్క్రమించును.)

[రంగము:—నారదుఁడు—ప్రవేశము.]

నార—[తనలో] ఆహా! ఈవింతయేమి! ఇట్టిది మున్నెన్నఁడును గని విని యెఱుంగను. వేశ్యకులప్రవిఖ్యాతయగు నీమహానందకీ నిష్ఠయేమి? పరమేశ్వర చింతనయేమి? పార్వతీ వల్లభుండగు విశ్వనాథున కాలయము గట్టించినదఁట. భళీ! ఈభక్తి యెంతయు వర్ణనాతీతము. అనుదినంబును గంగయందుఁ గృతస్నాతయై దేవాలయంబున కరుదెంచి, శివపూజ జేయుచుండునట. [మంగళవాద్యంబులు విని] ఓహో! ఆలయంబున మంగళవాద్యంబులు చెలఁగుచున్నవి. [ఎదుట జూచి] అదిగో మహానంద శివుని నారాధించుట కాలయప్రవేశ మొనర్చుచున్నది. [పరికించి] అయ్యారే! ఈమె దివ్యమంగళ స్వరూ

పము నయనపర్వ మొనర్చుచున్నది. శరత్కాలరాకాచంద్ర బింబసదృశమగు నీమె ముఖంబునఁ గన్పట్టుచున్న తేజ మద్వితీయముగ నున్నది. [మరలఁబరికించి] ఈ మెముఖంబున దేవతా స్వరూపము బొడఁగట్టు చున్నది. తుషారక్షోణి భృత్కన్యకయే యీరూపంబున ధాత్రిన్ జన్మించియుండ నా యను శంకయు దోచుచున్నది. కాకున్నచో నొక సామా న్యాంగన. అందులో వారస్త్రీ. అట్టి యీతుహినాంశువదన కీ నిశ్చలమైన భక్తియేమి! [మహానంద నుద్దేశించి] మానినీమణీ! నిశ్చయముగా నీచరిత్ర మతిపవిత్రమైనది. నీవు ధన్యురాలవు. జగద్రక్షకుండగు పరమేశ్వరుని దివ్యమూ ర్తిని నీహృదయపీఠంబున నిలిపితివి. మహాజ్ఞానులయిన నందఁ జాలని దివ్యపదంబును నీశ్వర కటాక్షంబున నీవందెదవుగాక! [ఇంచుక యూరకుండి] ఇంతకుముందు నేను గంగాతీరమున నున్నప్పుడచ్చ్యొట కరుదెంచిన వారెల్ల మహానంద సద్గుణా ములను, నిశ్చల చిత్తమును, భక్తినిఁ బ్రశంసించువారే. [యోచించి] ఈసుగుణాఖని పవిత్ర చరితము నింద్రలోకమున బ్రకటించెదగాక!

నిష్క్రమించును.

రంగము:—[అమరలోకము:—చింతామణీపీఠమున మహేంద్రుఁడు—
బృహస్పతి—ప్రవేశింతురు.]

మహేం—ఆచార్యా! విరించిభూతలంబునఁ బణ్యాంగనలఁబేల సృష్టిం చెనో కదా! ఆ పణ్యాంగనల మూలమున నెందఱెందఱు మహానుభావులు దుర్వ్యసనాసక్తులై, తమధనసర్వస్వము గోలు పోయి నరకమనుభవించుచుండిరి?

బృహ—మహేంద్రా! మనలోకమున మాత్రము వారవిలాసినులు లేరా? భూలోకమునమున్న వేశ్యలనుగూర్చి మనమెట్లు చెప్ప

కొనుచుందుమో, యట్లేయమరలోక వారవిలాసినులనుగూర్చి భూలోకమువారు చెప్పుకొనుచుందురు.

మహే—గురువర్యా ! ఆలోక వారాంగనలకును, నునలోక వారాంగనలకును వృత్తియందు భేదమున్నదని నాయభిప్రాయము.

బృహ—ఏమియు భేదము లేదు.

సీ. తనచిత్తమునకు న ♦ చ్చినవాడని నలకూ
బరుని సఖ్యంబుఁ జే ♦ పట్టె రంభ
గాధేయుతపమెల్ల ♦ గంగపాల్జేసి వా
నినిఁగూడె మేనకా ♦ నీరజాక్షి
తాపసుండౌభర ♦ ద్వాజునిచిత్తంబు
హరియించి విలసిల్లె ♦ నాఘృతాచి
ధారుణీపతియాయు ♦ రూరవు మనసార
మోహించె నూర్వశీ ♦ పుష్పగంధి

తే. గీ. భేదమేమింక భూలోక ♦ వేశ్యలకును
నమరలోక వేశ్యలకును ♦ నమరనాథ
కొద్దిగొప్పలెకాని మ ♦ఱెద్ది లేదు
వీరివారికి నొక్కటే ♦ వృత్తిసుమ్మ.

మహే—ఆర్యా ! ఈవిషయమున మాత్రము నేను తమతో నేకీభవింపఁజాలను. ఎవ్వరైనను మహోన్నతపదంబు నందుటకుఁగాని, జగదుపద్రవము గలిగించుటకుఁగాని తపము సేయుచున్నచో నట్టిదానికి భంగము గలిగించుట కమరలోక వారవిలాసినీ మణులు మనచే నియోగింపఁబడుదురు. (ఇంతుక యూరకుండి) ఈచర్చ కేమిగాని, వేశ్యయై జన్మించిన కాంత కులటావృత్తింబూనక, నొక్కనినే నమ్మి, భగవదారాధన యందు గాలము గడుపుచు, సతీత్వము నెఱపుట మీరెందైన వినియుంటిరా ?

(తెరలో గానము వినవచ్చును.)

బృహ—సమయమునకు నారదుండరుదెంచుచున్నాడు. అతఁడు సర్వలోక సంచారి. నీప్రశ్నమున కాతఁడు ప్రత్యుత్తరమొసంగఁ గలఁడు.

నార—(గానముచేయుచు బ్రవేశించును.)

మహే—(సింహాసనమునుండి లేచి) నారదమునీంద్రా! నావందనవు లందుకొని యీపీఠము నధిష్ఠింపుము.

నార—(ఆసీనుఁడగును.)

బృహ—మునీంద్రా! ఎక్కడనుండి నీరాక!

నార—అమరాచార్యా! సర్వలోక సంచారినిగదా! ఒకచోట కాలు నిలువదు. శ్రీహరినామ సంకీర్తనము జేసికొనుచుండుమని విధాతృని యాజ్ఞ.

బృహ—సంయమీంద్రా! భగవంతుండగు శ్రీమన్నారాయణుని నీభక్తిలతచే బంధించితివి. నీకంటె బుణ్యాత్ములెవ్వరు?

మహే—మహాత్మా! ఇప్పుడు మీరు సత్యలోకమునుండి వచ్చుచుండిరాయేమి?

నార—కాదు. కాదు భూలోకమునుండి.

బృహ—(మహేంద్రునిఁ జూచి) సునాశీరా! నీవడిగిన ప్రశ్నమునకీ నారదుఁడు ప్రత్యుత్తరము జెప్పఁగలఁడు.

నార—అదియేమి?

మహే—ఋషివర్యా! వేశ్యకులమున జన్మించిన కాంత, కులటా వృత్తినిఁ బ్రవేశింపక, యొక్కనినే నమ్మి, భగవద్ధ్యానమునఁ గాలముఁ గడుపుచు సతీత్వము నెఱపుట యెందైనఁ గనివిని యుంటిరా?

నార—పాకశాసనా! ఈసంగతియే నేను నీతోఁజెప్పుటకు వచ్చితిని.

నీకుఁగూడ నిట్టి సంశయమే సమయమునకుఁ గలిగినందుల కాశ్చర్యముగ నున్నది. సాధారణముగ లోకమున నీవడిగిన విధమునను౦డు వారాంగన యుండుట యరుదు

తే. గీ. వారవనితకు నిక్కమా ♦ వలపు ; గాక
జారి యందునఁ దెలుపు; లం ♦ చములమేయు
నట్టివానికి న్యాయాఃు ♦ నం మఁ దలఁపు
గలుగదనిచెప్పఁగొనెడి మా ♦ టలనువినవె.

కాని యొక్కసంగతిమాత్రి ముున్నది. భూదేవికాభరణమై, దివిజ వాహినీ విరాజితమై, పార్వతీనాథునకావాసమై, భాసిల్లుచున్న వారణాసీ పురమున మహానందయను నొకకాంతాతిలకంబు కలదు. అమ్మానిని పణ్యకులంబున జన్మించినది. అగుఁగాక ! అట్టి సౌందర్యవతియు, మహోత్తమగుణ సంపన్నురాలును నగు యోషామణి త్రిభువంబుల యందును లేదని నొక్కి వక్కాణింపఁగలను.

మహే—(నవ్వుచు) నారదమునీంద్రా ! పణ్యాంగన నంతగా భూషించుచుంటివేమి ? వెల కన్నియగు నత్తెలోదరి పడుపు వృత్తియందు లేదా ?

నార—శ్రీహరీ ! అనరాదు వినరాదు. నిరంతరము మహేశ్వరారాధనము తప్ప మఱియొక చింత యామెకు లేదు. అందచందముల యందంనువా ? అయ్యిందువదనకీడైన మందయాన నెందును జూచి యెఱుంగ. పరమేశ్వరధ్యానంబునఁ బరమేశ్వరుని యలివేణిని, మృదుమధురవాక్యచాతురుని వాణిని, భూరిక్షమా గుణంబున క్షోణిని, సౌందర్యంబున మన్మధుని రాణిని మఱపించునని వచింపగలను.

మహే—సంయమీంద్రా ? వేశ్యయగు మహానందను వర్ణించుటకు నీకుకుఁ బదములుఁజాలక యున్నవికాబోలు! వేశ్యయట!

భువనమోహన విగ్రహయట! నిరంతర పరమేశ్వర చరణ సరసీరుహ ధ్యానాసక్తచిత్తయఁట!భళిరా! ఇట్టిఁకతె యెందైనఁ గలదా! ఎవ్వరైన విన్న నమ్మెదురా?

నార—శచీకళత్రా! గోరంతలు కొండంతలుచేసి వర్ణించుటకు నాకేమి యవసరము? నిశ్చయముగా నమ్మానవతితోఁబోల్పఁ దగినకాంత పదునాల్గుభువనంబులయందు లేదని మరల నొక సారి చెప్పుచున్నాను. సౌందర్యము, భక్తి, శీలము, గలిసి రూపముఁదాల్చి యామెయందు మూర్తీభవించినవని చెప్పవల యును. అదియుంగాక పరమేశ్వరాలయమొందు గట్టించినది.

చ. ప్రతిదినమున్ సురాపగను ♦ భక్తిమెయిన్ దగ గ్రుంకులాడి, యా యత కుతుకంబుతోడ హరు ♦ నాలయమందు చలేంద్రకన్యకా పతిని భజింపఁబోవు; సతి ♦ వారవిలాసినియైననేమి? యా సతికి సమానమైన నవ ♦ చందనగంధినిఁ జూడ మెచ్చటన్.

మహేం—నారదా! నీవెంత చెప్పినను వేశ్యయగుటంజేసి నీపలుకుల విశ్వసింపఁజాలను.

తే. గీ ధనమునిచ్చెడు మనుజుండె ♦ ధవుఁడటంచు
దలచి సతతంబుఁ జరియించు ♦ వెలవెలంది
సాధ్వియంచును జెప్పదే ♦ చాలుఁజాలు
వారవనితకు సద్బుద్ధి ♦ పట్టుబడునె.

ఒకవేళ పరమేశ్వరభజనము సలుపుచుండుఁగాక! మహానిష్ఠను బూని యుండుగాక! ఇదియంతయు ధనవంతులగు విటులను ద్రవ్యమునకై వచించుటకేయని తలంపుము.

నార—అమరేంద్రా! నాకేఁతయో చిత్తమున దృష్టి కలిగినఁగాని యామానినీ తిలకంబును గూర్చినుడువను. నీవక్కాంతను దిలకించి యుండకపోవుటచే నట్లుపలుకుచుంటివి. అపరమ భక్తురాలిని మనము నిందించినచో పాపముగూడ సంభ

వించును. వారాంగనకులంబున జన్మించినది కదాయని నీవు చులకనగఁ జూచుచుంటివి. పరమశిష్టాగ్రగణ్యులై, యారణ్యంబులందుండి కందమూల ఫలంబులఁ దినుచు ఘోరతపంబొనర్చు మునీంద్రులయినను నామెకు భక్తిజ్ఞాన వైరాగ్యములందు సములుగారని యెఱుంగుము. సౌందర్యమునుగూర్చి యిదివరకే చెప్పియుంటినికదా !

మహే—సౌందర్యమునందు గూడ నద్వితీయయేనా ? నారదా ! అమరవిలాసినులగు రంభామేనకలను మించునా ?

నార—మహానందనాము ముచ్చరించిన నోట మఱియొకరిని నుడువరాదు.

మహే—మునీంద్రా ! నీవింతగా వర్ణించి చెప్పుచున్న యక్కామినీమణి సౌశీల్యాదిగుణములు పరీక్షింపఁ బడవలసినవే !

నార—నిశ్చయముగా- అప్పుడుగాని మహానందకీర్తి డిండిమము మూడు లోకములయందు మ్రోగదు.

మహే—నారదా ! నీవామెనుగూర్చి యింత శ్లాఘించితివికదా ! నీవచూచెదవుగాక !

తే. గీ. వెలవెలందికులమునఁ బ్రా ♦ విర్భవించి
దొంగభక్తిఁబూనునదు ♦ రంగవయన
నిట్లు బెద్దఁజేయుచు వచ్చి ♦ యుంచినావు
కాని ! యింకఁ బరీక్షింతు, న ♦ క్కాంతగుణము.

స్త్రీలరహస్యములు నీ కెఱుఁగవు.

సీ. కలువుకొంగ ధనంబు ♦ నఱపేరనిశ్చింత
ననురాగమూసని ♦ యతివకలదె
దివ్యమంగళరూపుఁ ♦ దిలకించినంత, వి
రాళిఁ జెందనియట్టి ♦ రమణికలదె

ఘనసౌఖ్యభోగముల్ ♦ గాంక్షించి మగవాని
జేరఁగా నెంచని ♦ చెలువకలదె
విద్యావయోగుణ ♦ బృందఁబుఁవీక్షించి
వలపు దెలుపనట్టి ♦ కలికికలదె
తే. గీ. నిరుపమ సురూపుఁడైనట్టి ♦ పురుషుఁగాంచి
నపుడు, కోపించిమేనఁ బు ♦ ష్పాస్త్రుఁడేయు
ఘోరనారాచహతికిని ♦ గుందకుండ
ధైర్యమునునిల్ప గగల ♦ తరుణికలదె.

నారద—మహేంద్రా! మహానందను నీవు సామాన్య నారీలోకంబులో జేర్పవలదు. ఇంతేకును దినబోవుచుఁకుచు లేల ? ఆ మెకోలమును, భక్తిని బరీక్షింపఁ దలంచితివికదా-కానిమ్ము.

మహే—త్రిభువనైశ్వర్య సామ్రాజ్య ధురంధరుఁడనగు నేను మహానందను బరీక్షింప సమర్థుఁడగాక ?

బృహ—మహేంద్రా ! నాకు వేళయైనది. (నిష్క్రమించును)

నారద—(తనలో) ఈతఁడు మహానందను బరీక్షింపఁగోరినాఁడు. అనేక కపటోపాయముల బన్నును. పెక్కువిధవేషముల వేయును. నేనుగూడ నీతని వెన్నంటియే యుండి చిత్రముల జూచుచుండెదఁ గాక ! ఇవ్విషయమున నేను తుంబురుని గూడ సహాయముగాఁ గొనెదను. (నిష్క్రమించును)

మహే—(తనలో) మహానందనుగూర్చి నారదుఁడు మిగులశ్లాఘించినాఁడు. నిశ్చయముగా లోకమునందు పణ్యాకులంబున బుట్టిన వారిజాక్షి యట్టి యుత్తమ గుణంబులు గలిగి విరాజిల్లుచుండునా ? నేనెట్లయిన బ్రయత్నించి నారదునివాక్యములు మిథ్యఁజేయవలయును. (ప్రక్కందిరిగిచూచి) సేవకా !

సేవ—(ప్రవేశించి) దేవా ! ఏమిసెలవు ?

మహే—నీవు సత్వరముగ మన్మథునిఁ దోడ్కొనిరమ్ము.

సేవ—చిత్తము. (నిష్క్రమించును)

మహే—(తనలో) కామదేవుని సహాయమున్నచో మహానంద విషయమై నేఁజేయదలచిన కార్యము ఫలించును. ఎట్టి విరాగ మనస్కులయినను బంచబాణుని బాణనుండి తప్పించు కొన జాలరు. (ఇంచుక యూరకుండి) మన్మథుడింకను రాకుండె నేమి? (ఎదుటఁజూచి) అదిగో! అనుకొన్నంతలోనే వచ్చు చుండెను.

మన్మథుఁడు—[ప్రవేశించి] మహేంద్రా! జయము. జయము.

మహే—లక్ష్మీపుత్రా! వచ్చితివా! ఇటఁ గూర్చుండుము.

మన్మ—అమరలోకసార్వభౌమా! నన్నింత తొందరగా రావించిన కారణం బెఱుఁగవచ్చునా?

మహే—నీవలన నేనిప్పుడొక కార్యమునందు సఫలీకృత మనోరథు డను గావలయును.

మన్మ—అది యెట్టిది?

మహే—అది నీవలన జక్కబడునని నాకు ధైర్యముకలదు. నీవు సామాన్యుఁడవుగావు.

సీ. భూరిచతుర్దశ ♦ భువనంబులను నేలు
కమలానిజేశుండు ♦ కన్నతండ్రి
హారజటాజూటంబు ♦ నందుండు చంద్రుండు
మిగుల ప్రేమనుజూపు ♦ మేనమామ
యలసమీర రవసంతు ♦ లతివేడ్క నిరుపార్శ్వ
ములనుండి భక్తిమై ♦ గొలుచు సఖులు
నెట్టి వారలనైన ♦ నిట్టె లోబడఁజేయు
వరపుష్ప నివహంబు ♦ బాణసమితి
తే. గీ. శుకము వాహనము; మరాళ ♦ పికమయూర
శారికాభృంగ సంతతి ♦ సైన్యచయము

భళిర ! నీదివ్య మహిమంబుఁ ♦ బలుక వశమె
మహిత మంజులాకార ! ర ♦ మా కుమార.

మన్మ—(తనలో) ఈతఁడు నన్నెందుకో శ్లాఘించుచున్నాఁడు. దేవ హితమునకై యేమునీంద్రుని తపమునకైన సంతరాయము గలిగించి మోహవారాసిలో ముంచవలయును కాఁబోలు! (ప్రకాశముగా) బలభేదీ ! నేను చేయవలసిన కార్య మానతిమ్ము.

మహేం—పుష్పబాణా ! భూలోకమున వారణాసియందు మహానంద యను వేశ్య కలదట. అసమాన సౌందర్యవతియట. భక్తి జ్ఞానవైరాగ్య చిత్తయఁట. నిజవృత్తికిఁ గడంగక శివాలయం బొకటి గట్టించి, యనవరతము మహేశ్వరుని నారాధించు చున్నదఁట. ఆకారణమున నాధనాంగన చిత్తమును నేను పరీక్షింపఁ దలఁచితిని. కావున నీవిందునకుఁ దోడ్పడ వలయును.

తే. గీ. కామ రహితులైనను మోక్ష ♦ కాములైన
నిశ్చలాత్మకు లైనను ♦ నిపుణులైన
వివిధవిద్యా రహస్య సం ♦ వేదులైన
నీశరంబుల వేఁడికి ♦ నిలువఁ గలరె ?

అట్టిచో నొక మానవాంగన- అందు జారిణీ కులంబున జన్మించినది- ఆమహానంద చిత్తమును నీవు ద్రిప్పలేక యుందువా ?

మన్మ—(తనలో) ఈతఁడెప్పుడును నాసత్తిపై నిట్టికార్యములనే తెచ్చిపెట్టుచుండును. మహానంద విషయమై నేనగూడ విని నట్లే జ్ఞాపకము. ఏమైనను నాపుష్పాస్త్రములకు లోఁబడని స్త్రీపురుషులు లోకమున నుండరు. అగుగాక ! ఆమహానంద చిత్తము బరీక్షించుట కీతని కేల యవసరము వచ్చెను? వెనుక నహల్యంగోరి సంపూర్తిగఁ బరాభవ మందినాఁడు. కాని, యా


విషయములో మనోరథసిద్ధిఁ బొందినాను. ఇఁక నీవిషయమెట్లగునో! మహానంద శివభక్తురాలని చెప్పుటచే నాకొకింత సంశయముగ నున్నది. ఏమయినను నీతండ్రియాజ్ఞ ననుసరింపవలయును. (ప్రకాశముగ) నాకలోకేశ్వరా! ఇక్కాలమున నందేకట నేను నిన్నుఁ దోడ్కొనవలయును. సరే! నీవు నీప్రయత్నమున నుండుము.

ము. వినుమా మాటలు నేను నీకిఁక నొ ♦ గింబాధఁ జేరి చం
డపిశాచా స్త్రీ పరంపరల్ దినఁ బ్రవి ♦ డన్ జాలఁ గల్పించి, నె
ట్టన హంసాది ఖగార్భకంబుల్ జనిపి, వే ♦ డ్కన్ సార్థసీకారయా
బున, నారీజన చూళికాభరణముల్ ♦ మోహాబ్ధిలో ముంచుచున్.


ఇంక నాకనుజ్ఞనిమ్ము. పోయివచ్చెదను. (నిష్క్రమించును)


మహే—(తనలో) నేనిఁక దత్ప్రయత్నమునకుఁ గడంగెద. నాకుఁ దోడుగఁ బ్రియమిత్రుఁడగు పుష్పదంతునింగూడ దోడ్కొని పోయెద. (నిష్క్రమించును.)

ఇది ద్వితీయాంకము.



౬౦





మహానంద.

తృతీయాంకము.

రంగము:—[గంగాతీరము-మన్మథుఁడు-వసంతుఁడు ప్రవేశించుచున్నారు.]

మన్మ—సఖుడా! ఏమహానగరము సకల పుణ్యక్షేత్రముల యందు నగ్రస్థానము వహించియున్నదో, ఏమహాపట్టణరాజము తత్వజ్ఞాన వేత్తలకు నిలయమైయున్నదో, ఏపుణ్యభూమికిఁ బెక్కుయోజనముల దూరమునుండి, కోడికూసినయంతనే మహర్షులు తమ యాశ్రమముల నుండి బయలుదేరి యరుదెంచి, గంగ యందు కృతస్నాతులై, మరల సూర్యోదయము గాక పూర్వము నిజాశ్రమములకుఁ దపోమహిమంబునఁ జేసి పోవుచుందురో, ఏనగరమున మరణించిన మానవుఁడు ముక్తినిఁ బొందునని యార్యులు వచించుచుందురో, పరమేశ్వర జటాజూటంబున నిల్పిన గంగామహాదేవి తనపావనజలముచే నేదివ్యక్షేత్రము నలంకరించు చున్నదో, దేవీసమేతుఁడగు శ్రీ విశ్వ

నాథున కేపురము నివాసమై యొప్పుచున్నదో, యట్టి పాపౌఘవినాశి, యగు నీ వారణాసీ పురమహావైభవమును గంటివా ?

వసం—దేవా ! ఈ పురవిశేషమేమియో గాని చిత్తమునకు మహానందము గొలుపుచున్నది.

మన్మ—వసంతా ! ఇటురమ్ము. (కొంచెముముందడిచి) కాశీక్షేత్ర సందర్శనార్థమై యరుదెంచినవారు, సామాన్యముగ మరలం దమపురంబులకు బోవనెంచరు. ఆ పవిత్రస్థలంబులం జూడుము. (చేతితోఁ జూపుచు) తూర్పుదిక్కున గంగానది యర్ధచంద్రాకృతిగఁ జుట్టుకొనియుండ, నుత్తరదిశనుండి వర్ణానదియు, బశ్చిమమునుండి యసీనదియు, నిమ్మహానదిలోనికిఁ బ్రవహించుచున్నవి. ఈ ప్రదేశముననే మున్ను చతురాననుఁడు దేవర్షిగణములతోఁ జనుదెంచి దశాశ్వమేధములు గావించెను. అందుచేతనే యాకనుపించునది దశాశ్వమేధ ఘట్టమని పేర్కొనఁబడినది. అటుచూడుము. అయ్యది కేదారఘట్టము. ఆ కనిపించునది కేదారనాథుని దేవాలయము. అందు మిగుల పవిత్రవంతమగు గౌరీకుండమను బావియొకటి కలదు.

వసం—నాయానందమునకు మేరలేకయున్నది. (ఎదుటజూచుచు) ఆ కనిపించునదేమి ?

మన్మ—అత్యంత పవిత్రముగ నెన్నఁబడు మణికర్ణికాఘట్టము. పంచక్రోశయాత్రఁ జేయుటకు యాత్రికులిచ్చోటనే బయలు దేరుదురు. (ఇంచుకనడచి) ఆకనిపించునది చక్రపుష్కరిణి. శ్రీదేవి కర్ణభూషణ మీ ప్రదేశమునఁ బడఁగా, శ్రీమన్నారాయణుఁడు తన చక్రముచే త్రవ్వుటచే నాపేరు వచ్చెను. (ముందుకు వచ్చి) అటుచూడుము. మణికర్ణికా ఘట్టమునకును జక్రపుష్కరిణికిని మధ్య విష్ణుపాదుకలు కానిపించుచున్నవి.

వానికిఁ గొంచెము దూరముగాఁ గనిపించునది తారకేశ్వరుని యాలయము. (ఇంచుక నడచి) ఆపస్కాంతురమ్ము. అది పంచగంగా ఘట్టము. దానికవ్వల దత్తాత్రేయ పాదుకమఠము. అది సీతలదేవి యాలయము. అది దుండివిఘ్నేశ్వరాగారము. ఇక నీవలకురమ్ము. (చేతితోఁ జూపుచు) అది కాలభైరవుని గుడి. అతఁడే పురరక్షకుఁడు. (ఇంచుక నడచి) అదిగో! మౌక్తికరంగవల్లిమయ ప్రాంగణంబును, తగుణప్రవాళ దంతురిత కవాటంబును, గోమేధిక ఘటిత గోపురంబును, మాణిక్య కల్పిత మంటపంబును, గరుడాశ్మధ్వజంబును, గలిగి విలసిల్లుచున్న, యయ్యాది విశ్వనాధుని దేవాలయముని యెఱుంగుము.

వసం—(చేతులు జోడించి) హరహర మహాదేవ శంభో!

మన్మ—ఆహా! మన మీపుర వైభవంబును దిలకించుచు ప్రస్తుత కార్యమును మఱచితిమి. మనకంటె ముందుగనే మహేంద్రుఁడు తనసఖుడగు పుష్పదంతునితో ప్రచ్ఛన్న వేషమున నీపురమును బ్రవేశించి, మహానంద చిత్తమును బరీక్షింపఁ బ్రయత్నించుచున్నాడు. కావునఁ దదనుకూలముగా నేను మహానంద చిత్తమును గలఁచవలయును కదా!

వసం—దేవా! ఇట్టికార్యములన్నియు నమరేంద్రుఁడు నీపై నెట్టుచుండును. నీవును సన్మతించుచుందువు. మనకు వచ్చువాటిల్లునని యైనను నీవుతలంపవు. ఈవిషయమున నీవు కృతకృత్యుఁడవు కాలేవని నాకు శంక కలుగుచున్నది.

మన్మ—(తెరలో ధ్వని విని) ఉండుము. ఏదియో కరకంకణధ్వని వినవచ్చుచున్నది. (పరికించి) ఎవ్వరో యిరువురు నారీమణులు స్నానార్థమై వచ్చుచున్నారు.

(తెరలో)

అమ్మా! మహానందా! ఇటు. ఇటు.

మన్మ—వసంతా! అడఁబోయిన తీర్థము యెదురయ్యె ననునట్లు ఆవన్నె నది మహానందయే మనము వారికిఁ గనఁబడకుండ నాప్రక్క నుందము. రమ్ము. [చాటున కేగుదురు]

[మహానందయు-సుమతియుఁ బ్రవేశించుచున్నారు.]

మహా—సుమతీ! మనము శీఘ్రముగ నీగంగయందు స్నానముఁ జేసి, యీ వనమున బుష్పములఁ గోసికొని, యాలయంబును బ్రవేశించి విశ్వనాథునిఁ బూజింతము.

వసం—భళిరా! ఈ యువతీమణి సౌందర్యము కన్నులకు మిఱుమిట్లు గొలుపుచున్నది. [మన్మథునిఁ జూచి] కాముదేవా!

సీ. దేవదానవులు వా ♦ ర్ధి మథించునప్పుడు
తనరారినట్టి మో ♦ హిని యనంగ
భారతి నాథుండు ♦ ప్రౌఢిఁజూపఁగ రచియించి
బొలుపొందు జాళువా ♦ బొమ్మయనఁగ
వలయిత పరివార ♦ జలదాంతరంబునఁ
దీపించు క్రొమ్మించు ♦ తీవయనఁగ
సమశరుండను పేరు ♦ సార్థకముగ నీవు
ధరియించు నాఅవ ♦ శరమనంగ

తే. గీ. రాజిలుచు నుండెఁ గంటివా ♦ రమణి నిపుడు
సుందరదనకు సీడైన ♦ సుందరాంగి
గాంచియుంటిమొ, ముసు త్రిలో ♦ కములయందు
కన్నులున్నందుకు ఫలంబు ♦ గంటి మహహా.

మన్మ—వసంతా! నేనును నదియే యాలోచించుచున్నాను. ఈమె సౌందర్యము నన్ను చేష్టారహితునిగాఁ జేసినది. వర్ణించుటకు పదములు లేవు.

మ. విమలేందీవర పత్రనేత్రలను ము ♦ న్వీక్షింపమో! తత్ప్రకా
రములెల్లన్ గమనింపమో భళిర యే ♦ రమ్యాంగి యందైన, నీ

కనునీ యౌజ్వల్య రూపవిభ్రమ కళల్ ♦ గన్నార వీక్షించి యుం
టిమి! నేనొంగన మాసరైన దపమున్ ♦ వెపడి వెంటాడఁడే.

వసం—దేవా! ఈమహానంద నవీనసృష్టిలోనిదిగాఁ దోఁచుచున్నది. పురుషులయందు నీవెంత సౌందర్యవంతుఁడవో, స్త్రీమండల మందీమె నట్లు పరిగణింపవచ్చును అదియుంగాక, యీమె ముఖారవిందమండలము బాగుగఁ బరిశీలింపుము. వారాంగన కుండు విలాసముగాని లక్షణముగాని కన్పట్టకుండుటయేగాక, దేవతాస్వరూపము బొడగట్టుచున్నది.

మన్మ—మిత్రమా! నామనస్సట్లే తోఁచుచున్నది. అయినను నాప్రయత్న మేలమానవలయును? ఈమె స్నానమాచరించి వనంబునకు భగవదారాధనకు బుష్పముల సంగ్రహించుటకుఁ బోవును. నేనందు వేచియుండి మదీయపుష్పశరములచే నీమె హృదయమును గలంచెదగాక. రమ్ము. [నిష్క్రమించును.]

మహా—[గంగంజూపుచు]

శా. రంగద్రాజముఖీమణీ! యిది నదీ ♦ రత్నంబు మందాకినీ
గంగా భోగవతీ సమాఖ్యలన్ద్రిలో ♦ కవ్యాప్తిం గాంచి, మేల్
పొంగారంగ నశేషభక్తజనులన్ ♦ బూతంబుగావించు నీ
గంగావాహిని గాంచినావె? త్రిజగ ♦ త్కల్యాణ సంపత్కరిన్.

[చేతులు జోడించి గంగ నుద్దేశించి] బ్రహ్మహత్యాదిదుర్భరమహాఘ విభంగా! హరిజటాజూటకూటాగ్రరంగా! సకలామరమునిజన స్తుతసుప్రసంగా! సంతతకరుణామయాంతరంగా! దివిజగంగా!

చ. ఒకపరి భక్తినీజలము ♦ లూరక తాకినయంతనే సమ
స్తకలుషరాశిఁబాపి శుభ ♦ సంపదఁగూర్చెదుచోఁ బ్రయత్నపూ
ర్వకముగ నిత్యమున్ మునుఁగు ♦ వారికశేషమహాఘసంతతిన్
బ్రకటితకీర్తిఁ బాపి; కృప ♦ రాజిలముక్తిని గూర్చకుందువే.

సుమ— [తనలో] ఈయతివ భక్తి నానాటికభివృద్ధియై పరిణమించుచున్నది. ఈమె చిత్తమును గదిపెట్టుచుండుమనియు, నిరంతరము సుబోధ గావించుచుండుమనియు నారదుండు నాకుఁజెప్పి నాచేత నిట్టివేషము వేయించి యీమెకడకుఁ బంపినాడు. తాను సుమంతుఁడను పేరుతో మహేంద్రునికడ సేవకుఁడైనాడు. అజన్మభక్తురాలగు నీమహానందకు నాబోధలోఁ బనియేలేక యున్నది. ప్రస్తుతమీమె విధముఁజూడ మహేంద్రుఁడీమె శీలమునకు భంగము గలిగింపఁ జాలఁడని తోఁచుచున్నది. నారదుఁడీమె విషయమై చెప్పినపలుకులు మిథ్యగాఁ జేసి, యీమెను భంగము జేయవలయుననికదా యిందునిని పట్టుకల. కానిమ్ము. ఏమగునో చూచెదను. [ప్రకాశముగా] అమ్మా! మహానందా! మనము సత్వరముగ స్నానముఁజేసి, వనంబున బుష్పంబులఁ గోసికొని యాలయంబునఁ బ్రవేశింతము రమ్ము.

మహా— ఇదిగో వచ్చుచున్నాను. [ఇరువురును నిష్క్రమింతురు]

నారదుఁడు— [ప్రవేశించి తనలో] నేను చెప్పినచొప్పునఁ దుంబురుఁడు మహానందకడఁ జేరినాడు. అతఁడు తాను జేయవలసిన కార్యమునందు బ్రమత్తతతోడనే యుండును. మహేంద్రుఁడు నారహస్యము గనుఁగొనఁ జాలఁడు. నన్ను నిజమైన సేవకుని వలెనే భావించినాడు. ఈకార్యమునందు సునాశీరుఁడు మన్మథుని సహాయముగూడఁ గోరినాడు. అనంగుని తూపులు, శివభక్తురాలగు మహానందను జంచలితస్వాంతగాఁ జేయ జాలవు. ఇట్టియుద్యమము బూనిన యహల్యాజారునకు సంపూర్తిగఁ బరాభవము కావలయును. [ఇంచుక యూరకుండి ఎదుటఁ జూచి] అదిగో! మహానంద స్నానమాచరించి పుష్పములతో దేవాలయ ప్రవేశమొనర్చుచున్నది. (ఇంచుక యూరకుండి)

నేనిక్కడ నుండరాదు. నీకు నాకు సేవ్య సంబంధమునుబట్టి మహేం
ద్రుండు నన్నుఁబిలువఁగలఁడు. [నిష్క్రమించును.]

(తెర లేచును.)

(విశ్వనాథుని దేవాలయము:-ప్రవేశము:-మహానంద-సుమతి:-)

మహా—[పరమేశ్వరు నుద్దేశించి]

సీ. పరమపావనియంచు ♦ బిరుదంబు గాంచిన
యమరవాహిని మస్త ♦ కమున నమర
నళిక భాగమునందు ♦ నంఘు కుంకుమ బొట్టు
గతినున్న మూడవ ♦ కన్ను మెఱయ
వజ్రపంజర నిభ ♦ వక్షస్థల మున
రమణీయ సర్ప హా ♦ రంబులలర
పగడంపు కాంతికి ♦ వంకఁ బెట్టఁగఁజాలు
నరుణ జటాస ము ♦ త్కరము దనర

తే. గీ. పార్వతీ సమేతుండవై ♦ భక్తగతిని
భవ్యకృపఁబూని రక్షింప ♦ వారణాసి
వెలసినట్టి లోకేశునికిఁ ♦ గొలుతుమయ్య
దాసజన హృద్విలాస కై ♦ లాసవాస.

సుమ—[చేతులు జోడించి] మహాదేవా! మృగేంద్రుండు మత్త గజంబులను, మారుతుండ భ్రాళిని, పక్షీంద్రుండు సర్పరాజిని, నగ్ని శలభంబులను, మార్తాండుఁడంధకారమును హరియించు చందమున భవదీయ దివ్యపాదారవింద భజనము సకల పాపంబుల హరించును. హే! విశ్వనాథా! భవదీయాలయ పురోభాగ ధ్వజస్తంభమందుంను ఘంటానాదమువిన్న మానవుఁడంత్యకాలమున, శమనలులాయకింకర విరాజిత మహా భయంకర ఘంటార్భటి నాలింపఁడు.

మహా—సుమతీ! అపుష్పములిటు దెమ్ము. పరమేశ్వరుని పదసన్నిధి నుంచెద. (పుష్పములందుకొని విశ్వనాథుని పాదముల ముందుబెట్టి)

చ. మనమున సత్ప్రసంగినుచు ♦ మామక మానసమత్త షట్పదం
బును ననయుంబు నీపద ♦ ఫుల్లసరోజ మరంద పానప
త్తనమున గ్రాలజేయుమని ♦ ప్రార్థనజేతు హిమాచలాత్మజా
ఘనధన పశ్యతోహరణ ♦ కల్మషశోషణ! భక్తపోషణా.

(సుమతిని జూచి) చెలీ! పరమేశ్వరారాధనమైనది. ఇక గృహంబునకుం బోవుదమా?

(తెరలో)

చ. నిలు నిలు పోకు పోకు హరి ♦ నీలనిభాలకజాల! నీదు ని
శ్చల పరమేశభక్తియును ♦ సచ్చరితంబును, యోగశక్తి, ప్రా
పిలు తుని ముందుగాగునని ♦ జేలతనంబున నెంచెదేమొ, నీ
వలెనె చెలంగి యొందఱో త ♦ పస్వులు నాకును లొంగియుండరే.

(అనుపద్యము.ను జదువుచు)

మన్మథుడు—(ప్రవేశించి తెరలో) మదీయ పుష్పాస్త్రము లీమెపై బ్రయోగించి చూచెదంగాక! (ప్రయోగించి) నా శరంబు [illegible] పనిజేయునని తోచదు. (మహానందను [illegible]) ఈమె [illegible] శరప్రయోగము జేయుచున్న నాదు దేహమున నదియొక [illegible]మైన తాపముదయించుచున్నది. తాపమే కాదు. [illegible] నన్నావరించినట్లున్నది. నిలువలేక యున్నాను. (మరల [illegible]ంచి) ఆహా! మహానంద దివ్యస్వరూపము మహా [illegible] వంతముగ నున్నది. ఈమె సామాన్య మానవ [illegible] [illegible]గవతి. పరంజ్యోతి. [illegible] [illegible] ప్రయత్నము [illegible] యోగ్య[illegible] [illegible]

బోయెద. మహేంద్రుఁడు పడఁదలఁచిన పాట్లు బడుగాక! నాకేల ? [నిష్క్రమించును.

సుమ—అమ్మా! గృహమున కరుగుదము రమ్ము.

[నిష్క్రమింతురు.]

రంగము.— [మహేంద్రుఁడు-పుష్పదంతుఁడు-మతిమంతుఁడు ప్రవేశింతురు]

మహేం—(తనలో) ఆహా! ఈ పురంబున నెక్కడఁ జూచినను ప్రతివారును మహానందయొక్క సౌందర్యమును గూర్చియు, భక్తినిఁ గూర్చియుఁ జెప్పుకొనువారే. మన్మథుఁడంతివాడు తన పుష్పశరముల నక్కాంతను జంచలిత స్వాంతగాఁ జేయఁజాలక కాబోలు తన నెలవునకు మరలిపోయినాడు. ఇక నా ప్రయత్నమెట్లుపరిణమించునో! (ఆలోచించి) ఇంతమాత్రముచేత నేన ధైర్యమందరాదు. మహానంద రూపలావణ్యాతిశయంబులు విన్నదాదిగ నాహృదయము పరిపరివిధములఁ బరుగులెత్తుచు, నా హేమకరవదన సంయోగమున కెట్టి దుష్కార్యమయినను జేయుటకుఁ బ్రేరేపించుచున్నది.

పుష్ప—మిత్రమా! ఏదియో దీర్ఘాలోచనము సేయుచుంటివే!

మహే—ఇతరాలోచన మేమియున్నది? ఎప్పుడును మహానందను గూర్చియే.

పుష్ప—

తే. గీ. పరమనిష్ఠఁబూని గిరిజా ♦ ప్రాణవిభుని
మదిని నిల్పి ప్రపంచమే ♦ మఱచి యోగి
నీవ్రతంబును బూనిన ♦ నెలత కొఱకు
యత్నమిఁక నేల గావింతు ♦ వమల చరిత.

మహే—తత్ప్రయత్నమునకు మనము ప్రారంభించక పూర్వమే నిరాశఁ జెందుటయెట్లు? మహానంద మానవసృష్టిలోనిది కాదా!

సామాన్యముగ నారీలోకమునకుండు లక్షణము లామెయొద్ద లేవా ! ఆభక్తి, ఆనిష్ఠ, ఆవైరాగ్యము, మొదలగునవి యన్నియు, కుబేర సదృశుఁడగు ధనవంతుఁడును, మన్మథ సమానుఁడగు సుందరుండును, రసజ్ఞుఁడును, నగు పురుషునిఁ జూచినచో నుండునని తలంచుచుంటివా ?

మతి—మీరు నిజము జెప్పితిరి.

మహేం—ముందునాకు మహానంద మందిర ప్రవేశమునకు మార్గము దొరకెనేని యనంతర విధానము నేనే యోచించెదను.

మతి—ఇక్కార్యమునందు నన్ను నియోగింపుఁడు. నేనరిగి యామెతో మీరాకఁ గూర్చి చెప్పెదను.

మహేం—వలదు. వలదు. అది కార్యభంగము.

(మధుకరుఁడు- ప్రవేశించును.)

మధు—(తనలో) సహజసౌందర్యవతులగు నిరువురు సోదరీమణులింటనున్నారు. ఏమిప్రయోజనము ! మహానంద ప్రపంచ సుఖములక్కర లేదని పరమేశ్వ రారాధనమందు మగ్నయై యున్నది. ఇఁక దానివలన మాకేయాశయు లేదు. ఇక సదానంద విషయము సందేహాస్పదముగ నున్నది. దీనికిగూడ మహానంద గుణమే యలవడుచున్నది. ఈమెకూడ నెట్టివారు వచ్చినను నిరాకరించుచున్నది. ఇంతయేల ! మహానందయొద్ద పరిచారికగాఁ జేరిన సుమతి యెంతటిదైనది ! తిన్నగ పలుకనే పలుకదు. దానికిగూడ భక్తియే. (ఇంచుక యూరకుండి) ఇచ్చట నెవ్వరో రత్నముల వర్తకులు దిగినారఁట. ఇట్టివారి నెట్లయిన మాయఁజేసి, సదానందకడకుఁ గొనిపోవుదునేని కావలసినంత ధనము. (ఎదుట జూచి) అరుగో ! వారేయై యుందురు. (ఇంచుక నడచి సమీపించి) మీరెవరో వర్తకుల వలె నున్నారే ?

మహేం—వర్తకులమని మా వేషమె తెలుపుచున్నదికదా!

మధు—ఏమివర్తకము!

మహేం—రత్నములు. ముత్యములు. మీరెవరు? మీ నివాస మీపురమేనా?

మధు—(తనలో) నేననుకొన్నది పరిణమించినదియే. (ప్రకాశముగా) మా నివాసమిదియే.

మహేం—కులము.

మధు—యేకులమైననేమి?

మతి—కులము దాచుకొనుచుంటివేమి?

మధు—దాపఱిక మేమున్నది? వేశ్యకులము.

మహేం—(తనలో) ఓహో! ఈతఁడు నా కార్యమునకక్కఱపడవచ్చునేమో (ప్రకాశముగా) నిలుచుంటివేమి! ఇటఁ గూర్చుండుము.

మధు—(కూర్చుండును.)

మహేం—నీనామము.

మధు—మధుకరుఁడు.

మతి—మధుకరా! నీకుఁ దండ్రియున్నాఁడా?

మధు—నన్ను గేలిసేయుట కిట్లడుగుచుంటిరావేమి? భోగినీకులజుఁడ నని చెప్పియుండలేదా?

మతి—మఱచితిని. ఆగ్రహింపకుము.

పుష్ప—ఈపురంబునఁ గల వేశ్యావాటులం గూర్చిన విషయము లన్నియు నీకు సంపూర్తిగఁ దెలియునని యె తలంచెదను.

మధు—ఆకులంబునఁ బుట్టినవాఁడ నగుటం జేసి తెలియక యుండునా?

మహేం—(ముందునకు జరిగి) మధుకరా! మహానంద నెఱుంగుదువా?

మధు—మహానంద నాకు సోదరి యని గర్వముతోఁ బలుకుచున్నందున మన్నింపుఁడు.

మహేం—ఏమేమీ! మహానందక గ్రజుఁడవా?

మధు—అవును.

మహేం—జనస్త్రీహానికగ్రసరుని [illegible] [illegible]
పతనమును జూచి మాతృగుణముల [illegible]

మధు—(తనలో)! ఈతని [illegible] హృదయమును [illegible]
(ప్రకాశముగా) అది కష్టమనియే నా యూహ.

మహేం—ఎందుచేత.

మధు—కులటావృత్తి యందుఁ బ్రవేశింపక నిరంతరము శివుని
బూజించుచున్నది.

మతి—[illegible] [illegible] ! అట్టి సతీయములోఁ బనిలేదు. మా మహేంద్ర [illegible] [illegible] మహేంద్రుఁ [illegible] ఈతని దయనీవు సంపాదించితివని, నీవు కుబేరుండవగుదువు [illegible]

పుష్ప—నీవు మహానంద నీతనికి గూర్చితివని, నేను ముందుగ చెప్పుదును! నీ స్థితి యెట్లుండునో నీవ చూచెదవు గాక!

మహేం—మధుకరా! నీవు మహానందను [illegible] ప్రయత్నించినచో నా మిత్రుని హృదయమును [illegible] నావలన నుపకారమును బొందఁగలవు.

మధు—(తనలో) అమర లోకాధిపత్యము లభింపఁ జేసెదనన్నను మహానంద చిత్తము తిరుగదు. ఈ వర్తకుఁడు [illegible] యుణ్ణోగుచున్న ధనము దోచుచున్నది. [illegible] నా గృహంబునకు దోడ్కొనిపోయి [illegible] యందియు మహానందయొద్ద చెప్పుడు ధనము [illegible] [illegible] లేదు. [ప్రకాశముగా—
[illegible] అయ్యా! మహానంద నా సోదరి

నైయినను మీరాకఁ గూర్చి నిష్ఫలమైన నేను మిక్కిలి శ్రమపడ వలసి యుండును. అనంతరము మీయదృష్టముపై నిలిచి యుండును.

మహేం—నీ శ్రమకు ప్రతిఫలము లేకపోదు.

మను— దాసికేమి! మీవంటివారి ప్రాపు చాలయును. (మహేంద్రుని రాజు చిల్లియునను మిమ్ము నేను మహానందకడకుఁ దీసికొని పోవుదును.

మహేం—(పుష్పదంతునిఁ జూచి) పుష్పదంతా! ఈ మనుకరుత కొరకయమూల్యమగు నిత్యహారము నొసంగుము.

పుష్ప—మధుకరా! ఇటురమ్ము. [మనకిరువురతో నిష్క్రమించును.]

మహేం—(తనలో) మధుకరుని సహాయము వలన కొంత కార్యము చేయఁజాలయును.

(నిష్క్రమించును.)

మతి—[తనలో] ఈ మధుకరుఁడు మహానందను మహేంద్రునకుఁ గూర్చెదనని చెప్పినాఁడు. ఇది యెట్లయిన నిజమగునా? ఈతని యదృష్టమును గొనుటకే నాయము బ్రమయుచున్నాను. కానిమ్ము. ఈతని మాంయోపాయము లేయు, మహానందకొఱకై బంధారికా దేశమున నన్నెతుబునిపంన గ్రహించెదగాక.

[నిష్క్రమించును.]

రంగము:—[మహానంద మందిరము ముందు మతిమంతుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మతి—[తనలో] ఇంతవరకుఁ దిని బుద్ధిబలకేరాక యున్నవాఁడు. అంగన్నైనచో మహేం ద్రునిఁ దెక్కడికోయెవని యడుగగలడు. (వెనుకఁ జూచి) అదిగో! గుణబుద్ధియు.

గుణా—(ప్రవేశించి) నాయందా! నీప్రతాపము నిరీక్షించుచుంటిని కాబోలు!

మతి—వి శేషము లేమి? మహానంద విషయ మెట్లున్నది?

సుమ—సదానందకేమి ? పరమేశ్వరుని తప్ప నామెకు మఱి యొకటిలేదు. మహేంద్రుఁడు తన ప్రతిన నెఱవేర్చుకొనఁ జాలఁడు. నీవు సంశయింపఁబనిలేదు. నిన్నటిదినమునఁ గూడ నామె సోదరుఁడగు మధుకరుఁడును, దల్లియు వచ్చి యేదియో బోధ జేసినారు. ఆమె యాగ్రహించినదై తన మందిరమున కువారిని రావలదనియుఁ బరమేశ్వరునిఁ దప్ప నింక నన్యులను జూడననియుఁ జెప్పినది.

మతి—మధుకరుఁడు నేఁడు రత్నములవర్తకుని వేషమున నున్న మహేంద్రునికడ కరుదెంచి మహానందను గూర్చెదనని చెప్పి రత్నహారమొకటి గైకొనినాఁడు. ఈమాయయేమి ?

సుమ—ఇది యొక మాయతంత్రము. మహేంద్రుని సదానందకడకు దోడ్కొనివచ్చి మహానందయే యని చెప్పును.

మతి—సదానంద యందుల కంగీకరించునా ?

సుమ—లేదు లేదు. సదానందకూడ యిట్టి కార్యములకు సమ్మతించుటలేదు. మహానందభక్తిఁ జూచి తన చిత్తముకూడ భగవద్ధ్యానమునందే నిలుపుచున్నది. ఏమైనను మధుకరుఁడీ రాత్రి మహేంద్రుని నిటకుఁ దోడ్కొనివచ్చును. ఇది యెంతయును విచిత్రనాటకముగ బరిణమింపఁబడును. కాని, సదానందకూడ తన శీలమునకు భంగ మొదవింపదు.

మతి—రాత్రి మహేంద్రునితో నేను కూడ నరుదెంతునుకదా.

సుమ—నన్ను స్త్రీవేషము వేయించి నాటకమాడించుచున్నావు.

మతి—నీకెన్నటివలెను బలవంతము లేదుకదా !

సుమ—(నవ్వుచు) స్త్రీస్వభావము. అందులో నున్నది వేశ్యాస్వభావము.

మతి—నిన్ను గూడ నెవ్వరైనను కోరఁ బ్రయత్నించు మనోహరుఁడుగాని వసంతసేనగాని ప్రయత్నించుచుండిరాయేమి ? నీసౌందర్యము గూడ నెట్టివారినైనను నాకర్షించుచున్నది.


సుమ—ఈ దినుకిదా మనుకరుడు. వానికే నన్నుజూడ దుర్బుద్ధి పుట్టినది. నేను సుందర ప్రాణి [illegible] నన్ను బలవంత పెట్టి నాడు. బ్రహ్మ [illegible] [illegible] చేసితి. అంతట నేను మహానందునకు సంగతి చెప్పి " సుమతి, పిశాచి. నీయొద్దనుంచవలెనని చెప్పినాడు. ఆమె యుంపుల కంగీకరించునా ? సుమతి మహాత్మ్యమున సంపన్నురాలు. పాపాత్ముని నడిపెను.


మతి—నీవు మాత్రము జాగ్రత్తగా నుండుము. మహేంద్రుడు నాకై చూచుచుండును.

సుమ—నేనును బోవలయును.

[ఇద్దరు చెలికత్తెలు నిష్క్రమింతురు.]

ఇది తృతీయాంకము.





శ్రీ

మహానంద.

చతుర్థాంకము.

రంగము:—[సింహళనగరము:-సదానందయోగి యింటిగద్దె [illegible]]

సదా—(తనలో) అహా! మాయక్క యెంత ధన్యురాలు! దుష్కార్యాచరణమునకు నాతల్లియును, స్వగృహమును నా [illegible] నెంతబలవంతి [illegible] నను సహించి, కష్టసౌఖ్యములభరించి [illegible] కల్పించి మహాభక్తురాలైనది. అనుదినంబును మహానంద కడ కేగుచున్నచో నాచిత్తమునగూడ నిర్మలభక్తి యుద్భవించునని నాతల్లి యటకేగుట మానిపించినది. నేనవిధమున [illegible] బలవంతపెట్టుచుండినను నేను దుష్కార్యమును [illegible] దాటుకొనుచు వచ్చితిని. నేడు మాయమ్మకపుడు నన్ను బలవంతముజేసి, యిటకెవ్వరో రత్నముల వర్తకుని దీసికొని వచ్చె ననని చెప్పుటయేగాక, మహానందగారి [illegible] ననియె. అక్కటా! ఏమి! ఈ యకార్యము! [illegible] నంద పదమును గాంచ నిరంతరము మహేశ్వరారాధనమును సలుపుచున్న మహానందను జూచుచుండియు, నేనిట్టి పాపము

మఱి కార్యమనుష్ఠింతునా? (భగవంతు నుద్దేశించి) పర
మేశ్వరా! నా చిత్తము నన్యథావృత్తిఁ బోనీయక మా యత్నవశతే
నీ పదసేవ నొసంగి రక్షింపుము.

తే. నీ పదాంబుజ-ములయందు ♦ నిశ్చలమగు
భక్తి; సత్కార్యములయందు ♦ రక్తి; సుజన
సేవయందు నాసక్తి నా ♦ చిత్తమందు
నిలుచునట్లుగ జేయుమా ♦ నీలకంఠ.

(ఇం [illegible] పరికించి) ఇప్పుడు రత్నముల నర్తకుని మాయాప్రభావము [illegible] చెప్పనేమి సేయుదును! (ఆలోచించి) శీలభంగము [illegible] మాట్లాడి "సమ్మోహన గుళికా" ప్రయోగమున నాటనికి [illegible] జేసెదను. ఇక తాలసింపనేల? [illegible] యుంచెదంగాక! (నిష్క్రమించును).

(మహానందు [illegible] ముకుందుఁడు - ప్రవేశించును.)

ముకుం—ఇదియు రంగము.

మకు—([illegible]) ఇంక నా రసికుఁడు చెప్పిన వాక్యములు [illegible] చూచెద.

తే. గీ. సంతతము మహేశ్వర చింతనా ♦ సక్తయంట
పరమసాత్త్వికురాలంట ♦ భాగ్యములను
నాస పడదంట, ఎట్లగు ♦ మాలి జూడ
దంట! మహానంద ; చిత్రము ♦ నరసి నాడ.

[illegible] గుణములు [illegible]! [illegible] రహస్యంబు [illegible] మహానందను గూర్చి [illegible].

మహా—(ముకుందుని తో) అయ్యా! నేను మీతో మాట్లాడి [illegible] మిత్రము [illegible] నాశక్తి యంతయు [illegible].

లను గుఱించి శ్లాఘించితిని. మాయావ్రియు, నీవును నానా కారా
చెప్పఁగాఁ జెప్పఁగాఁ [illegible] దల [illegible]. [illegible]
నేను మనోరథసిద్ధిఁ గనుట మీ యదృష్టముగాని వేఱు కాదు.
కావున్న యో మహారాజులను గూడ [illegible] భావిం
చిన, యోగిన్నియు మీరాక కనుమోదించుట యేమి ?

మహేం—మధుకరా ! నీ సోదర ముఖార విందమును విలకించుటకు నా చిత్తము దత్తరమందుచున్నది.

మధు—ఆమెయును మిమ్ము [illegible] సందర్శింతు [illegible]. రండు,

(ఇరువురును నిష్క్రమింతురు.)

రంగము:—(గృహము ముంగిలి తిన్నెపై [illegible] (ప్రవేశము.)

[illegible]—(తనలో) మహేంద్రుఁడు [illegible] వచ్చుచున్నాఁడు. మధుకరుఁడు [illegible] తెచ్చినాఁడు. (సదానందుని నుద్దేశించి) సదానందా ! నీవును ధన్యురాలవే ! నీవు నీయక్క [illegible] యంత భర్తృగారాలవు గాకపోయినను [illegible] [illegible] భాగము గాకుండ, [illegible] జేసి యోడించుచున్నావు. పతివ్రతే ! పరమేశ్వరుఁడు నీయందుఁగూడ వసించుఁగాక ! (ప్రాంచుకి యూరకుండి) [illegible] హేంద్రుఁడు పదివీధులున్న ఈ సదానంద గృహమున కేగు చున్నాఁడు. నా నాటికి [illegible] [illegible] చున్నాఁడు. అతఁడు సదా నంద గృహమునకే పోవుచుటిని తలంచుచున్నాఁడు. కాని జనులు [illegible]. [illegible] [illegible] [illegible] నాతఁడు [illegible] [illegible] [illegible] నెప్పుటికి [illegible] [illegible] చున్నాఁడు. ఇదియే యాతఁడుచేయుచున్న [illegible]. [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] ప్రకటించి యాతనిచే నొక పదిరెండు నాటకమాడిం

చెవరాక! మహానంద సహాయకీన్తాన నరకముం గూలుచుండు [illegible] (నిష్క్రమించి) [illegible]
పద. (సంచరింతురు.)

మహాం—(ప్రవేశించి) అక్కటా! ఈనిద్రాభంగ మెంతో వేధించుచున్నది. పదిదినములనుండి ఈ మహానంద కడకగుదెంచు మొదలిడి ఒక్కనాఁడైన సౌఖ్యమెఱుఁగ. మందిర ప్రవేశమొనర్చిన క్షణకాలమునకే నిద్రదేవత యావహించుటయు నీసమయమున మెలకువ వచ్చుటయు గలుగుచున్నది. శరీరదార్ఢ్యమూ నానాటికి సన్నగిల్లుచున్నది. ఇందులకుఁ గారణ మూహింపఁజాల.

మ. మునిచంద్రుఁ డాడటు చెప్పగా వినుచు స ♦ మ్మోదంబునుం బొందకే
వనజాతేక్షణ వేశ్యకామినిని స ♦ త్ప్రేంబుగా బద్ధిఁగొను నం
చును వ్యాకుచ్ఛి యిటేలవచ్చితిని; సం ♦ శుద్ధాత్మీయాటక్ ధనాం
గన పొందఁ దగ నన్నేలనిఁ దూరఁ ♦ గావించెనే మూకనా.

అక్కడ నేదియో మహిమ యుండవచ్చును. కాకున్నచో నేను మేల్కొనునప్పటికి శయ్యాతలము నాదైనుండుట యేమి. (ఎదుటఁ జూచుచు) మతిమంతుఁడింకను మేల్కొనలేదు. (సమీపించి) మతిమంతా! మతిమంతా!

మతి—(కన్నులు నలుపుకొనుచు లేచి) స్వామీ! ఇంతలోనె తెల్లవాఱినదా? రాత్రియంతయు నిద్దురలేదు. ఇప్పుడే కునుకు పట్టినది. మీరువచ్చిరి.

మహాం—నీవెప్పుడును నిద్రలేదనియే పలుకుచుందువు.

మతి—మీరు భాగ్యవంతులు. మందిరములలో హంసతూలికా పాన్పునఁ బవ్వళించుచుందురు. అందుచేత శయ్యఁజూచు నప్పటికే నిద్రవచ్చును.

మహాం—(తనలో) ఈతఁడు నాయునికి గ్రహించెనా యేమి? ఇట్టు

పలుకుచున్నాడు. [ప్రకాశముగా] మతిమంతా! నాకున్నసనిదియేమి శ్రమము మావటివారి కన్నియుఁ జిన్నె.

మతి—అయ్యా! మీ మొగము నేఁడు మిగుల విన్నఁబోయినది. కేవలము కాదు. మహానంద గృహమున నడుగు వెట్టినది మొదలు మీరు దిక్భ్రాంతియున్నారు. కారణము నెఱుఁగవచ్చునా? సఖులెవ్వరును నీకొరకు రథులకు చెందుటలేదని నా యభిప్రాయము. ఈ సేవకుని యొద్ద మీరు దాచవలదు.

మహేం—మతిమంతా! అది యేమి చిత్రమో గాని నేఁ డీగృహంబున నడుగువెట్టిన క్షణముననే నిద్రాదేవత యావహించుచున్నది. తెల్లవాఱునప్పటికి, నేను క్రింద శయ్యాతలము నాపైన నుండుటయు సంభవించుచున్నది.

మతి—సరిసరి. ఈ విచిత్రము మీకుఁగూడఁ గానిపించినదా! నేనిక్కడ తెల్లవాఱి లేచునప్పటికి, నాపైన నడుగు నడుగు క్రింద నేనును నుండుట తటస్థించుచున్నది. నే నవరితోఁ జెప్పుకొనఁగలను? ఈ యింటి సేవించుటా మహాశక్తి యున్నది. అది యట్లుండ, మధుకరుఁడు మమ్ము వంచించెనని నాయనుమానము. అనుమానమే కాదు. నిశ్చయముగఁ జెప్పఁగలను.

మహేం—అదియేమి?

మతి—

తే. గీ. అలమహానందనే కూర్తు ♦ నని మముఁ దెలిపి
ధనముపైనున్న నాశచే ♦ త మధుకరుఁడు
దాని భగిని సదానందఁ ♦ దార్చినాఁడు
మర్మము గ్రహింపరైతిరి ♦ మానసమున.

మహేం—ఏమేమీ! మతిమంతా! నీమాటలు నిజమేనా?

మతి—సందియము లేదు. మీరు చూచినది మహానంద చెల్లెలు సదానంద.

మహేం:—ఈరహస్యము నీవెట్లు గ్రహించితివి ?

మలి—మహానంద యొద్దనున్న పరిచారికవలన ?

మహేం:—హా ! ఎంత మోసము !

మధుకరుఁడు—[ప్రవేశించి-మహేంద్రునిఁ జూచి]

ఉ. ఎక్కడ నేర్చినావు ? తగు ♦ నే యిటు సల్పఁగ ద్రోహచింత చే
టక్కరివై, గృహంబును ద ♦ టాలున వీడి తెవెప్పకుండ, మా
చక్కని బొమ్మఁగూడి కదు ♦ సన్నుతి సల్పకయుం ట ధర్మమే
నిక్క మిది గాక యిమ్మికన ♦ నీగ్వర ! మాకిక నెచ్చు ద్రవ్యము.నం.

నేటికి మూడు దినములనుండియు నీవు మాకు ధనమొసఁగుచుండుట లేదు. ధనవంతుఁడవనియు, ధర్మపరుఁడవనియు, దలఁచి, యుండగా నిద్దుర లేది మాతోఁ జెప్పకుండఁగనే పోవుచుంటివా ?

మహేం—కోపముతో] నీవు చేసినతంత్రము నేను గ్రహించితిని. ఇంకను నీకు ధనము కావలయునా ?

మధు—అనవసరమగు మాటలతోఁ బ్రయోజనము లేదు. మాకు మాకు ధనమీయవలయును. ఆపైన నడుగు గదపవలయును.

మలి—[సహాస్యముగా మహేంద్రునితో] ఇప్పుడు మీరీతనితో వాగ్వాదమునకుఁ గడఁగరాదు. నలువురును నవ్వెదరు. మీ త తెనికి నీయఁదలఁచిన సొమ్ము నిచ్చివేయుఁడు. అనంతరవిధాన మాలోచింతము.

మహేం—మధుకరా ! మావిడిదికి రమ్ము.

[అందఱు నిష్క్రమింతురు.]

[రంగము:—మహేంద్రుఁడు-ప్రవేశము.]

మధు—[తనలో]

తే. గీ. అలమునీంద్రుని పలుకుల ♦ ననుసరించి
జ్ఞాన గుణసంపదఁ బరీక్ష ♦ సలుపఁదలఁచి

వచ్చియీఁకిటి సంచరింపఁ ♦ బడితినకట
యిఁక మహానందుఁ జూచుట ♦ కేది తెఱవు.

అమరవిభుండనైన నేను వంచింపఁ జేసినందులకు మిగుల చింతగనున్నది. పోనిమ్ము. ఇంతటితో నాలోని మాఱ పాతకి ప్రోత్సహించిన్న చిత్తము సమ్మతింపక యున్నది. సదానంద సౌందర్యమే నాకద్భుతము గొల్పినది. మహానంద యెంతటి సౌందర్యరాశియో కదా! నారదుండు మహానందను గూర్చి చెప్పిన పలుకులు సత్యము. మహానంద సత్యము పరీక్ష సేయఁ దలంపునకేమి కాని, యద్వానికిని లోకమున సౌందర్యము కన్నులార వీక్షింపక పోయినను, దన్నామము స్మరించినంతనే శరీరమునఁ బులకలు పొడముచున్నవి. ఎట్టి శ్రమలకైనను నోర్చి మహానందం గూడుమని కాముఁడు ప్రేరేపించుచున్నాఁడు.

శా. పంకేజాననఁ గూడ నేని యిపుడే ♦ బాహాబలప్రౌఢి నీ
పొంకంబార్చెదనంచు బాణాసనముతోఁ ♦ బొంచుండియున్నాఁడు ని
శ్శంకన్ మన్మథుడల్లదే, యికను న ♦ బ్జాక్షిన్ మహానంద నా
తంకంబేమియు లేక చూచుటకు నే ♦ దారిన్ బ్రయోగించెదన్.

[మన్మథుని నుద్దేశించి] కామదేవా! మహానంద విషయమై నా చిత్తమున భ్రమఁబుట్టించితివి. నేనాలోచించిన కార్యమున నిన్నుఁ గూడ సహాయము సేయుమని వేడితిని. నాకు సిద్ధసంపూర్తిగ దోఁచెడి. మహాభక్తి జ్ఞానవైరాగ్యచిత్తయై యున్న యామెను గలఁపక, నాపై నీరీతి బుష్పశరప్రయోగము సేయుట తగునా?

శా. కారుణ్యంబను మాటలేక కడు దు ♦ ర్గర్వంబుచే హెచ్చి, యా
నారీలోక శిఖామణింగనఁగ నా ♦ నందంబుఁ గల్పించి, నీ
సారాస్త్రంబుల నేకముల్ పఱపి, నా ♦ స్వాంతంబునందిట్లు దు
ర్వారంబైన వ్యథాకులత్వమున గా ♦ ర్పంజెల్లునే మన్మథా.

నీకు స్వపక్షవర్తులను నభిమానమావంతయు లేదు. భువనత్రయా

స్వజనపక్షపాతియయిన యగ్రజునే యుక్తిగాఁ గ్రుచ్చిన పాండవాప్త
పారణ వ్యాపార మొగ్గించుతువా? [ఆకాశమువంకఁ జూచి]

సీ. క్షీరపాథోరాశి ♦ గారాబుకొమరుండు
శ్రీదేవికిని నుంగు ♦ సోదరుండు
నఖిలలోకావనుం ♦ డౌ హరికి మఱంది
హరనిజూటాగ్ర ♦ రత్నాభరణము
కమలబాంధవునకును ♦ గడుగూర్చు మేనమా
ను సరోజహితునకు ♦ మహిత సఖుఁడు
తారాసతీ మనో ♦ హరుండు, దక్షప్ర
జాధినేతకుఁ గూర్మి ♦ యల్లుఁడు ; నఖిల
తే. గీ. శిష్టజన మనోల్లాసి ; రా ♦ జీవలాంఛ
నుండు ; సతతకువలయ ప్రి ♦ యుండు, రాజ
శబ్దమునఁ బ్రాలువాఁడు, న ♦ క్షత్రగణ ఘు
డట్టి హిమకరుండుదయించె ♦ నదిగో చనల.

ఈపూర్ణచంద్రోదయము నాయతను తాపమును మఱియు నతిహెచ్చుఁ జేయుచున్నది. (చంద్రుని నుద్దేశించి) చంద్రా ! నీవు శీతాంశుండ వనియుఁ జల్లదనమిచ్చెదవనియు జనులు పలుకుదురుగాని నిజమారసిన నీయొద్ద జల్లదనమను మాటయే కానరాదు. నీవు క్షీరసాగరంబున బడ బానలముతో మ్రగ్గి మ్రగ్గి, పిదప కాలకూటంబులతో బయలు వెడలితివి. ముక్కంటి సికయందుఁ బ్రవేశించితివి. అట్టి నీకుఁ జల్లదన ముండునా ? (ఇంచుక యూరకుండి) అబ్బా ! నే నేమనుచుంటినో నాకే తెలియక యున్నది.

పుష్పదంతుఁడు—(ప్రవేశించి) మిత్రమా మహేంద్రా ! మనము దేవలోకమునుండి బయలుదేరినవేళ మంచిదికాదు. నామాట యిప్పటికి విని మన నెలవునకు మరలుదము రమ్ము.

మహేం—పుష్పదంతా ! మొదటనే నేనిట్టి యుద్యమమున దిగకుం

నుండవలసినది. మహానందనుగూర్చి నారదుఁడు చెప్పిన వాక్యములు నాచిత్తమును గలంచి వేసినవి. ఎట్లయినను మహానంద చిత్తమును బరీక్షింపవలయునని పట్టుదలఁ బూనితిని. దానికిఁ దోడిచ్చట కరుదెంచిన తరువాతఁ గూడ ప్రతినోట, మహానంద సౌందర్యభక్తిజ్ఞాన వైరాగ్యములఁ గూర్చి వినియున్నవాఁడ. మధుకరుని వలన ప్రతిన నెరవేరుననియే సంతసించితిని గాని యిట్లు వంచింపఁబడుదునని తలంపలేదు. గతించినదానికి వగవనేల ? నేనెట్లయిన మహానందను జూడవలయు. తత్సద్గుణము బరీక్షింపవలయు. వృథగా మనలోకంబునకు మరలి వచ్చితినేని నారదుండు పరిహాసించును. అసురలోక సార్వభౌముఁడనైన, నేనొక్క మానవవారవిలాసినీమణిని గూర్చి చేసిన ప్రతిజ్ఞ దీర్చుకొనలేక పోవుదునా ?

పుష్ప—నెమ్మదిగా మాట్లాడుము. మతిమంతుఁడు విన్నచో మన రహస్యము బయలుపడును.

మహేం—మతిమంతుఁ డిక్కడ లేఁడు.

పుష్ప—ఎక్కడి కరిగినాఁడు ?

మహేం—మహానందయొద్ద తానెఱిఁగిన పరిచారిక యున్నదఁట. దానితోఁజెప్పి, నాకు మహానందను జూపించు ప్రయత్నము సేయుదునని వచించినాఁడు. తత్ప్రయత్నమునకై యాతఁడేఁగిన వాఁడు.

పుష్ప—(ఎదుటఁ జూచి) అనుకొన్నంతలోనె వచ్చుచున్నాఁడు.

మతిమంతుఁడు—(ప్రవేశించును.)

మహేం—మతిమంతా ! నీవరిగిన కార్యమేమైనది ?

మతి—నేఁదలంచిన కార్యమన్యథా జరుగదు కాని, మీరా మహానందతో నితర విషయమగు సంభాషణమేమియు సేయరాదు.

నవలావణ్యవతియు, నపరదుర్గయు, భక్తిజ్ఞానవైరాగ్యపేటియు నగు నామెనుచూచి వెంటనేరావలయును. స్వామీ! అనప సరమైన గొడవఁ బెట్టుకొంటిరేని మన మానప్రాణములు దక్కవు. ఇందుకు మీరంగీకరించితిరేని, రేపు మిమ్మాటకుఁ దీసికొని పోయెదను.

మహా—(తనలో) ముందామెను జూచుటకుఁ బ్రవేశము కలిగెనేని, యీపైసంగతి నాలోచించెదను. ఆమె యెంతటి ధృఢభక్తురాలైననేమి ? నిర్మలచిత్తయైననేమి ?

తే. గీ. మృదుమధుర వాక్యములచేత ♦ శీలిచేత
మోహన స్వరూపముచేత ♦ మోహామెుదవు
కృత్యములచేత ; నవ్వార ♦ కీరవాణి
మదిఁ గలంచలేకుండునే ♦ మమతఁ గొలిపి.

(ప్రకాశముగా) మతిమంతా ! నీవట్లు చెప్పిన నట్లుచేయుదును. (కంచుక యూరకుండి) ఇఁక మనకు నిద్రకు వేళయైనది. రండు.

[నిష్క్రమింతురు.]

రంగము:—[మహానంద మందిరము:-ప్రవేశము-
మహానంద-సుమతి.

సుమ—అమ్మా! ప్రతిదినమును నడుగుదమని యనుకొని మఱచి పోవుచుందును. మనగృహంబున కనుదినమునువచ్చి శివపురాణము జదువుచుండు ప్రభాకరులవారి నివాసమీపురమేనా ?

మహా—అవును. వారు చాల ధనవంతులు. తొలుతనాకై మోహమంది, మాతల్లికిఁ గొంతద్రవ్యమిచ్చి, నాచే బ్రబోధితులై తనచిత్తమును దురుద్యోగమునుండి మరలించుకొని, సర్వదా భగవదారాధనయందుఁ దనజీవయాత్రఁ గడుపుచున్నాఁడు. నాచేఁ గట్టింపఁబడిన శివాలయమునకై చాల ధనంబొసంగి

నాను. (ఇంచుక యూరకుండి) నేను పురాణము చదువుటకు సదానంద రాలేదు. కారణమేమో తెలియునా ?

సుమ—తెలియదు.

మహా—మాతల్లియు, నగ్రజుండును నింకను నజ్ఞానమును విడువలేరు. సదానంద చిత్తముగూడ నావలెనే పరమేశ్వరాయత్తమై యుండుట యెఱింగియు వారు మాత్ర మన్యకార్యాసక్తమునకుఁ వానిని బ్రేరేపించుట మానలేదు.

సీ. గిరిజామనోహరు ♦ చరణసేవన సేయు
మది, యొనరించునే ♦ మనుజసేవ
సర్వేశు నుతియింప ♦ సంతసించెడు జిహ్వ
వర్ణించునే మాన ♦ వతతి నెప్డు
రజతాద్రివాసునిఁ ♦ బ్రణుతించు చేతులు
ప్రణుతించునే ఘోర ♦ పాపులకును
నీలకంఠునిఁ జూడ ♦ నిష్ఠఁబూనినవాఁడు
పోనెంతురే తుచ్ఛ ♦ భోగములకు

తే. గీ. జగము సకలంబు మాయగా ♦ స్వాంతమందు
నాసి ; ఘోరశత్రువుల నా ♦ ర్వురిజయించి
ముక్తిఁగాఁ జెంగ శివునిపై ♦ భక్తి నిలుపు
వారలాసింతురే నీచ ♦ భాగ్యములను.

(పదిరోః నుట యాలించి) సుమతీ ! ఎవరో ద్వారముకడను వచ్చినట్లున్నది. చూచిరమ్ము.

సుమతి—(నిష్క్రమించి వెంటనే ప్రవేశించి) అమ్మా! మతిమంతుఁడు నిన్ను దర్శింపఁ దలంచిన మహేంద్రగుప్తునిఁ దోడ్కొని వచ్చినాను.

మహా—రానిమ్ము. నేనిచ్చటనే యుందును. అతఁడా పరిదేశమున నుండును.

సుమతి—(నిష్క్రమించి వెంటనే మహానందుని గృహంబు బ్రవేశించుచు.)

మహా—(నలుదిక్కులం జూచుచు తనలో) ఈమందిరమున నెక్కడ జూచినను భగవత్సంబంధమగు చిత్రపటములే. మహానంద పరమభక్తురాలని యివియే చెప్పుచున్నవి. (ఇంచుక నడిచి మహానందను జూచి) ఆహా! ఏమిది! విద్యుల్లతవలెం బ్రకాశించుచున్నది. అపూర్వలావణ్యము మూర్తీభవించి చిత్రకారుల లేఖినికి నందనిదై యున్నది. కవులూహింపజాలని సౌందర్య విశేషము. నాకలోక చకోరలోచనాతీత విలాసము. చతురా ననుని నవీనసృష్టి యద్భుతముగ నున్నది. ఈయిందీవరలోచ నను, నింత సౌందర్యఖనిగ, నతులశృంగారపేటిగ, నవలా వణ్యామృత ప్రసారగ, నమూల్యమోహారత్న నిలయముగ, సృష్టించుటకు విరించి తగిన వస్తుసంతతిని సేకరించుట కెంత శ్రమనంది యుండునో కదా! నిశ్చయముగా నీ సకలలోక సీమంతినీజన చూడామణీ నిర్మాణమున నజుడు తన సంపూర్ణ కౌశల్యమును బ్రకటించినాడు. [ఇంచుకయూరకుండి బ్రహ్మ నుద్దేశించి] చతుర్ముఖా! కొన్ని కొన్ని సందర్భములయందు మాత్రము నిందకు బాలగుచున్నావు.

సీ. పసిడికిం దావిం గూ ♦ ర్పక, సేలలోనుండు
　　　　పిల్లిగడ్డలకుం గ ♦ ల్పించినావు,
　పనసపంటికిం బస ♦ దనరారగానీక
　　　　ముసిడిపండ్లకుం గడు ♦ నొసంగినావు
　ధర్మసంఘులకింత ♦ ద్రవ్యంబు నొసంగక
　　　　కూళలోభులకును ♦ గూర్చినావు
　చిలుకకు మారేండ్లు ♦ జీవంబుబోయక
　　　　పలుకాకిమూకకు ♦ నిలిపినావు.
　తే. గీ. అట్టులే! మహానందను ♦ నతులరూప
　　　　వతిగంజేసి, యుక్కాంత, నె ♦ వ్వరును బొంద

యుండ, వైరాగ్యభావంబుఁ ♦ గొలిపినావు
తెల్వి తెల్లవారెనె భార ♦ తీకళత్రి.

సుమ—[మహేంద్రునిఁ జూచి] అయ్యా! నిలబడితి రేమి? అదిగో! ఆపీఠమునఁ గూర్చుండుఁడు ఇదిగో! అనవరత శివారాధన తత్పరయగు మా మహానంద.

మహేం—(తనలో) ఈవిధుబింబాననతో నేమని భాషింతును! డెందమా! తొందరపడవలదు. కను మృదువుగ భాషించి కృతార్థవు గమ్ము. (ప్రకాశము) మహానందా! అపూర్వ లావణ్య తేజోవిరాజితవు భువనమోహన స్వరూపిణివి. నీభక్తి నిష్ఠలు నాకు బరమాద్భుతము గలిగించుచున్నవి. నిన్ను, జూచుటం జేసి నేను కృతార్థుఁడ నగుదునని తలంచుచున్నాను. (ఇంచుక యూరకుండి) సుహాసినీ! నీవు లేఁబ్రాయపు జిగురుబోఁడివి. సుకుమారశరీరవు. నీపరమనిష్ఠకు నాకాశ్చర్యము గలుగుచుండినను, దానితోఁబాటు విచారము గూడఁ గలుగుచున్నది. స్త్రీలయందు, అందు వేశ్యలందు నీవంటి విరాగి నెందుఁ జూచి యెఱుంగ.

మహా—అయ్యా! లేకేమి! మీరు వినలేదు కాఁబోలు!

శా. జారశ్రేణిని వేడ్కఁ బింగళ ధనా ♦ శాసూన్యచేష్టాకిన్
జేరందీసి, సుఖించి తుట్టతుదకున్ ♦ జింతించి చింతించి యా
దారిన్ ద్రోసి, యనేకభంగులను ♦ ప్రాణేశు సేవించి, దు
ర్వారం బైన యఘంబు బాసి ఘనకై ♦ వల్యంబుఁ జేఁ బట్టె.

మహేం—ఓహో! పింగళను గూర్చియా నీవు పలుకుచుంటివి. అది సరి. యౌవనంబున నక్కోర్కెలఁ దీర కావలసిన భాగ్యభోగంబుల ననుభవించి తుదకు వైరాగ్యచిత్తయైనది. నీవట్లు కావు.

సీ. యౌవనం బంతయు ♦ నజ్ఞలకుఁ గాచి
పన్నులభరించి ♦ పున్నజేసి

యుపరంజిని హసించు ♦ నట్టి శరీరంబు
శీతాతపములఁ గృ ♦ శింపఁజేసి
మహితసౌభాగ్య సం ♦ పదల ననుభవించు
ప్రాయంబు దలపక ♦ వానిరోసి
పదునాల్గు జగముల ♦ బడతులఁదెగనాడు
భవ్యరూపము గంగ ♦ పాలుఁజేసి

తే. గీ. కేవలము యోగిని కరణి ♦ నీవు శివుని
యందు మదిఁజేర్చియుండుట ♦ యర్హమగునె
యిట్టులుంటకు సౌందర్య ♦ హీనవా! కు
రూపివా! వచియింపు, మె ♦ ఱుంగుబోఁడి.

ఇట్టి స్థితియందు నుండఁదగదు. సౌందర్యమునందుగాని, విలాసలావణ్యములందుగాని, నీపాదాంగుష్ఠమునకైనఁ బోలని, నీ తోడి వేశ్యలెంతటి భాగ్యములతోఁ దులదూగుచుండిరో కంటివా? నేనట్లు వచించితినని నీ వాగ్రహింపకుము. నిశ్చయముగా నీవు కులవృత్తినిఁ బూనియుంటి వేని, నీయింట రథంబులను, సామజంబులను, తురంగములను, గట్టివేయక యుందువా? (ఇంచుక యూరకుండి) పల్లవాధరీ! కాదందువా?

మహా—ఆర్యా! ఐహికసౌఖ్యములపై రోసి, పరమేశ్వరచరణ సేవాసక్తచిత్తనగు నాశ్రవణములయం దిట్టి పలుకులు పడవేయకుఁడు. ఇటు వినుఁడు. అచంచలమగు భాగ్యమును గూర్చియావీరు పలుకుచుండిరి.

మ. తురగస్యందన మత్తసామజ భట ♦ స్తోమాది దివ్యాంబరా
భరణామూల్యసువస్తు సంచయముపై ♦ భ్రాంతుల్ తలంపన్ మహే
శ్వర పాదాంబుజ చింతనామృత మహా ♦ భాగ్యప్రభాశ్రీపరం
పరచే నొప్పెడుపుణ్యశాలికిఁ దృణ ♦ ప్రాయంబు కాదే భువిన్.

మహీం—(తనలో) ఈమె యిట్లు చెప్పుచున్నది. ఇఁక నేనేమని

చెప్పఁగలను. (ప్రకాశముగా) నారీమణీ! నీవు వచించినమాట నిశ్చయమే. కాని భగవదారాధనకుఁ దగిన సమయమున్నది. ప్రాయమున్నప్పుడు వలసిన భాగ్యభోగముల ననుభవించి. వృద్ధత్వమున భగవంతు నారాధించుట యుక్తము.

మహా—మీరు భగవద్విషయము తెలిసికొనిపోవుటచే నట్లు వచించు చుంటిరి. పరమేశ్వరచింతనమునకుఁ బ్రాయముతోఁ బనిలేదు. (ఇంచుక యూరకుండి) అయ్యా! ఇట్టి సార్థకములేని సంభాషణముతో నేల కాలహరణము గావించెదరు. పరమేశ్వరారాధనకు నాకు వేళయగుచున్నది.

మహేం—(తనలో) ఈతన్విమణి యొక్కింతయు భగవద్విషయమునకు వ్యతిరేకమైన మాటలకు స్థలమిచ్చుటలేదు. నాతలంపుఁ దెలిసినచో నేమని ప్రత్యుత్తరమిచ్చునో! (ప్రకాశముగా) మరాళగామినీ! ఆగ్రహింపకుము. నీ దయాదృష్టి వృష్టి నాకింత గురిపింపుము. (ఇంచుక యూరకుండి) ఇఁక దాచ నేల? ఈ మహేంద్ర గుప్తుఁడు తనభాగ్య సర్వస్వముతో నీకు వశుఁడగుటకు గాంక్షించుచున్నాడు-అనుగ్రహింపుము.

మహా—శివా-శివా! (ఇంచుక యూరకుండి) మహేంద్రగుప్తా! నన్నుగూర్చి, నాచిత్తశుద్ధినిగూర్చి, నాభక్తిజ్ఞానవైరాగ్యములను గూర్చి, నీవు వినియుండియు నిట్లేల ప్రశంసించెదవు-నాచిత్తము పరమేశ్వరా యత్తము జేసితిని. ఐహికసౌఖ్య భోగములకు లోనుగాను-నీవు సహృదయముతో నిటకరుదెంతువని తలంచి, వచ్చుట కంగీకరించితిని. జరిగినదానికికి విచారణమేల? ఇఁక నరుగుము.

మహేం—(తనలో) ఈ వేషముతో నీమెచిత్తమును ద్రిప్పఁజాలను. నిజరూపముఁజూపిన ప్రయోజనముండఁగలదు. (ప్రకాశముగా) కెంపాలతవిగ్రహా! నన్ను నీవు సామాన్యునిగాఁ దలంపవలదు. త్రిలోకములయందు నాకు సమానునిఁ గాంచలేవు.

మ. అరవిందానన దాచనేల! భవదీ ♦ యానూనలావణ్య సుం
దరతన్ గూర్చి ప్రశంససేయ జనబృం ♦ దంబె తెయ్యగా; వించు నీ
దరికిం జేరి కృతార్థతంగనగ మో ♦ దం బారగా నీవణి
గ్వర వేషంబున వచ్చినట్టి యుతిక ♦ భావింపుమా యింద్రుగన్.

[నిజరూపుఁడగును.]

మహా—ఆశ్చర్య మాశ్చర్యము. [నిశ్చేష్టితయై నిలచుండును.]

మహేం—రమణీ! నీవుభయమ్మంద నవసరములేదు.

మహా—[తనలో] ఆహా! ఏమిది! త్రిభువనాధీశ్వరుఁడగు మహేంద్రుఁడిట్లు కరుదెంచినాఁడు. [ఆలోచించి] మదీయ చిత్తమును బరీక్షించుటకేయని తలంచెదను. [ప్రకాశముగా] మహాత్మా! బృందారక లోకనాయకుఁడవైన నీవు నాకడకరుదెంచుట జేసి ధన్యురాల నయితిని. అవివేకురాలన- హీన మానవజాతిదానను- నిన్నెట్లు పూజింపఁగలదునో తెలియకున్న దానఁగాను.

మహేం—తలోదరీ! నీవు నన్నుఁ బూజింపనవసరములేదు- నీయనుపమానసౌందర్యము మహేంద్రుఁడనగు నన్నుఁ గూడ నాకర్షించివేసి, యమరలోకమునుండి నీకడకుఁ గొనితెచ్చినది- మదనసామ్రాజ్య మంగళదేవతవగు భవదీయ కృపావిశేష ప్రసారమిటు బఱపుము.

ఉ. అలికవరో దాచ నేల, సుదతి ♦ యంతే కుతూహలయి జిహ్వాయు నానోర్వులో
నతను శిలాహ్వయుహ్వగు ♦ నయనానలు నాతను శంకు తాపసా
యుతమయి గ్రాగుచుంటి నిక ♦ నోపఁగజాలను గానసత్కృపా
మతివయి యధరామృతమ్ము ♦ దానమ్మిచ్చి, సరోజలోచనీ.

నేను నిజరూపముతో తొలుత నరుదెంచితినేని యొక వారవిలాసిని వలెనే మహేంద్రుఁడరుదెంచెనని చూచువారు నవ్వుదురని తలంచితిని అమరనాధుండ నగుటఁ జేసి నీవు నన్నాదరింతువని నానమ్మకము.

పూర్వభవంబున నీ వెంతయో పుణ్యము జేసికొని యుండుటచే నీవు వారాంగనవయ్యును జిత్తశుద్ధిగలిగియుంటివి. కులవృత్తికి దూరగ యుంటివి. సంతోషము-అంగనామణీ! నేనిట్లరుదెంచుట నీకెంతయు ఫలించుటయని తలంపుము. (ఇంచుక ముందున కేగి) ఇక కాలహరణం బొనరింపనేల?

సీ. రిక్కలరాయని ♦ వెక్కిరింపఁగఁజాలు
ముద్దుగుల్కెడు నగు ♦ మోముదాన
యులుకుఁగైదువజోడు ♦ నమ్మను హసియించి
సొగసుగుల్కెడు వాలు ♦ చూపుదాన
పదియారువన్నె మేల్ ♦ పసిడిని దెగనాడు
మిసిమినిగ్గులు గల ♦ మేనిదాన
ముద్దులు చిలుకు లేజి ♦ యెగు చిల్కలను మించి
పలుకులం గఱపెడు ♦ పలుకుదాన

తే. గీ. పవలు శేల్కొండరాచూలి ♦ పట్టమగని
బత్తిమెమలిలోఁగల్పి ♦ బరగుదాన
వెలపడంతుల మిన్నవై ♦ వెలగుదాన
నన్ను నేలుకొనంగదే ♦ చిన్నదాన.

మహా—(తనలో) అక్కటా! ఇదియేమి? దుష్కార్యము నొనరించు వారికి బుద్ధిజెప్పవలసిన యీమహేంద్రుఁడే యిట్లు పలుకు చున్నాడు. ఇది నాకెంతయు వింతగొలుపుచున్నది. ఒకవేళ నా చిత్తము నితఁడు పరీక్షింపఁదలఁచెను కాబోలు! కాకున్న నమరలోక సార్వభౌముడేమి? మానవాంగన కడకరుదెంచుట యేమి? నాయందుఁ గరుణవహించి పరమేశ్వరుఁడే యీతని చేత మదీయసత్య పరీక్ష జేయించి, మహానందపరిభక్తుం డాతని తెలుప సర్వలోకములయందు బహాక మొత్తింపఁ దలఁచెను కాబోలు! (ప్రకాశముగా) అమరలోక సార్వభౌమా!

నీ వీకేతి నెంమలకు నుశువు చుంటివో యూహింపఁ జాలక యున్నాను, మానవాంగన నగు నే నేడ! సురనాథుండవగు నీవేడ? దేవా! నాచిత్తము బరీక్షింపఁ దలంచితివేమో! అట్టి పరీక్ష యావసరము లేదు. పరమేశ్వరసేవపైఁ జిక్కిన నాచిత్త మన్యసుఖంబుల నపేక్షింపదని నమ్ముము.

మ. పరపుర్షాభిముఖంబుగాక నియతిన్ ♦ వర్తించు నాచిత్తమీ
కరణిన్ నీవు పరీక్షసేయఁగను రా ♦ గా నేల? శైలేంద్రజా
వరపాదాంబుజముల్ నిరంతరము శాం ♦ భద్భక్తి సేవించు నీ
యరవిందాననయంచు నీ వెఱుఁగవో ♦ యాశ్చర్యమయ్యెం జుమీ.

మహేం—బాలామణీ! నేను నీ చిత్త పరీక్షార్థము రాలేదు. నీ పవిత్ర చరిత్రము-నీభక్తి- నీ యశేష సౌందర్యము- నారదముని వలన వింటిని. నాటినుండియు నా చిత్తము నీపై నిలిచి యున్నది. ఈ మహేంద్రుని కోరికను నీ వన్యథా బలుకవలదు.

మ. మకరాల్ చెక్కిన హారసంచయములా ♦ మాణిక్య సౌధంబులా
సొగసుం గుల్కెడు స్వర్ణభూషణములా ♦ సొమ్ముంపు చేలంబులా
జనతానంద కరంబులైన ఘనవ ♦ స్త్రశ్రేణులా! రూకలా
వనితా! కోరుము! యిచ్చెదన్ సరగదన్ ♦ మన్నించి నే నిచ్చెదన్.

మహా—మహేంద్రా! పదుగురకు బుద్ధిదెలుపఁ దగిన నీవే యిట్లు వచించిన నే నేమందును. పతివ్రతల నిట్లు గుంజఁ జెల్లునా?

మహేం—రమణీ! మార్గమునకు వచ్చితివి-నీవు పతివ్రతవగుట యెట్లు?

మహా—నేను మదియందు పరమేశ్వరునిఁ గోరియున్నదానను.

మహేం—ఇదియా కోరిక! అందని మ్రానిపండ్లకు హస్తము సాపుట యొక స్త్రీకే మానినీమణీ! ఈ పాటు ఏల? త్రిభువనశాసన దక్షుండనైన నేను నిన్ను మనసారఁ గోరి వచ్చితిని. నా కోరిక వ్యర్థము సేయవలదు. అదియుంగాక నీకీ ప్రాయమున నీ భక్తి యేమి?

మ. ఘన భోగోచితనవ్యయౌవనవయో ♦ వేశోజ్జ్వలద్రూపప్రతాప
ఘన మున్నాధశపంబు నీకరణిం దా ♦ ల్పన్ గాదు కాలంబు; తా
వ్యానుమానింపక నిన్నుఁజేరు ననుకం ♦ ద్రారాతి మన్నించి పూ
ఘనకాంతా కులమందు సద్యశము వి ♦ స్తారంబుగాఁ గాంచుమా

సుందరవదనా! మదీయసంయోగము నీకు శుభప్రదము. పదునాల్గు లోకములయందు నాకు శక్యముగానిదేదియు లేదు. నీకు స్వర్గము కావలయునా? అది నా చేతిలో నున్నదే.

ఉ. ఓడక స్వర్గలోక సుఖ ♦ మొందఁగఁగోరి యుమేశుఁగొల్చు, నీ
కామగభోగ్య తీర్థ మెదు ♦ కైనగలీన జనుదెంచితిన్ ననున్
గూడి త్వదీయవారసతి ♦ కోటిముదంబును బొందు మన్యగ
క్రీతలఁదల్పఁగైకొనుము ♦ కీర్తిని మత్తమరాళగామినీ.

స.——[తనలో] నిశ్చయముగా నీ దేవేంద్రుఁడు మోహా[illegible] నాఁడు. వినయపూర్వకముగఁ బలికి యీతని చిత్త[illegible] దోషగమునందే మాటలాడ వలయును. (ప్రకాశముగా) మహేంద్రా! నీవు గూడ నొక సామాన్యుని [illegible] [illegible] కడంగఁ దగునా? నీకు [illegible] [illegible] కాంతలెందరో [illegible]. నేను మానవకాంతను. నీవు దేవ[illegible] నాథుఁడవు. నీవంటివారు [illegible] నోచిన [illegible] రాదు. దీనివలన నెన్నియో యపాయములొదవు. నీవు [illegible] మెరిగినవాఁడవు. నేను చెప్పనక్కఱలేదు. [illegible] [illegible] త్రిదివమునందు రూపలావణ్యవతులగు కాంతలు లేకయుండిరా? కేవల [illegible] [illegible] [illegible] [illegible] యున్న నేను కావలసివచ్చితినా! [illegible] [illegible]! ఈ మహానంద స్వైరవిహార కాంక్షని [illegible] చిత్తమునూ ద్రిప్పుకొని మరలిపొమ్ము.

మహేం—లావణ్యవతీ! ఏమంటివి? త్రిదివమునందు రూపలావణ్య వతులగు కాంతామణులు లేకయుండిరా యనియా! ఇదియు వినుము.

చ. త్రిదివమునందె కాదు జగ ♦ త్త్రయమందున నెచ్చటేని
వెదకిన నీకు నీడు రమ ♦ ణీమణి లేదు విలాసరూప సం
పద యిక సార్థకంబగును ♦ భావము నందను మానమేల, యీ
త్రిదివపతిన్ వరింపుము ను ♦ తింప నిలింపులు, సారసాననా.

పూర్ణేందువదనా! నీవు లావణ్యస్రవంతివి. శృంగార రసాధిదేవతవు. మోహన దివ్యౌషధీశుభ్రిక వు. నిన్నుఁ గూర్చి పెద్దదాదిగ మోహాస్త్రంబులచే బంధింపఁబడితిని. నీవిక బంధమోక్ష మొనరింప వలయును. (ఇంచుక యూరకుండి) అబలా! ఈ మహేంద్రునిఁ గూడిన పాప మగునని శంకింపవలదు. నిర్జరశరీరమునకు నమరలోకమునకే గాని పాపము. సౌఖ్యమునకు మర్త్యభూలోక మమరలోకమునకు సాటిరాదుసుమా! శ్రీహరి పాదజలజోద్భవయగు మందాకిని. అర్థిజనా భీష్టములఁ దీర్పు కల్పవృక్షము. కామధేనువు. చింతామణి. మహారత్నము, సుధర్మనామమునందనరు మదీయసభాగారము. నందనోద్యానము! ఎన్నని చెప్పను. నీవు చూచెదవుగాక! నీవంటి సౌందర్యవతి భూలోకమున నుండఁదగదు. లెమ్మా. అమరపుర ప్రయాణమునకు సంసిద్ధవుగమ్మా. నిన్నుఁగాని నిన్నలమదన సామ్రాజ్యవైభవము ననుభవించెదను. (ఇంచుక యూరకుండి) మహేంద్రుఁ డిట్లడుగుచుండ సంశయించెద వేల?

మహా—అమరనాథా! నీవు త్రిభువన చక్రవర్తివి. సకలధర్మ స్వరూపుడవి. యజ్ఞములయందు హవిర్భాగములఁ గొనువాఁడవు. ఒకరికిఁ జెప్పఁదగిన వాఁడవు. నీ యమరరాజ్య పరిపాలనము, నిష్కళంక చారిత్రలగు కాంతల గవయుట కుపయోగించు చుంటివా! నా చిత్తమెఱిఁగియు నిట్లు గోరుచున్న నీకు

కోపము సంభవించును. అపాయము గలుగును. నీవంటి వారికివి ధర్మములుకావు.

ఉ. బంధుర కూప మందమున ◆ భామల లోలల నీవు నీవు పు
ష్పంధయ వేణి లేవకుమి ◆ బల్కెద ! ప్రాయపు సౌకుమార్యపు
ర్గంధవనాస్త్రపాత్రమగు ◆ కాయమునందె నిటులొడంబడి నా
హృంధతిఁ బల్కనీకుఁ దగ◆ వా ! నగవా ! ఇకనైన మున్సెరా.

చి. ఆనంతి — కామధేనువు — నైరావతము మొదలగువాని కధికారిణివై యమరలోక సామ్రాజ్య పాలన మొనర్చుచుఁ బొందుచున్న మహా భాగ్యములు చాలలేదా! మహానియమ సౌధ నివాస భాగ్యము చాలలేదా! రంభా మేనకాద్యప్సరసల వారవిలాసినీ గాంధర్వ భోగము చాలలేదా! దేవతామహిమ మహిమము మాదాకనీ ప్రవర్తింగ లెప్పి, కేవల మానుషస్వభావమును బూని, మానవాంగన యగు నన్నుఁ గోరుచుంటివి.

సీ. తమకంటె నిన్నియు ◆ త్రిముడఁని కాదె సు
రలు నిన్ను కోరిరా ◆ నిలిపినారు
స్వర్గమునుండనికాదె ◆ సకలాగ్ర సంతతి
భూరిభక్తిని నిన్నుఁ ◆ బొగడినారు
ఘనమైన పదవిని ◆ గనికాదె తాపస
శ్రేష్ఠులు నిన్ను ఇట్టె ◆ జేసినారు
అతి పుణ్యుఁడని కాదె ◆ యజ్ఞముల హవనకార్య
ములయందు శ్రద్ధగా ◆ నిలిపినారు
తే. గీ. పిసిచేఁగాదె త్రిభువన ◆ విభుఁ డనఁగ
దుర్లభ పదంబు నెటికి ◆ దొరకె నీకు
గాన నిలుపు కొనఁగ జూడు ◆ గౌరవంబు
నిజపదచ్యుతిఁ బొందక ◆ నిర్మలముగ.

మహేం—నారీమణీ! నీ పలుకులన్నియు బుధిలని ముందు శిక్ష

మూదిన చందముననుండె. మహామోహసాగరంబున మునిగిన నన్ను నీగాఢాలింగనంబను నౌకచే నుద్ధరింపక ఇట్టి వాక్యములచే నాచిత్తమును ద్రిప్పుట కేల ప్రయత్నించెదవు. నాచిత్తమింక దిరుగదు. ఈమహేంద్రుఁడు నీయెడలఁ గృతకృత్యుఁడు కావలయు. అధర్మమని తలంపకుము. ధర్మనిర్ణయమందు మీ మానవులకన్న నమరు లధికులని యెఱుంగుము. అందులో నాకలోక సార్వభౌముఁడనగు నేఁజేయు కార్యము నిందించువారెవరు? బింబాధరీ! ఇంకఁ గాలహరణం బొనరింపవలదు. మదనుండదయుఁడై నాహృదయమున వాఁడి శరంబులఁ బ్రయోగించుచున్నాఁడు. మనవతి! ఈజంభారిం గరుణింపుము. అమరలోక సామ్రాజ్యము నీవు పరిపాలింపుము. శచియు నేనును నిమిత్తమాత్రులమై యుందుము. దేవధనాంగనలు నీకు దాసీజనంబని భావింపుము. వరవర్ణినీ! సారసకల్హారకైరవ విరాజిత విమల సలిలపూరిత కాసారతీరంబులందును, శుకశారికామయూర సంతానభరిత మహోద్యాన వనంబులందును, బహుళదరీప్రాంత భాసమాన విస్తృతశశికాంత శిలావేదికలయందును. సుదగ్రసితాభ్రపులినంబులయందును, నన్నుఁగూడి మహానందమున రాజిల్లుచు నిలింపభోగముల నందుదువుగాక. రమ్ము. (సమీపించుచున్నాఁడు.)

మహా—(తనలో) అక్కటా! ఇది యేమి పాపము ఈతఁడు నామాటవినకయున్నాఁడు. కంచెయే చేనుమేసిన నేమున్నది? అమరేంద్రుడిట్టి దుష్కార్యమున కొడిగట్టుచుండెను! ఈతనితో నొక్కింత కోపముగా బలికెదగాక. (ప్రకాశముగా) అమరేంద్రా! నీ యధికారమునకు, నీయశమునకుఁ దగని నీచకార్యమునకు సాహసించుచుంటివి. నావాక్యములు పెడచెవినిఁ బెట్టుచుంటివి.

శా. నారీ మోహమునందు జిక్కెనెడ వా ♦ నాకష్టముల్గల్గు దే
హారోగ్యంబునశించు, యోగము విమం ♦ బైలోమ మాద్యంబువి
స్తారంబైతలకెక్కుఁగాన నది ప్ర ♦ జ్ఞానంతుఁడే వేళ ని
న్నారంబంచు ద్యజించు, గానఁ దగునే ♦ చాలింపు మీకృత్యమున్.

మహేం—యోషామణీ ! మాటలకేమి ? నారీయంత్రముసఁ జిక్కని వారెవరు ? దారుకావనియందు స్త్రీలింగాంచి చంద్రశేఖరుఁడు వెంటాడలేదా ? చంద్రుఁడు గురుభార్యను గూడలేదా? వరుస వావులుచూడక శారదను బ్రహ్మపొందలేదా? ఇందుకు బెద్దలే మార్గదర్శకులు. అతివా ! ఇక నాచిత్తమాఁగదు. (పట్టుకొనఁబోవును)

మహా—ఎంతసాహస మెంత సాహసము ! ఎంత దుష్కృత్యము ! (పరికించిజూచి) సుమతీ ! సుమతి ! అమరనాథుఁడైనను దుష్కార్యాచరణ పరాయణుం డగుటంజేసి యీతని యెదుట నిలువరాదు. [పోఁబోవును]

మహేం—శుకవాణీ ! మదీయ ప్రభావమునఁ గవాటములు బంధింపఁబడినవి. ఇంక ననుగ్రహింపుము.

మహా—[కోపముతో] ఔరా ! ఎంత దుష్కార్యము చేయఁదలంచితివి ? ఇంత స్వేచ్ఛావిహారమా ! ఇట్టి దుర్వ్యర వ్యాపారమా ! త్రిదివ సామ్రాజ్య గర్వాంధకారము నిన్నెట్టి దుష్కార్యము జేయించుచున్నది ! నిష్కళంక, హృదయులగు జనరాంత్రు యెడల నధర్మ కార్యములఁ జేయుటకేనా, విరించి యమరలోక పరిపాలనము నీకొసగినాడు ? సుర సామ్రాజ్యాధిపత్యము నిల్పుకొనఁ జూడుము. పులోమజమంగళ సూత్రమును గాపాడుకొనుము. ఈయాసవదలుకొనుము. నేను పరమేశ్వరాధీననని యెఱుంగుము.

ఉ. మారుని బారికోడి యభి ♦ మానము గోల్పడి గ్రామకుక్కుటా
కారముఁ దాల్చి కూఁతనిడి ♦ గౌతము నెన్నికఁ జారుకేళికిన్
జారుఁడవై మురారిసుతు ♦ శాపము గాంచి సహస్రయోనిసం
భారము మేనఁ గాంచితివి ♦ పాపము ! ఇది పూజ్యమున్నదే.

మహేం — ఎలనాగా ! నిమ్ము మునిగంధుని వాక్యశూలములు నన్ను మంటఁ పోనాముని ముంచి వేయుచున్నది. అహల్యావిషయము నాకు జ్ఞప్తికిఁ దెచ్చి భయపెట్టుచున్నది. నేనెట్టివాఁడనైనను నిరపరాధు మును దోషయుక్తునిఁగఁ జేయను. ఇంత మూఢబలుకఁ దగదు. అది ... ధర్మము కాదు. లెమ్ము. అని మహాసింహాసనము మహేంద్రుని పట్టు దల నర్హముకాదు. (సమీపించును)

మహా — (దూరముగా నిలిచి) మహేంద్రా ! సమీపింపకుము. పరనారీ హరణమనోగుండవగు నీ నామముగూడ స్మరింపరాదు. అమరలోకచక్రవర్తినని యింత పొగరును పైకొంటివి. ఏమీ ! నీవు తలంచిన కార్యమునకు తగు ఫలితముండదేమి ? జగదంబ యగు పార్వతీమహాదేవిని గోరిన బలాత్కారుని, ... దెచ్చుకొనుము. బృహస్పతి ... స్తుతి యొనర్చి నెత్తివలసి వచ్చినదో కనుగొంటివా ? ఇం తయుల ? నీ భార్యయగు శచి విషయములో సహించు నప్పుడగుట మఱచితివా ! త్రిలోకాధినాథుండనని గర్వ పడకుము. ఇష్టములేని యామువారలనట్లు బలవంతపెట్టు నిందకుఁ బాత్రుండవు గాకుము. మహేంద్ర శక్తియు సార్థక ... జేసికొనుము. మాంసంబున కాశించి గాలంబునఁబడి గుల్లోలు నిజప్రాణంబులఁ గోల్పోవు మీనము ... విగతరాజ్యవైభవుఁడవు గాకుము. ... ములు బంధింపఁబడియున్నవని తెలుపవలెను. కవాటబంధనము నీ సాహసకార్యమున కుపయోగపడదు. నీవు పదివేలవర్షములు

పరుని నిర్దాక్షిణ్యంబైన ఘోర తపమాచరించినను నన్ను రాజయుగాలవు. [illegible] కన్ను [illegible] జీవితాశ కలిగిన [illegible].

మహే—(లేచి) హా! [illegible] యున్నది. (కాలుచు [illegible]) నాదనా! [illegible] [illegible] ఇక నేనేమిచేయుదును! [illegible] పోవుచున్నది మహిష్ [illegible] ఏమైనను [illegible] ర్యమునఁ గృతార్థుఁడను కావలయును. (ప్రకాశముగా) నందా! అమాయికుఁడనగు నేనింతవరకును [illegible] వాక్యములచే బ్రతిమాలితిని. కానివలన సార్థకము లేకపోయినది. ఇక నాచిత్త [illegible]

మ. ఎలనాగా! [illegible] ♦ [illegible]
యలగు [illegible] ♦ [illegible], నా
పలుకుల్ [illegible] ♦ [illegible]; జంభారియే
యలి [illegible] ♦ డా! శక్తి [illegible].

ఇంక నీ [illegible] సుగతి శక్తి [illegible] వలసినవే. చూడుము. [పట్టుకొనబోవును.]

మహా—(మహే [illegible]) సాహసము! క్రౌర్యము! [illegible]! పాపము! ఘోరము! ఛీ! దుర్గతి! దూర [illegible] [illegible] చరణ [illegible] [illegible] వర్తించు నా [illegible] [illegible]! అక్కటా! ఏమందు! పుణ్య [illegible] గర్భమున [illegible] [illegible] పాపాత్ములు [illegible] [illegible] చందమున, గ్రామ [illegible]

కాంతారమున వర్తించు కొంగకు మానస సరోవర విహార
మఱిగినభంగి, ముఱుగుడు బొందులందిను జంబుకమునకు
మత్తేభకుంభపు తలమెదడు చేకూరినకరణి నీ కామమరలోక
పాలనము సమకూరినది. ఓరీ! అహల్యాజారా! జాజ్వల్య
మానపావకజ్వాల లక్షణముగ హరింపవచ్చును. కఠిన సంజ్వర
ఘనకాకోల గుళికలు మ్రింగవచ్చును. నానావిషజ్వాల నాశన
ప్రక్రియోజ్జ్వల మృత్యుదేవతోనైనను బెనంగవచ్చును యమదో:
ప్రకాండ దీప్యచ్చండ దండంబునైన విఱువవచ్చును. కాని,
సాధ్వీనయనాల కాగ్రహము గలిగించి నిల్చుటకెవ్వరు శక్తులగు
దురు! జారా! మన్మదాంధా! నన్నెవ్వతెగా భావించితివి?
రజితాద్రివాసుని చరణ సేవకురాలనని యెఱుంగవా! నా
వంటి దాసిని బలవంతపఱుప సాహసించిన నీవు గిరీశుండవైన
నేమి? ఎవ్వరైననేమి? సాధ్వీమణుల కాగ్రహము గలిగె
నేని నీక్షేమమా? నీ పుత్రమిత్ర కళత్రాదులుందురా? నీ
రాజ్యముండునా! ఓరీ! పరదారాగమనోల్లాస మానసా!
దక్షతనూజా శరీరనిర్గత మహాగ్నిజ్వాలల వలెనున్న మదీయ
నేత్రయుగంబునుండి వెలువడుచున్న యత్యుగ్ర కోపానల కణ
స్ఫులింగ నికరములు నిన్నిప్పుడే యంధునిఁజేయఁగలవు.

(నిష్క్రమించును.)

మహేం— హా! హతోస్మి.

నా— (తొందరగా ప్రవేశించి) మహేంద్రా!

మహేం— సంయమివరాగ్రా! అమరలోక సామ్రాజ్యమున కెట్టిగతి పట్టినదో తిలకించితిరా?

ఉ. సన్నుతిచేసి నాడు మును ♦ చేసియు వృత్తము, దానినెల్ల నే
నొప్పుగ నాలకించి మది ♦ నుజ్వలమోదము నందకుండ, నీ

చొప్పునఁ జేరి యిద్యోడకు ♦ సూనశరాస్త్రనిఁ జిక్కి సాధ్వి యా
కప్పురగంధి కోపమునఁ ♦ గన్నులఁ దృష్టిని భాసిల్లఁ గటా.

నార—సునాశీరా! అయినదానికి వగచిన బ్రయోజనము లేదు. ఇఁక నిన్ను రక్షింపదగిన వాఁడా త్రిరక్షుఁడు కపాలపాణియగు శంభుఁడే. ఇప్పుడు నేను నిన్ను మహేశ్వరుని సన్నిధికిఁ దీసికొని పోవుదును. రమ్ము. (మహేంద్రుని చేయిబట్టుకొని తీసికొని పోవుచుండును)


మహేం—అక్కటా! స్త్రీవ్యసనంబున జిక్కిన కారణమునం గదా నే నిట్లయితిని. నారదుఁడీ సమయమునకు రాకయుండెనేని మునులు నన్నింకేమి శాపమిచ్చియుందురో— (లోకము నుద్దేశించి) విబుధులారా!

సీ. విటభోగుల ముఖార ♦ విందంబు లను జూచి
చిత్తంబులో భ్రమ ♦ జేర్పవలదు
పరకన్యలను గాంచి ♦ పేరాస వహియించి
యుపరమిత్రానంద ♦ మందవలదు
పరవధూ గమనంబు ♦ పరమోహమునఁ జేసి
గాగోరి యపనింద ♦ గాంచవలదు
సాధ్వీమణులఁ జేరి ♦ సాహసంబునఁ గోరి
కులగౌరవము మంటఁ ♦ గలప వలదు

తే. గీ. పరసతీకాంక్ష యెంతటి ♦ వారికైన
బ్రాణహానిని గూర్చి యీ ♦ పైన నరక
మందు గూల్ద్రోయును గాన ♦ నట్టిపనికి
వలదు మీరలు పోవంగ ♦ వలదు వలదు.

(నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.



మహానంద.

పంచమాంకము.

(రంగము:- కైలాసము. ప్రవేశము, మహేంద్రుడు, నారదుడు)

మహే:— మహాత్మా! మహానంద భక్తిం గూర్చి నీవు చెప్పఁగా విని సంతోషించి యూరకుండక, అతని సత్యము నేల పరీక్షింపఁ దలంచితిని? పరీక్షింపఁ దలంచితిని గాక! ఆ పావనగుణశీల తన నిష్కళంకహృదయమును వెల్లడించినంతనే, నేను నా ప్రయత్నమునుండి విముఖుండనుగాక, నామె నేల బలవంత పఱచితిని?

చ. అమరులకెల్ల రాజనయి ♦ యుచితభాగ్యసమృద్ధి నొప్పుచున్
సుమహితకీర్తిఁ గాంచి, మఘు ♦ సూదనుఁ డాదిగ దేవతల్ల న
న్నమితముదంబునన్ గనఁగ ♦ సద్గుణశీలుఁ జరించుచుండి; యా
భ్రమరవినీలవేణియు ♦ పాపము శాపము గాంచితిన్ గదా.

సీ. ఇట్టి రూపముతోడ ♦ నే తెఱఁగున నేను
విబుధలోకము జేర ♦ వెడలువాఁడ
నిజకాంతవనఁ జూచి ♦ సిక్కట్టి శాపంబు
గలిగె నేమన నేమి ♦ పలుకువాఁడ

వరుణాది దిక్పతు • లరుదేరఁ గనుఁ జూడఁ
దలయెత్తి యేఁటికి • మెలఁగువాఁడ
దాపసోత్తములెల్ల • దగనికార్యముఁ జేసి
తేయున్న నేమని • తెలుపువాఁడ

తే. గీ. యకట ! యమ్మహానందగు • ణాఢ్యయైన
నరయఁగాలేక సర్వంబు • నరయనొంచి
మంటి యీఘోరశాపంబు • నందిగ్రుడ్డి
వాఁడనైతి నింకేరీతి • బ్రతుకువాఁడ.

నార—బిడౌజా! చేతులు కాలిన పిదప నాకులు బట్టుకొనినఁ బ్రయోజనమేమి యున్నది? కర్మఫల మనుభవింపక తప్పదు. ఇదిగో! మనము కైలాసమును జేరినాము. భక్తజనసంరక్షకుండగు దాక్షాయణీమనోహరుండు నిన్ను రక్షించును. విచారము వలదు. (కొంచెము నడచి అటు నిటుచూచి) ఓహో! మహేశుండిచ్చట లేడా యేమి? అదిగో! ద్వారపాలకుని నడిగెదంగాక! (ఎదుటఁ జూచుచు) ద్వారపాలకా! పరమేశ్వరుఁడేమి చేయుచున్నాఁడు?

(తెరలో)

ఇప్పుడే యోగసమాధినుండి లేచినాఁడు.

నార—(తనలో) ఇప్పుడే నారాక నెఱిఁగించుటకన్న హరినామసంకీర్తనముఁ జేయుచు నిచ్చట నుందును.

మహేం—(తనలో) ఈనారదుని యొద్ద నెంత మాయయున్నది!

(తెరలో)

నారదమునీంద్రా! నీవరుదెంచిన జాడ నెఱింగి పరమేశ్వరుఁడు నిన్నుఁ జూడఁ దలఁచుచున్నాఁడు.

నార—ఇదిగో వచ్చుచున్నాను. (మహేంద్రునిఁ జూచి) మహేంద్రా! నేను పరమేశ్వరుని దర్శించి నిన్నుఁ గూర్చి మాటలాడి,

[illegible] రక్షింతునని [illegible]
[illegible] [illegible]

[నిష్క్రమించుచున్నారు.]

మహా—[ప్రక్కగా నుండును.]

[తెర లేచును.]

[పరమేశ్వరుఁ డాసీనుఁడై యుండును.]

నారి—[illegible] పరమేశ్వరునిఁ జూచి:

[illegible]
[illegible]
[illegible]
[illegible] ॥

[illegible]—[illegible] ! [illegible]

నారి—[illegible]

[illegible] — [illegible] !
[illegible] ?

[illegible] — [illegible] ! [illegible]
[illegible]
[illegible]

[illegible] — [illegible]

[illegible] — [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
ల్పించి విఫలమనోరథులయిరి. సామాన్యుల [illegible]

[illegible]

కన్ను తెఱచితినేని నీవును నీసైన్యమును భస్మముగాక మానునా ? బ్రహ్మాండములు నీరయిపోవా ? కానిమ్ము. మహానంద కింకరుని బలి పరాక్రమ బలంబులు యెట్టివో చూపెదను. ఈ కాలకంఠుని, ఈ త్రిపుర సంహారుని, ఈ మృత్యుంజయుని, మహేశ్వరునిఁ బంధించెదను గాక ! ఇదిగో ! అమరలోకము ధ్వంసమ్ము సేయుచున్నాను. పురారియైన శశిధరుని పరివార గణములచే నొప్పు మహేంద్ర భూమికను సముద్రాల ముగాఁ జేయఁగోరుచున్నాను. శైలశిలగర్భ నివాస వసించు భేతాళ ప్రేతపిశాచ భూతాదులకుఁ బ్రదేశము క్రీడాప్రదేశముగఁ జేయుచున్నాను. మహేంద్రా ! కాచుకొమ్ము.

నార — మహాత్మా ! శాంతింపుము శాంతింపుము. నీవొక్కింత క్రోధ మూర్తి వగుదువేని సకల జగత్ప్రళయము సంభవింపదా ! అల్పరాక్షసుల నపరాధముఁ జెంచెటివాఁడు ! స్వామీ ! జగన్మాత యగు మహేశు దయితే యూతనికి శిక్ష విధించినది. ఆమె కోప కారణమగు నన్యాయమైన యూతనికి నీవుగూడ శిక్ష విధింపఁదలఁచుట గోరుచుట్టుపై రోకటిపోటువలె నుండును. తానొనర్చిన దుష్కార్యమునకు సంతప్తుఁడై ఖిన్నుఁడై పరితాపమందుచు నీ చరణము లాశ్రయించి పాపదూరుఁడగుటకు వచ్చియున్న శచీ కళత్రుని నీవు రక్షింపవలయును.

హర — ఏదీ ! యూతఁడిటకరుదెంచినాఁడా ?

నార — దేవా ! నా వెనువెంటనే తెంచి, నీ పదదర్శనము జేయుటకు భయమందుచు నచ్చట నున్నవాఁడు. కరుణింతునని యభయ మిచ్చి యూతనికి దృష్టిఁబ్రసాదింపుము. నీసన్నిధికిఁ దోడ్కొని వచ్చెద. (కొంచెము మీవలకు వచ్చి మహేంద్రునిఁ జూచి) మహేంద్రా ! నీవొనర్చిన కార్యమువిని కాలకంఠుఁడు త్రిపురసంహార సముయాకృతి నుగధరించి, నా ప్రార్థనమున శాంతచిత్తుఁడైనాఁడు. ఇప్పుడు నీవాతని పాదములపైఁ బడి,

క్షమింపుమని వేడుకొనుము. రమ్ము. (చేయి పట్టుకొని తీసి కొనిపోయి) మహానుభావుండగు పార్వతీకళత్రుం డిచ్చట నున్నాడు.

మహేం—(పరమేశ్వరుని పాదములపైఁ బడి)

సీ. రక్షింపవే లోక ♦ పరితాపమును వాప
  నఖిలహాలాహ ♦ లానలంబు
 రక్షింపవే యార్త ♦ రక్షాయనుచునీదు
  పదముల సేవించు ♦ భక్తసమితి
 శిక్షింపవే సుర ♦ శ్రేణికి సౌఖ్యంబు
  సమరజేయఁగఁ ద్రిపు ♦ రాసురులను
 వీక్షింపవే శౌర్య ♦ విశదార్థమై భస్మ
  మై పోవునట్లు ర ♦ మాకుమారు
 తే. గీ. నన్నుఁ బ్రోవవే యింక, న ♦ నాథ నాథ
  దోషమొనరించి నీపాద ♦ తోయజముల
  నాశ్రయింపఁగ వచ్చితి ♦ నభయమిమ్ము
  భక్తజనమనోల్లాస శ్రీ ♦ పార్వతీశ.

నార—మహాదేవా ! దుష్కృత్యమొనర్చియుండినను, బశ్చాత్తాపమందుచు నిన్ను బ్రార్థించుచున్న యీ మహేంద్రుం డవశ్యము రక్షణీయుఁడు.

పర—(ఇంద్రుని లేవదీసి) ఇంద్రా లెమ్ము. నీకు దృష్టిఁ బ్రసాదించితిని.

మహేం—(కన్నులు తెరచి చూచి) నీలకంధరా ! నాయపరాధమును సహింపుము.

పర—మహేంద్రా ! నీవాదిదేవగురుకులాబ్ధిచంద్రుఁడవు. శ్రీమన్నారా

[illegible] దమయంతి [illegible] అనసూయాదిక సాధ్వీ [illegible] త్రిప్రాణదల కట్టి మన్యుప్రాయముల నొసగ్నుమని [illegible] మాలిన్యము దెచ్చి పెట్టుకొనక బుద్ధిగలిగి వర్తింపుచుండుము. మహానంద నొక సామాన్య యువతిగా భావించితివి కాబోలు! పార్వతి గంగ లోనగువారితో నొకరు పాతివ్రత్య విషయమై కల హించుచుండ, నేను కోపాయత్తచిత్తుడనై వారిరువురను భూతలంబున వేశ్యకులమున జన్మించి, యనవరత మదీయసేవా రతులై యుండి క్రమ్మర నన్ను బొందుదురని శాపమిచ్చితిని. వారే మహానంద సదానందలు.

మహేం—లోకనాయకా! అవివేకినై నేనొనర్చిన దుష్కార్యమునకు ఫలమనుభవించితిని. ఇక నిర్మలత్వము నీయందుంచుక మఱచి నీ చరణ సేవకుండనగు నన్ను రక్షింపుము.

శివ—ఇంద్రా! ఇక నీలోకమున కరుగుము.

మహేం—ఆజ్ఞననుసరించెద. [నారదుని జూచి] మునీంద్రా! పోయి వచ్చెదను.

నార—మంచిది.

[మహేంద్రుడు నిష్క్రమించును.]

నార—మహాదేవా! స్త్రీస్వభావమున జగన్మాతయగు పార్వతియు, పరమపావన శీలయగు గంగామహాదేవియు నేదో కారణమున కలహించి యుండుదురుగాక! అంతమాత్రముననే నీవు వారి నీక్షితి వారకులంబున జన్మింపజేయుట ధర్మమా! మహాదేవుడవగు నీమాయ నెవ్వరును గనుంగొనజాలరుకదా. ఇకనైన వారి నామానవజన్మమునుండి విముక్తలుగా జేసి, నీ పదసేవ నొసంగుము.

శివ—నారదా! నేనుగూడ నొకసారి మహానందచిత్తము, శీలము, మొదలగునవి పరీక్షించినగాని, యామె నా సన్నిధికి రాజాలదు.

నా—[illegible] శాలలో [illegible] [illegible]
[illegible] ! [illegible] ! ఈ [illegible]
మైన శక్తిని నీ కేల ?

పర—కాదు కాదు. మదీయ హృదయాధిష్ఠానము నీవెరుఁగవు గాక !

నార—మహానంద [illegible] [illegible] [illegible]
[illegible] [illegible]

పర—అగుగాక ! [నిష్క్రమింతురు]

రంగము.—[మహానందుని మందిరము:-ప్రవేశము-
మహానంద-సదానంద.]

మహా—ఆ సుగుణవతి జాడయే గానిపింపక యున్నది. ఆమె నాకొఱకు వచ్చుటయుఁ నాకడనుండి మరల పోవుటయుఁగూడ మిగుల నద్భుతముగ నేయున్నది. ఆమెవంటి యుత్తమ గుణములు గల సఖిని మనము గాంచలేము. సుగుణసంపదకుఁదోడు భక్తియు వర్ణనాతీతమై యున్నది.

వసంతసేన—(ప్రవేశించి) సదానందా ! మీయక్కగారి సంగతి యిట్లయినదికదా. నీవుఁగూడ దాని వాసన తగిలి దానివలెనే యుంటివి. వ్యభిచారవృత్తి హేయమనికదా! పోనిండు ! వివాహమైనఁ జేసికొనరాదా ! సదానందా ! మ్లానవదనమేమి ?

సదా—అక్క యెట్లో నేనునట్లే.

వసం—బాగుగనేయున్నది. మీయక్కయుఁ బరమేశ్వరుఁడే పతియు కావలయునఁట. నీకోరికయు నట్లేయున్నదా యేమి ? ఇకను పురుషు నొక్కనినే వివాహమాడుటకు సంకల్పించుకొనిరా యేమి ?

సదా—అమ్మా ! ఈవేళాకోళపు మాటలతో నేమిపనియున్నది ? బ్రహ్మావాదినులను నెవ్వరును దప్పింపఁజాలరు.

మధుకరుఁడు—(ప్రవేశించి వసంతసేనను జూచి) అమ్మా! నీవింకను సదానందను పట్టుకొని పాకులాడెదవేమి! ఇదికూడ మహానందకు శిష్యురాలే. వీరివిషయమై నాకేమియు బెంగలేదు. మహానందకుఁ జెలికత్తెగానుండి, యెవ్వరికిం దెలుపకుండ మావ గృహమునుండి యరిగిన సుమతిమీద నాకు బెంగయున్నది.

(తెరలో)

శంభో! శంకర!

వసం—(ఎదుటఁ జూచి) ఎవరో బిక్షుకులిటు వచ్చుచున్నారు.

[నారదునితో భిక్షుక వేషమునున్న పరమేశ్వరుఁడు ప్రవేశించుచున్నాడు]

మధు—[పరమేశ్వరునిఁ జూచి] ఏమది! ముష్టికావలసినదో వాకిట నిలఁబడి యడుగరాదా! లోపలికి త్రోసికొని వచ్చెదరేమి?

నార—మేము సామాన్యభిక్షఁ గైకొనువారముకాము.

పర—ఈగృహంబెవ్వరిది?

వసం—ఎవ్వరిదైన మీకేమి?

నార—కావలసియే యడిగితిమి. (పరమేశ్వరునిఁ జూపుచు) ఈమహానుభావుఁడు భగవత్స్వరూపుఁడగు యోగీశ్వరుఁడని యెఱుఁగుము. ఇది మహానంద మందిర మగునా కాదా యని సందేహము తోఁచి యడిగితిమి.

వసం—మీరు తలంచినట్టిది మహానంద గృహమే.

మహా—(పరమేశ్వరునిఁ జూచి తనలో) ఈతఁడెవ్వఁడై యుండును. మహామహిమ గల యొక దివ్య పురుషునివలె నాకుఁ గన్పట్టుచున్నాఁడు.

పర—(వసంతసేనం గాంచి) మహానంద గృహమే యైన నేను కృతార్థుఁడ నగుదును. నీవు మహానంద కేమగుదువు?

వసం—తల్లిని. (మహానందను జూపుచు) అదియే మహానంద. ఆపిల్ల నా రెండవ కూతురు సదానంద.

పర—ఇట్టి సౌందర్యవతిని గన్న నీభాగ్యమే భాగ్యము.

మధు—(వసంతసేనం గాంచి) ఇట్టి సన్యాసులను మనము గృహము లోనికిఁ దేచ్చరాదు.

మహా—అన్నయ్యా ! తొందర పడవలదు. వీరెవ్వరో మహానుభావులు. (పరమేశ్వరునిఁ జూచి) యతీంద్రా ! నావందనము లందుకొని తమ నివాస మెచ్చట ? మీ రెందుండురు ? ఏమి పనికై యిట కరుదెంచిరి ? మొదలగు విషయములు తెలుపఁ బ్రార్థించెద.

పర—

తే. గీ. బాల ! శాశ్వతంబగు నివా ♦ సంబు, వెండి
కొండ ; సజ్జనావాసంబు ♦ లుండుచోట్లు
బడుగు జోగికి సౌఖ్య స్థా ♦ వరము కలదె
భూతలంబెల్ల నాయుండే ♦ పొలతిమిన్న.

మహా—[తనలో] ఈమహానుభావునిఁజూచిన నాచిత్తమున నదియొక విధమగు భక్తి జనించుచున్నది. ఈతని నివాసము వెండికొండ యఁట ! ఈతడుండు చోట్లు సజ్జనావాసములఁట ! ఆహా చిత్రము. ఈతడపరశివునిగా నాకుఁగన్పట్టుచున్నాడు. [ప్రకాశముగా] మహాత్మా ! మీయభీష్టమెట్టిదో తెలిపిన సంతసించెదను.

పర—నారీమణీ! నాయభీష్ట మేమని తెలుపుదును ! తెలుపుటకు నాకు సిగ్గుగనుండును. తెలుపక యున్న కోర్కె తీరదు.

తే. గీ. పదుమందసమెల్లఁ దపముచే ♦ గడపినాఁడ
నుసలితనము వహించెను ♦ ముగుద ! యిపుడు

పెండ్లియాడంగ మదివాంఛ ♦ వెలసెనాకు
వనిత నెమకుచు నీభంగి ♦ వచ్చినాడ.

అనేకమంది సుందరీమణులఁ దిలకించితిని. కాని నాచిత్తము నెవ్వరిని గైకొనుటకు సమ్మతింపలేదు. నీ నామము వింటిని. నిన్నిచ్చటఁ జూడఁ గంటిని. నిన్ను గైకొన నాకుఁ గోర్కె జనించినది.

తే. గీ. వృద్ధుఁ డందుపై సన్యాసి ♦ పెండ్లియేల
నితనికంచు నెంచెదో లేక ♦ మతిని యతుల
కోరికనుదీర్చి సత్కీర్తిఁ ♦ గొంట పుణ్య
మంచుఁ దలఁతువో తెలుపుమా ♦ చంచలాక్షి.

పరం—(ఇంచుక కోపముతోఁ బరమేశ్వరునిఁ జూచి) ఏమీ! నీకు వివాహ మాడుటకు బుద్ధి పుట్టెనదా! ఈమాట నెవ్వరైన విన్న నవ్వుదురని యైనఁ దలంపక యెట్లు కోరితివి?

మధు—నీకే తిండికి లేక భిక్ష మెత్తుకొనుచుంటివే. ఇకఁ జేసికొన్న భార్య కేమి పెట్టెదవు? సన్యాసికి నీకుఁ బెండ్లి కావలయునా? (ఇంచుక యూరకుండి) ఇఁక నావలకుఁ బొమ్ము.

పర—నావాంఛఁ దెలిపినందులకు మీ రాగ్రహించెదరేల? నాయభీష్టము మహానందకుఁ గదా తెలిపితిని. ఇందులకుఁ బ్రత్యుత్తర మామెయే యొసంగ వలయును. (మహానందను జూచి) రూపామణీ! నాకోరిక కేమి ప్రత్యుత్తర మిచ్చెదవు?

మహా—(తనలో) వృద్ధుఁడును, తాపసియు నగు నీతఁడిట్టి కోరికను గోరుచుండెనేమి? ఆలోచించి చూడ నీతఁడు సామాన్య యోగిపుంగవుఁడుగా నాకుఁ గనిపించుటలేదు. నాపురాకృత సుకృతమున హిమాచలాత్మజామనోహరుండే నామొరలఁ గరుణించి నన్ను ధన్యురాలుగఁ జేయఁదలంచి యిట్టి రూపముతో వచ్చెనని తలంచెదను.

తే. గీ. పరమనిష్ఠనుఁ బూని త ♦ పంబొనర్చు
వృద్ధ యోగీశ్వరుని కేశ ♦ పెండ్లియెడ
కంటినే యిట్టి వింత, జ ♦ గంబునందు
భవుడె నన్నుఁ బరీక్షింప ♦ వచ్చెఁగాక.

నార—(మహానందను గాంచి) అంగనామణీ! ఆలోచించుచుంటి వేమి? ఈ మహనీయుని సామాన్యునిగా భావించి యీతని యభీష్టము వ్యర్థము సేయకుము.

మ. జలజాక్షీ ఘనయోగమార్గముల ని ♦ చ్చల్ గాలు యోగీశ్వరా
వళికైనన్ నిరతం బదృశ్యుఁడగుచున్ ♦ వర్తించు నప్పార్వతీ
లలనానాథునకున్ సముండనుచు వే ♦ డ్కన్ వీనిఁ బెండ్లాడి యీ
జ్వలకీర్తిన్ విలసిల్లగాఁ దలఁపుమా ♦ పర్వేందుబింబాననా.

మహా—[తనలో] నిశ్చయముగా నిమ్మహానుభావుఁడు పరమేశ్వ రుండనుటకు సందియము లేదు. అది యేమి కారణమో కాని యీతని యందు నాకది యొక విధమైన భక్తి కలుగుచుండుట యేగాక, యీతని యభీష్టము ననుసరించి వర్తించుటకు నాచిత్తము తత్తరమందుచున్నది. పరమేశ్వరుని జూచి మహానుభావా! యతీంద్రా! తాపసుఁడవైన, మిగుల వృద్ధుఁడవును నగు నీవు నన్నిట్టి గోరుట మిగుల వింతగా నున్నది. మదీయమానస పరీక్ష సేయఁగఁ దలఁచి యీవేషమును ధరించిన పరమేశ్వరునిగా భావించెదను. (ఇంచుక యూరకుండి) దేవా! నేను వేశ్యాంగన నయ్యుఁ దద్వృత్తి యందుఁ జిత్తము బరిపేరపెట్టక పరమేశ్వరుని నమ్మి భజించుచున్నాను. ఇట్టి నన్ను తాపసుఁడవగు నీవు సతిగాఁ గైకొనఁ దలఁచితిరి. కానిమ్ము. భగవత్స్వరూపుఁడ వగు నీయభీష్టము దీర్చెదగాక! నేటినుండి నన్ను నీ చరణసేవకురాలిగ భావించి ధన్యురాలుగఁ జేయుము.

వసం—ఆ! మహానందా! ఇది యేమివింత. నీవు మంచి వరునే వెదకుకొంటివి

తే. గీ. ఉవిద! జవ్వనివి సుఖంబు ♦ లొల్లకిట్లు
బడుగుజోగికి భార్యవై ♦ బరగుచేల
రాత్రిసుఖమునఁ జంద్రకా ♦ రాప్రదీప్త
హైమనశర్వరి యరుణుచ ♦ కగును చెప్పుము.

మధు—సోదరీ! ఎందఱో భాగ్యవంతులు నీ కటాక్షమాపించి ధనరాసులు గుమ్మరించెదమని యింటిచుట్టుతిరిగిన వారిని నిరాకరించి, నేడీ మూడుకాళ్లముసలి వచ్చి యడిగినంతనే యీతనికి పతివగుటకు నంగీకరించితివా! ఛీ!

మ. అతివా! యేమని చెప్పనోపుదును! నీ ♦ వా! యెల్లపూబోండ్లయం
దతిసౌందర్య విభాసివట్టియెడ, న ♦ స్యగ్రాస దీక్షాకృశీ
కృతగాత్రుండగు వృద్ధుఁదాపసు, ధృతి ♦ శ్రీ హీనచిత్తంబునన్
బతిగానుందుమటంచుఁ దెల్పుదువె! న ♦ హ్వా! చిత్రమయ్యెంజుమీ.

నార—ఆమ్మహానీయుని కోరిక కామె యంగీకరించుచుండఁగా మధ్య నీవేల యడ్డమువచ్చెదవు. మహానంద మహాజ్ఞానస్వరూపిణి. ఆమెకు దెలియని విషయములు లేవు. కష్టసుఖము లామెకుఁ దెలియవా? ఈ మహానుభావునితో కాపురము సేయునట్టి యామెగాని నీవుకాదుదగా!

పర—మహానందా! మాట్లాడవేమి! నీచిత్తమునకు నీవే యధికారిణివి కదా!

మహా—(తల్లిని-మధుకరునిఁ జూచి) మీరీతనిని వృద్ధుడనియు దాపసుఁడనియుఁ గురూపియనియు, హేయముగఁ జూడవలదు. ఈ మహాత్ముఁడే నాపాలిఁటి భగవంతుఁడు. ఈతఁడే నాథుఁడు.

సదా—(మహానందను జూచి) అక్కా! నాకుఁగూడ నీమహాత్ముని పాదసేవ కేయుట కనుమతి నొసంగుము.

వస—బాగున్నది.

మధు—అమ్మా! ఎవరికర్మమున కెవరుకర్తలు? మనకేల యీ గొడవ. రమ్ము. (తల్లితో నిష్క్రమింతురు.)

పర—[నారదునితో రహస్యముగా] నారదా! నీవిప్పుడే కైలాసమున కేగి భృంగిరిటాదుల నీపురంబున కరుదెంచి, ప్రచ్ఛన్నవేషంబులనుండి, నేనెప్పుడు దలచిన నప్పుడరుదెంచి నాయాజ్ఞ బాలించుటకు సంసిద్ధులై యుండుడని చెప్పుము.

నార—[నిష్క్రమించును.]

మహా—[పరమేశ్వరునిం జూచి] దేవా! మీ రేప్రదేశమునుండి వచ్చుచుంటిరో- మిగుల నలసియుందురు. స్నానమాచరించి భోజనానంతరమున నించుక విశ్రమింతురుగాక. రండు.

[అందఱును నిష్క్రమింతురు.]

(రంగము-స్మశానము:—మహానందతో బరమేశ్వరుఁడు ప్రవేశము.)

మహా—నాథా! శుష్కఫలాగతాగణిత కంకక్రోష్ట్రి గృధ్రౌఘ జనిత ధ్వానంబును, నుత్కీర్ణ శిరోజాత ప్రతానంబును, దుర్గంధ నిధానంబునునై, భూత ప్రేత పిశాచఢాకినీ గణంబులకు విహారభూమియైన నీస్మశానవాటియందు విహరించుటకు మీకేల బుద్ధి వొడమెను.

సీ. వసియించుటకు మీకు • వరమందిరశ్రేణి
పురమందు లేదొకో • పొలుపుమీఱ
శయనించుటకు మీకు • సంతసంబొనగూర్పు
మంచిపాన్పులు లేవె • మందిరమున
విహరించుటకు మీకు • వేడ్కనించెడు లతా
భరితమహోద్యాన • వనము లేదె
భక్షించుటకు మీకు • బహువిధభక్ష్యాన్న
ముసురదే మీాదు గృ • హంబునందు

తే. గీ. సకట యిదియేమి వింత, మీ ♦ రా సుఖంబు
లొల్లకీరీతి నిట్లుండ ♦ నొప్పనే, ని
కేశ! యికనైన నగరంబు ♦ జేరి సుఖము
లందుచుండుగాక, నే తేర ♦ నగును మీరు.

పర—సతీమణీ! నావంటి జోగిని గైకొనుట చేతనేకదా నీవిట్టి స్థల మున నుండవలసి వచ్చినది. నీవు పుట్టు భోగివి. ధనికురాలవు. నిరంతరము మందిరములందే వసియించుచుండు దానవు.

ఉ. కోమలి! పాలవాలుచు బడు ♦ గుంజడవారిని నన్నుగొంటనే
సామహానర్ఘ్యముల్ విడిచి ♦ యాగతిని౦టివి రుద్రభూమిలో
నిమది యొంమనెటు తపి ♦ యించుచుచుంటివో! భూరిభాగ్యల
క్ష్మీమహానీయు గైకొనినఁ ♦ జెందవుగా యిటువంటి కష్టమున్.

సానిమ్మ. నీవు పురంబునకుఁ బోవుదువా?

మహా—దేవా! ఇప్పుడు మీ సన్నిధినుండుటకు నాకుఁ గష్టముగ దోచి యట్లు పలికితినని తలంపవలదు. మీ పాదసేవకంటె నాకు గావలసినదేమియు లేదు. మీరీ ప్రదేశమునసే కాదు. ఇంతకంటె భయంకరమైన ప్రదేశమునకు దోడ్కొనిపోయి నను వచ్చెదను. (తెరచాటు యేడారమైనంది) నాధా! సతీమణికి ప్రాణేశ్వర నామసంకీర్తనోగ్రకచమున నరిపద్వర్గలతికావితా నము తెగుననియు, నిజమనోనాధచింత నారత్న ప్రభలచే పావ సంతమస వ్రాతమడంగుననియు, భర్తృసేవాదవానల శిఖలను విషద్ధశాటవిక్ర గుననియు, పతిసమ్యగ భజనాంజనముచే నవ నన్నిధి కానిపించుననియు నేను సంపూర్తిగ గ్రహించినదానను.

పర—సతీమణీ! నీవు ధన్యురాలవైతివి.

మ. లలనామణీ! మెచ్చితి నీగుణంబునకు మో ♦ దంబెంతయుంగల్గె, నీ
వలనారీమణి నీజగంబునను గాం ♦ చంజాల నేయేల, నీ

చరితం బెల్లరకు ముదావహముగా సంకీర్తించెదరు, నే
వరయుక్త ధన్యురాలవైతివి నమ్ముంగొనుము. సాధ్వీ! త్రిలోకంబులన.
నీ పతిభక్తికి, నీ సేవకు, నీ శీలమునకు, నీ నిశ్చల పరమేశ్వరభక్తికి, నే
నెంతయు సంతసించి నీకొక శివలింగమును ప్రసాదించుచున్నాను. (అని
యిచ్చును.)

మహా—మహాప్రసాదము. (పుచ్చుకొనును.)

పర—సతీ! ఇంకొక మాట చెప్పవలయును. ఈలింగమును నీవు ప్రాణ
పదంబుగ జూచుకొనుచుం బూజించుచుండవలయును. దీనిని
నీవు విడిచితివేని యంతనే నేనగ్నిం బడి ప్రాణమును త్యజిం
తును. ఎక్కడనైన భద్రముగ నుంచి కాపాడవలయును.

మహా—నాథా! దీనివిషయమై నేనజాగ్రత్తగ నెలయుందునా! నర్తన
శాలయందు భద్రముగనుంచి పూజించుచు మీ కరుణచే
కృతార్థురాల నయ్యెదను.

పర—దేవీ! నీ యభీష్టము ననుసరించి గృహంబునకుం బోవుదము
రమ్ము. (శివపురుషు నిష్క్రమించును.)

(రంగము:—మహానంద మందిరమందు పరమేశ్వరుడు ప్రవేశించును.)

పర—(తనలో) ఈసతీమణి నన్ను నిజముగా నెఱుంగక యున్నను,
భగవంతునిగా నమ్మి సేవించుచున్నది. నాచే నొసంగం
బడిన లింగమును నర్తనశాలయందుంచి భక్తిశ్రద్ధలతోఁ
బూజించుచున్నది. ఇక నీ మహానందను సదానందస్థితి
గాక నాసన్నిధికిఁ జేర్పవలెను. కావున నేను తెలంగనట్లు
నామాయచే నర్తనశాలను దహింపఁ జేయుదును. ఆ తర్వాత
పిదప నా నాతీమణి యేమి చేయునో చూచి శాపము వొందఁ
జేసెదంగాక. (నిష్క్రమించును.)

మహా—(తొందరగా ప్రవేశించి) హా! ఇది యేమి చోద్యము. నే

నిప్పుడేమి చేయుదును. అక్కటా! నర్తనశాల కాలిపోవు చున్నది. అగ్నిజ్వాలల నార్పువారెవ్వరును లేరే! (ఎదుట జూచుచు) అగ్రిజా! మధుకరా! చూచెదవేమి! సదానందా! ఘటములో జలముల దెమ్ము. అయ్యయో! అందు నా నాధుడొసంగిన శివలింగ మున్నది. (నిష్క్రమించును)

పర—(ప్రవేశించి తనలో) నామాయచే నర్తనశాల సంపూర్తిగ దహనమైనది. లింగమును మాయం జేసితిని. అదిగో! లింగ మును గానక జాలనందులకు మహానంద దుఃఖించుచు నిట్లు వచ్చుచున్నది.

మహా—(విషాదముతో ప్రవేశించి) అక్కటా! నాభక్తికి మెచ్చి మన్నాధుడు నాకుఁ బూజార్థమై సంతసంబున నొసంగిన యా శివలింగ మగ్నిజ్వాలలంబడి భస్మమై పోయినది. ఇప్పుడు నేనేమి చేయుదును. లింగ మెప్పుడు నీచే విడువ బడునో యప్పుడు నేనగ్నింబడి దేహము వాయుదునని ప్రాణేశ్వరుఁడు వచించి యున్నాడు. నర్తన శాలయందున్నచో భద్రముగ నుండునని తలంచి యచ్చట నుంచితిని. ఈ నర్తనశాల దహింపఁ బడుటనాకు మిగుల వింతగనున్నది. ప్రాణేశ్వరుడొనర్చిన ప్రతి జ్ఞనేనేమనివగతును? హా! పరమేశ్వరా! నిరంతరము నీ చర ణకమల సేవతప్ప నన్యమెఱుంగని నాచిత్తమున కీవిధముగ సంతాపము గలిగింప న్యాయమా (ఎదుటఁజూచి) అదిగో! నాధుఁడు. ఈతని కేమని చెప్పుదును!

పర—(ప్రవేశించి) తరుణీ! శివలింగమున్నదా?

మహా—(ఊరకొనును)

పర—ప్రత్యుత్తర మీయవేమి? గృహముతోఁబాటు కాలిపోయి నదా యేమి?

మహా—నాథా! మన్నింపుము. బుద్ధిపూర్వకముగ నే నేవిధమైన దోషమును జేసియుండలేదు. సర్తునశాల యగ్ని కాపాడుతి యగుట మిగుల మాయగ నున్నది.

పర—హా! ఎంతపని చేసితివి. (కోపముగా) నీవు భక్తురాలవని తలంచి యీ లింగమును నీకొసంగిన ఫలము నాయొక్క నీవు కారణమైతివి. ఛీ! నీముఖమును జూచిన పాప మొదవును. నీవినయము, నీపతిభక్తి యంతయును నేటితో వెల్లడియైనది కదా! ఆ లింగమును నీ వెప్పుడు విడిచెదవో యప్పుడు నే నగ్నిం బ్రవేశింతు నని చెప్పియుంటిని కదా! ఆపలుకుల మఱచితివా! లేక, యీవృద్ధయోగీశ్వరుండు నాకెక్కడ మగండని మృతిం గూర్చుట కిట్లు చేసితివా?

మహా—(దైన్యముతో)

చ. ననుఁ గృపమీఱఁ జూడుము మునీ ♦ నాయక, దోసము సల్పలేదు, స
త్తనగృహమందు లింగమును ♦ దాచితిఁ బూజనుసల్పఁగోరి, దే
మునుక! నదేమి కారణము ♦ యక్కట! యయ్యది దగ్ధమయ్యె; స
త్తనగృహమెల్ల గాలుటను ♦ దండనఁ జేయుము తోఁచినట్లుగన్.

పర—ఇక నిన్ను దండించిన నేమి! దండింపకున్న నేమి! నాప్రతిజ్ఞ ననుసరించి నే నగ్నిం బడవలయును కదా. అక్కటా! ఎంతపని చేసితివి? ఇంతకును నిన్ను దూషించినందువలనఁ బ్రయోజన మేమి యున్నది? అవివేకినై, చపలచిత్తుఁడనై, నీకా శివలింగము నొసంగి యాత్మవినాశము దెచ్చుకొంటిని. సరే. అయిన దానికి విచారమేల? నీదారిని నీవు పొమ్ము. నేనిక నగ్ని ప్రవేశ మొనర్తును! (ఇంచుక ముందునకు నడచును)

మహా—(పరమేశ్వరుని బట్టుకొని) హా! నాథా! విరాకిదధర్మమా! బుద్ధిపూర్వకముగ నే నాశివలింగమును గాల్చి యుంటినా? నా భక్తిశ్రద్ధలు మీకుఁ దెలియవా! దేవా! సాహసకార్యము మానుఁడు. నన్ను రక్షింపుఁడు.

పర—నా క్షేమమును గోరిన దానవేని యట్లు నల్పక యుండువు.

మహా—నాధా. నిలువుము. నా విన్నపమూలింపరా! నన్ను దయార్ద్ర దృష్టిని గాంచరా!

పర—లింగమును జూపుము.

మహా—అగ్నిబడి దగ్ధమైనదాని నెట్లు జూపగలను? మహానుభావా! సర్వసౌఖ్యములను రోసి, పరమేశ్వరునిపై చిత్తము నిలిపి యున్న నాకడకు మీరరుదెంచి వివాహమాడుమని యడిగి నంతనే, మీరే నాపాలిటికిఁ బరమేశ్వర స్వరూపులని తలంచి, వరించి, సేవించుచుంటిని. నా హృదయము మీ రెఱింగి యుం డియు నిట్లు బలికిన నేమనఁగలను? ఇదిగో పాదములపైఁ బడుచున్నాను. రక్షింపుడు.

పర—అట్లయిన నా ప్రతిజ్ఞ మానమందువా యేమి? చాలుచాలు. అట్లొనర్చితినేని, పరమనిష్ఠాగరిష్ఠుండైన యతీశ్వరుండొక కాంతావ్యామోహమునఁ బడి చేసిన ప్రతిజ్ఞకు భంగము గలిగించెనని జగంబులు హాసింపవా? నాకిమణి? ఈ పలు కులతో నేమిపనియున్నది. వృద్ధుడనయ్యు, భువన మోహన విగ్రహవగు నీపైగొన్న మోహమును త్యజించుచున్నాను. నీవు నాయెడల జూపిన యద్వితీయసేవ నంతయు మఱచిపోవు చున్నాను. ఇదిగో! ప్రతిజ్ఞా నిర్వాహణమునకై యనలంబున బ్రవేశించుచున్నాను. (నిష్క్రమించును)

మహా—నాధా! నాధా. [నిష్క్రమించును.]

(మహానంద—సదానంద ప్రవేశించుచున్నారు.)

సదా—అక్కా! నీవు వివాహించినందు వలనఁ బ్రయోజనమేమి యున్నది? ఆమాయా యతీశ్వరుఁడు సాక్షాత్పరమేశ్వరుండని మనము గనుఁగొనఁజాలకపోతిమి. ఇది యంతయు పన్నుకొ న్నని మాయగనే యెఱింగి యూరడిల్లుము.

మహా—[పరమేశ్వరు నుద్దేశించి] హా ! పరమేశ్వరా !

శా. తారాధీశ శిరోవతంసుఁడవుగా ♦ దైన్యంబుగా భక్తిగా
సారాభీష్టము నీడేర్పు సద్గురువుగా ♦ స్వాంతంబునం దెంచి ని
న్నారాధించి కృతార్థతం గనక మా ♦ యం జిక్కి యిట్లైతి, నా
హా ! రాజీవభవాదివందిత పదా ♦ హా ! పార్వతీవల్లభా.

మీ కపటవేషమును గాంచి భగవంతుఁడనని సంశయము గలిగినను నది వెలిబుచ్చఁజాలక పోయితిని. దేవా ! నీ చరణసేవకురాలనగు నాకు నీ నిజరూప సందర్శనం బొసంగక యిట్లు వంచించితివి గదా !

మ. సరసీజాతభవాది దేవతతి య ♦ శ్రాంతంబు సేవింపఁ బె
ల్లిరవై మించు మహానుభావుఁడవు నీ ♦ వీరీతి, మాయామునీ
శ్వరవేషంబున వచ్చితేల ? నిజరూ ♦ పస్ఫూర్తితో వచ్చినం
బరమామోదము మీఱ భక్తి మెయి నీ ♦ పాదాబ్జముల్ గొల్వనే.

మహానుభావా! నిశ్చయముగా నీవు నా భక్తినిఁ బరీక్షింప దలంచి యిట్టి రూపముతో వచ్చితివి. పూర్వ జన్మమున నే నించుక పాపము చేసికొని యుండుటచే నిజరూపము మాత్రము జూపవైతివి.

తే. గీ. చరణ సేవకురాలనైఁ ♦ గరుణఁ బూని
కపట తాపసివై నిజాం ♦ గన గనలి
మాయమై పోయినాఁడవు ♦ మరల నిన్ను
గాంచ శక్తురాలనె ! నేను ♦ గరళకంఠ.

ఈ మానవజన్మము నందుండి నిన్నుఁ గాంచఁజాలను. (సరోజినిఁ జూచి) చెల్లెలా ! భగవంతుఁడు నన్ను వంచించి మాయమైపోయినాఁడు. ఆ మహానుభావుఁడు మాయమగుటకుఁ గూడ నేనే కారణము. కావున నేనిఁక నా దేహమగ్నికాహుతిగఁ జేసి పరమేశ్వర పాదసన్నిధిఁ జేరుకొందుఁగాక.

సదా—అక్కా! నీవే యుల్లోనర్చిన సేవమహాత్మ్యముగదా? నేనును నీవెంట వచ్చెద.

మహా—(పైకిఁ జూపుచు) సదానందా! అదిచూడుము. మన మహాపాతకముల నంతను బరమేశ్వరుని కారుణ్యమేఘములు, నక్షత్రములయొక్క ప్రజ్వరిల్లుచు, సత్వరముగ మీఁదఁబడి, దేవ దేవుని గలిసికొనుడని యుపదేశించుచున్నది. ఇఁక మనము తడయఁగాదు. ఆ హైమవతీ మనోహరుని మనసారస్మరించి యజ్ఞకుండముల జ్వాలలందు దూఁకి యీ పాపలోకమును విడిచి శివసాయుజ్యమును బొందుదము.
(చేతులు మోడ్చి)

శ్లో. "ఆకాశేన శిఖీ సమస్త ఫణినాం నేత్రాకలాపీనతా
నుగ్రాహప్రణవోపదేశనినదైః కేకీతి యోగీయతే
శ్యామాం శైలసముద్భవాం ఘనరుచిం దృష్ట్వానటంతం ముదా
వేదాంతోపవనే విహారరసికంతం నీలకంఠం భజే."

శ్లో. నిత్యాయ త్రిగుణాత్మనే పురజితే కాత్యాయనీ శ్రేయసే
సత్యాయాది కుటుంబినే మునిమనః ప్రత్యక్ష చిన్మూర్తయే
మాయాసృష్ట జగత్త్రయాయ సకలామ్నాయాంతసంచారిణే
సాయంతాండవ సంభ్రమాయ జటినే సేయం నతిశ్శంభవే.

[నిష్క్రమించును]

సదా—

శ్లో. కారుణ్యామృత వర్షిణం ఘనవిపద్గ్రీష్మచ్ఛిదాకర్మఠం
విద్యాసస్య ఫలోదయాయ సుమనస్సంసేవ్యమిచ్ఛాకృతిమ్
నృత్యద్భక్తమయూరమద్రినిలయం చంచజ్జటామండలమ్
శంభో వాంఛతి నీలకంధర సదా త్వాం మే మనశ్చాతకః.

[నిష్క్రమించును]

[వెంటనే తెరలేచును-కైలాసమునందు పార్వతీగంగలతోఁ
పరమేశ్వరుఁడును నారదుడును ప్రవేశింతురు]

పర—నారదా! మహానంద సత్వపరీక్షా విధాన విచిత్రమంతయుఁ జూచితివి కదా! ఇప్పటికా మహానంద సతానందులు తమశాపమును బాసి పార్వతీగంగలై నాసన్నిధికి జేరఁగలిగిరి. (పార్వతి గంగలను జూచి)

తే. గీ. సవతులగు మీరు కలహించు ♦ సమయమందు
శాపమిచ్చితి వేశ్యలై ♦ జన్మమందు
డెందుఁ సద్దాన నాకీర్తి ♦ నవనిఁ బుట్టి
భక్తి సల్పించి నన్నుఁ జూ ♦ సంబువాసి
జేరితిరి నాదుసన్నిధి ♦ మీరలిపుడు.

పార్వ—దేవా! నీచర్యలనంతములు.

గం—దేవా! జగన్మాతలగు వీరు శాపవిముక్తి గాంచి [illegible] లసిన దేమున్నది?

పర—తే. గీ. సాధ్వీమహిమంబు [illegible] ♦ జగతిలోన
గలుగకుండును గాక, [illegible] ♦ కరము గొల్చి
భక్తబృందంబు సర్వపా ♦ పములబాసి
దివ్యయశమంది మోక్షము ♦ దెవరు గాక.

నార—తథాస్తు. [తెరవాలును]

ఇది పంచమాంకము,

సర్వము సంపూర్ణము.


[illegible]


8-11-1924 104

సంగీతరాజగోపాలంపుస్తకంగుడివాడ


G. Rajagopalam books Gudivada

8-11-1924

















మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA115B167
పుస్తకం పేరు	మహానంద
తారీఖు	26/10/24
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	111
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no
తయారు చేసినది	kasimbi
పేజీలు విడదీసినది	kasimbi
స్కాన్ చేసినది	thasin
పరీక్ష చేసినది	pragathi
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	Good